


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :143 మంగళవారం, సెప్టెంబర్ 09, 2025, పేజీలు -20 వెల :5/-






## ఆత్మప్రబోధానుసారం ఓటేయండి

### ఎంపిలకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి వినతి

**న్యూఢిల్లీ:** ఆత్మప్రబోధానుసారం ఓటేయాలని ఇండియా కూటమి తరపున బరిలో నిలిచిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి.. పార్లమెంటు– సభ్యులను కోరారు. దేశం పట్ల ప్రేమ ఉంటే తనను ఉప రాష్ట్రపతిగా గెలిపించాలని, తాను వ్యక్తిగా మద్దతు కోరడం లేదని అన్నారు. కొన్ని దశాబ్దాల పాటు–ప్రజాసేవలో అనుభవం ఉన్న తనకు ప్రజాస్వామ్య తీరుతెన్నులు తెలుసునని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. తనకు అవకాశమిస్తే పార్లమెంటరీ సంప్రదాయాలను నిష్పాక్షికంగా, హుందాగా పరిరక్షిస్తానని హామీ ఇచ్చారు. – మిగతా2లో




హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకం తీసుకొచ్చినటు తెలిపారు. వరద నియంత్రణ కోసమే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నిర్మించారని అన్నారు. తాగునీటి సమస్యలు పరిష్కరించడానికే పీజేఆర్ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా.. ఉస్మాన్‌సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు సీఎం శంకుస్థాపన చేశారు.

–సీఎం రేవంత్‌రెడ్డి

# గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం

- ఎల్లంపల్లి శ్రీపాద నుంచి నీటిని తరలిస్తాం
- ఇది కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కానేకాదు
- మూసీ ప్రక్షాళనన చేపట్టి తీరుతాం
- మూసీ ప్రక్షాళనతో నల్లగొండకు ఊపిరి
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్లను నిర్మిస్తాం
- గోదావరి తాగునీటి సరఫరా పథకం
- శంకుస్థాపనలో సిఎం రేవంత్

**(తెలంగాణ పత్రిక ప్రతి నిధి) :** హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకం తీసుకొచ్చినటు తెలిపారు. వరద నియంత్రణ కోసమే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నిర్మించారని అన్నారు. తాగునీటి సమస్యలు




పరిష్కరించడానికే పీజేఆర్ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా.. ఉస్మాన్‌సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు – మిగతా2లో



## బిజెపి పిటిషన్‌ను డిస్మిస్ చేసిన సుప్రీం కోర్టు

సిఎం రేవంత్ రెడ్డిపై పరువునష్టం కేసు 2లో

## సిఎం ఇంటి కాంపౌండ్ కూల్చివేత

### కొండారెడ్డిపల్లిలో రోడ్డు విస్తరణ

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి) :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అందరికీ ఆదర్శంగా నిలిచారు. రోడ్డు విస్తరణలో భాగంగా సీఎం ఇంటి కాంపౌండ్‌ను అధికారులు కూల్చారు. ఇందుకు సీఎం అడ్డుచెప్పక పోగా.. ఒక్క మాట కూడా మాట్లాడలేదు.సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం అయిన కొండారెడ్డిపల్లిలో రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి ఇంటి కాంపౌండ్‌ను కూల్చారు. ఇంటి చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్ మొత్తంను పడగొట్టారు. - మిగతా2లో

# తలసరి ఆదాయంలో తెలంగాణ ఫస్ట్

## వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో ముందంజ

**(తెలంగాణ పత్రిక ప్రతి నిధి) :** తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ అని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో తెలంగాణ తొలి స్థానంలో ఉందని చెప్పారు. కర్ణాటక, హరియాణాను అధిగమించి తెలంగాణ రికార్డు సాధించిందని పేర్కొన్నారు. వార్షిక రుణ ప్రణాళికలో రాష్ట్రం మొదటి క్వార్టర్‌లోనే 33.64 శాతం సాధించింది. ఇందిరమ్మ ఇళ్లకు, స్వయం ఉపాధి పథకాలకు రుణాలు ఇవ్వాలి. వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు ఇవ్వండి. ఆస్తుల తాకట్టు–, ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో రైతులను ఒత్తిడి చేయవద్దన్నారు. వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా భావిస్తున్నాం. అన్నదాతల పక్షాన రుణమాఫీ, రైతుభరోసా పేరిట బ్యాంకులకు రుణాలు జమ చేశాం. బ్యాంకింగ్ రికవరీ చరిత్రలో ఇది ఒక రికార్డు అని భట్టి విక్రమార్క తెలిపారు.



బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి

## ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చరిత్రలో నిలుస్తుంది

ఆర్థిక సంక్షోభం సృష్టించిన ఘనుడు కెసిఆర్
పాలనా పరంగా రాష్ట్రాన్ని నాశనం చేసిన బిఆర్ఎస్
మేడిగడ్డ కుంగిందని చెబితే ఎదురుదాడి
రాహుల్‌ను ప్రధాని చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి

**(తెలంగాణ పత్రిక ప్రతి నిధి) :**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణలో ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించారని డిప్యూటీ– సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వంపై భట్టి విక్రమార్క మరోసారి నిప్పులు చెరిగారు.పాలన పరంగా రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ నాశనం – మిగతా2లో




టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో భట్టి విక్రమార్క

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

## ఎన్‌డిఎ అభ్యర్థిగా రాధాకృష్ణన్..ఇండి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి

- ఉదయం పది గంటలకు పోలింగ్ ప్రారంభం
- సాయంత్రం 5 వరకు జరుగనున్న పోలింగ్
- సాయంత్రి 6 నుంచి ఓట్ల లెక్కింపు..వెంటనే ఫలితం ప్రకటన

**న్యూఢిల్లీ :** జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పార్లమెంటు ఉభయసభల సభ్యులుగా ఉన్నవారు మంగళవారం జరిగే ఎన్నికలో ఓటేస్తారు. ఈ ఎన్నకలను తెలంగాణకు చెందిన బిఆర్ఎస్ బహిష్కరించింది. అలాగే ఒడిషాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. పాలక ఎన్‌డీఏ తరపున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్నారు. – మిగతా2లో





## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తటస్థంగా బిఆర్ఎస్

### ఓటింగ్ దూరంగా ఉండాలని నిర్ణయించినట్లు సమాచారం

**(తెలంగాణ పత్రిక ప్రతి నిధి)** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎవరికి ఓటేయాలో తేల్చుకోలేక పోయింది. దీంతో నేడు జరుగనున్న భారత ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ ఒక నిర్ణయానికి వచ్చినట్టు– తెలుస్తోంది. ఎన్డీఏ, ఇండియా కూటమి.. 2లో

## ఓటేయలేమని చెప్పడం విడ్డూరం

### ఉపరాష్ట్రపతి ఎన్నకకు బిఆర్ఎస్ దూరంపై ఎంపి చామల

**(తెలంగాణ పత్రిక ప్రతి నిధి)** ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు వేయలేమని భారత రాష్ట్ర సమితి చెప్పడం విడ్డూరం గా ఉందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ కుమార్ రెడ్డి అన్నారు. ఇప్పటికే లోక్‌సభలో భారత రాష్ట్ర సమితికిసున్నా సీట్లు వచ్చాయని గుర్తు చేసిన ఆయన.. – మిగతా2లో




## ట్రంప్ పాదరసం లాంటి వాడు

-ఎప్పుడు ఎలా మాట్లాడుతాడో చెప్పలేం -ట్రాంప్ వ్యాఖ్యలపట్ల జాగ్రత్తగా ఉండాలి -కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ సూచన

## 21 నుంచి దసరా సెలవులు

**(తెలంగాణ పత్రిక ప్రతి నిధి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లకు దసరా సెలవులను ప్రకటించింది. దసరా పండుగ నేపథ్యం లో సెప్టెంబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకూ పాఠశాల లకు సెలవులు ఇచ్చింది . అదే విధంగా జూనియర్ కాలేజీలకు సెప్టెంబర్ 28వ తేదీ నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకూ సెలవులు ప్రకటిం చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది . ఈ నెల 22 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.

## బిసి రిజర్వేషన్లపై ముందే చెప్పాం



బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు

**(తెలంగాణ పత్రిక ప్రతి నిధి)** బిసి రిజర్వేషన్లపై లీగల్ సమస్యలు వస్తాయని ముందే చెప్పామని బిజెపి అధ్యక్షుడు రాంచందర్ తెలిపారు. బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. న్యాయ నిపుణులను ముందు సంప్రదించారా? అని రిజర్వేషన్ల విషయంలో బిజెపి ఎక్కడ అడ్డుపడింది? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చేయలేక తమపై నెపం వేయవద్దని దుయ్యబట్టారు. రాష్ట్రంలో బిజెపికి అధికారం ఇస్తే బిసిల 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని తెలియజేశారు. – మిగతా12లో

# వందరోజుల్లో మేడారం అభివృద్ధి పనులు

- బాసర, మేడారం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్

**(తెలంగాణ పత్రిక ప్రతి నిధి)** మేడారం, బాసర ఆలయాలను భక్తుల మనోభావాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మేడారం అభివృద్ధి పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని, ఈ వారంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని అధికారులకు చెప్పారు. జాతరకల్లా సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు. మేడారం, బాసర ఆలయాల అభివృద్ధి – మిగతా2లో



## మొసలి కన్నీరు కార్చడంలో కెటిఆర్ దిట్ట

### ములుగు ఘటనపై మంత్రి సీతక్క ప్రకటన

**(తెలంగాణపత్రికప్రతినిధి)** ములుగు మల్టి పర్పస్ వర్కర్ మైదం మహేశ్ జీతం ఆలస్యాని కి ప్రభుత్వానికి సంబంధం లేదని, జీతాన్ని ప్రాసెస్ చేయడం లో నిర్లక్ష్యం వహించిన ఇద్దరి ని విధు ల్లోంచి తొలగించామని పంచా యతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. - మిగతా2లో

## ఆధార్‌ను అంగీకరించాల్సిందే

### ఈసీకి సుప్రీంకోర్టు కీలక ఆదేశం




**న్యూఢిల్లీ:** బిహార్‌లో ఎన్నికల కమిషన్ కొనసాగిస్తున్న ఎస్ఐఆర్ డ్రైవ్‌పై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. 12లో

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం

# గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం

-మొదటిపేజీ తరువాయి : గోదావరి నదీ జలాలను మూసీ నది, ఈసా నదిలో సమ్మేళనం చేసి నగర ప్రజల దాహార్తిని తీర్చుతాం. హైద్రాబాద్ నగరంకు ప్రపంచ దేశాల్లో గొప్ప పేరుంది. 1908లో నగర ప్రమాదాన్ని నివారించడానికి నిజాం సర్కార్ ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించారు. ప్రపంచంలోనే గొప్ప ఇంజినీర్లతో నిజాం సర్కార్ ఈ ప్రాజెక్టులు కట్టింది. దూరదృష్టితో ఆలోచించి ఈ ప్రాజెక్టులు కట్టడంతో నగర దాహం తీరుతోంది. నగరంలో జనాభా పెరుగుతోంది, ఉద్యోగాల కోసం హైదరాబాద్ వస్తున్నారు. నగర జనాభా కోటిన్నరకు చేరింది. వీజేఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఖాళీ కుండలతో అసెంబ్లీ ముందు ధర్నాలు చేసి.. మంజీరా, కృష్ణా జలాలను హైదరాబాద్ తరలించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు శ్రీపాద ఎల్లంపల్లి నీటిని తరలించడానికి శంకుస్థాపన చేస్తే 2014 నుంచి నగరానికి వచ్చాయి' అని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు చెప్పారని అన్నారు. సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకెళ్తున్నామన్నారు. తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎవరు అడ్డం వచ్చినా ఈ పథకం పూర్తి చేస్తాం. నల్గొండ ప్రజల కోసమే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. ఈ పథకం ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమే కాకుండా, నల్గొండ ఫ్లోరైడ్ సమస్య తీరుతుంది. భారత రాష్ట్ర సమితి వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరిగింది. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలి. త్వరలో మహారాష్ట్రకు వెళ్లి అక్కడి సీఎంను కలుస్తామని సీఎం అన్నారు. నల్గొండ ప్రజల కోసమే మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సబర్మతి, యమునా, గంగా నది ప్రక్షాళన జరగొచ్చు కానీ.. మూసీ నది ప్రక్షాళన జరగొద్దా? అని సీఎం ప్రశ్నించారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో పనులు చేయనున్నారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. నల్లగొండ జిల్లాలో మూసీ నది కాలుష్యానికి మారు పేరుగా మారింది. ఆ నీరు త్రాగి పశువుల ప్రాణాలే కాదు మనుషుల ప్రాణాలు కూడా పోతున్నాయి. మూసీ నది నీటి వల్ల ఆడబిడ్డలకు పురిటి సమస్యలకు కారణం అవుతుంది. నల్లగొండ జిల్లాలో పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితి చూసి మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నా. హైదరాబాద్ నగరంలో డ్రైనేజీల నీరు, కంపెనీల కాలుష్యం మూసీలో కలవకుండా ఈ నిర్ణయం తీసుకున్నాను. ఆ నీటిని శుద్ధి చేసేందుకు ఎస్టీపీలు పెట్టడం జరిగిందన్నారు. గేట్ వే ఆఫ్ డిల్లీ, గేట్ వే ఆఫ్ ముంబై ఉంది. ఇప్పుడు గేట్ వే ఆఫ్ హైదరాబాద్ కూడా ఉంటది. హైదరాబాద్ అభివృద్ధికి అందరూ కలిసి రావాలి. అందుకు మీ అందరి సహకారం కావాలి. రాబోయే రోజుల్లో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చేద్దాం. ఎవరు అడ్డుకున్నా మన ప్రభుత్వం తిప్పి కొడుతుందన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యం, పేద్దోళ్ల రాజ్యం. పేదోళ్లకు న్యాయం జరుగుతుందని అనుకుంటున్నాను. 2014 నుంచి బీఆర్ఎస్ ఒక్క చుక్క నగరానికి తీసుకు రావాలనే ఆలోచన చేయలేదని, తాము మరలా అధికారంలోకి వచ్చాక గోదావరి నీటిని తీసుకురావడానికి ప్రణాళికలు చేసి ముందుకెళ్తున్నామన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. అప్పట్లో ఐటీ- మంత్రిగా ఉన్న వ్యక్తి నగరానికి వచ్చే నీటిని నెత్తి మీద చల్లుకున్నాడు. ఆయన నీళ్ళు చల్లుకున్నంత మాత్రాన చేసిన పాపాలు ఎక్కడికి పోవు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే వివిధ ప్రాజెక్టుల నుంచి నగరానికి నీళ్లు తీసుకువచ్చారు. 2014 నుంచి ఒక్క చుక్క నగరానికి తీసుకురావాలనే ఆలోచన చేయలేదు. తిరిగి మేము అధికారంలోకి వచ్చాక గోదావరి నీళ్ళని తీసుకురావడానికి ప్రణాళికలు తయారు చేసి ముందుకెళ్తున్నాం. ఒక వ్యక్తి తాడిచెట్టు- లాగా పెరిగాడు కానీ ఏమి లాభం లేదు. గోదావరి జలాలు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అంటున్నాడు. కానీ వాళ్ళు కట్టిన కాళేశ్వరం.. కూలేశ్వరం అయింది. శ్రీపాద ఎల్లంపల్లి మీ తాత ముత్తాతలు కట్టలేదు. గోదావరి జలాలు నగరానికి వస్తున్నాయంటే శ్రీపాద ఎల్లంపల్లి మూలం. కాకా సూచన మేరకు ప్రాణహిత చేవెళ్లకు అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుగా అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి నామకరణం చేశారు. చేవెళ్లలో రాజశేఖర్ రెడ్డి వేసిన శిలాఫలకం లేదా. కానీ దాన్ని ఆపి రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేశారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు దగ్గర 152 మీటర్ల ఎత్తులో కడతాం అని అడిగాం. 149 మీటర్లకు ఒప్పుకున్నారు. గోదావరి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం. చేవెళ్ల, పరిగి, వికారాబాద్ కు నీళు ్ళ తీసుకువస్తామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

# ఆత్మప్రబోధానుసారం ఓటేయండి

-మొదటిపేజీ తరువాయి : తాను మాజీ ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను అనుసరిస్తూ జాతీయ ప్రయోజనాలను కాపాడతానన్నారు. తక్షణ రాజకీయ ఒతిళ్లకు లోను కాకుండా.. సమాఖ్య స్ఫూర్తిని పరిరక్షిస్తానని, నిబంధనల్ని అమలు చేయడంతోనే సరిపెట్టు-కోకుండా చర్చల పవిత్రతను కాపాడుతానని హామీ ఇచ్చారు. సర్వసత్తాక ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా భారతదేశ విలువలను గౌరవించేందుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీకీ విధేయంగా ఉండాల్సిన అవసరం లేదని, ఏ పార్టీ విప్ జారీ చేయదని తెలిపారు. రహస్య బ్యాలెట్ ప్రకారం ఓటింగ్ జరుగుతుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికీ తమ అంతరాత్మ ప్రభోదాన్ని అనుసరించాల్సిన నైతిక బాధ్యత ఉందన్నారు. ఈ మేరకు ఉభయ సభల ఎంపీలకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆదివారం లేఖ రాశారు. తనను ఎన్నుకుంటే.. పార్లమెంట్ సంప్రదాయాన్ని కాపాడినట్లు, చర్చల హుందాతనాన్ని పునరుద్ధరించినట్లు అవుతుందన్నారు. తనకు ఓటు వేయడం భారతదేశ స్ఫూర్తికి ఓటు- వేయడమేనని, భవిష్యత్తు తరాలు గర్వపడేలా మన రిపబ్లిక్‌ను కాపాడాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామిక విలువలు క్షీణిస్తున్నాయని, హక్కులు ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

## సిఎం ఇంటి కాంపౌండ్ కూల్చివేత

-మొదటిపేజీ తరువాయి : ఇందుకు సీఎం సహా ఆయన కుటు-ంబ సభ్యులు ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియా వైరల్ అయ్యాయి. విషయం తెలుసుకున్న జనాలు రేవంత్ రెడ్డిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి అందరికీ ఆదర్శం', 'సీఎం తల్చుకుంటే అక్కడ రోడ్డు వేయడాన్నే ఆపేవారు, కానీ ఆలా చేయలేదు', 'ప్రజల శ్రేయస్సే సీఎం కోరుకున్నారు' అని కామెంట్స్ చేస్తున్నారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తటస్థంగా బిఆర్ఎస్

-మొదటిపేజీతరువాయి : రెండూ తెలంగాణకు ద్రోహం చేశాయంటోన్న బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో తటస్థ వైఖరి అవలంభించాలని చూస్తున్నట్టు- సమాచారం. ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్టు-, ప్రస్తుతం దేశ రాజకీయ పరిస్థితుల నేపధ్యంలో ఇదే సరైన నిర్ణయమని బీఆర్ఎస్ అధినేత భావిస్తున్నట్టు-గా ఆ పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. దీనికి సంబంధించి నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉంది. బీఆర్ఎస్ కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్న సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ తాజా నిర్ణయంతో తెలంగాణ కాంగ్రెస్ అగ్గి మీద గుగ్గిలమవుతోంది. బీఆర్ఎస్- బీజేపీ చీకటి ఒప్పందం బట్టబయలు అయిందని ఆ పార్టీ విమర్శిస్తోంది. ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరం ఉండడం పరోక్షంగా బీజేపీకి మేలు చేయడం మాత్రమే అని చెడ్డీలు వేసుకొని రాజకీయాలను టీ-వీలో చూసే పిల్లవాడికి కూడా తెలుసు అంటూ ఆ పార్టీ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ సందేశంలో పేర్కొన్నారు. ఇదే బీఆర్ఎస్- బీజేపీ అసలు స్వరూపమని కూడా సామా విమర్శించారు.

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

-మొదటిపేజీ తరువాయి : అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు- భవనంలోని వసుధలో ఎఫ్-101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు- లెక్కించి ఫలితం ప్రకటిస్తారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫునా పోటీ- చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు. తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఎన్డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచనకు దిగారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరించారు. ఉభయసభల్లో ఎన్డీఏకే సంఖ్యాబలం ఉంది. రెండు సభల్లో మొత్తం 788 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 781 మందికి గాను లోక్‌సభలో 542, రాజ్యసభలో 239 మంది ఉన్నారు. ఎన్డీఏకి 425 మంది, ఇండీ కూటమికి 311 మంది, ఇతర ప్రతిపక్షాలకు 45 మంది సభ్యులున్నారు. ఇతర ప్రతిపక్షాల్లో వైసీపీ (11).. ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. బీజేడీ (7) మద్దతు కోసం ఆ పార్టీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌కు ప్రధాని మోదీ స్వయంగా ఫోన్ చేశారు. సరైన సమయంలో తమ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని బీఆర్ఎస్ ఎంపీ కె.సురేశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. అయితే ఈ రెండు పార్టీలు తాజాగా ఎన్నికకు దూరంగా ఉండాలని నిర్ణయించాయి. బిఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు. శిరోమణి అకాలీదళ్ వంటి ఏకసభ్య పార్టీలు, స్వతంత్రులు ఎటు- మొగ్గుతారో చూడాల్సి ఉంది. రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగ నున్నందున.. అధికార కూటమి నుంచి సుదర్శన్‌రెడ్డికి క్రాస్‌ఓటింగ్ జరుగుతుందని కాంగ్రెస్ ఆశాభావంతో ఉంది. అటు బీజేపీ కూడా.. తమిళనాడు ఎంపీల్లో కొందరు తమ రాష్ట్రానికే చెందిన రాధాకృష్ణన్ వైపు మొగ్గుచూపుతారని అంచనా వేస్తోంది. దళిత, ఆదివాసీ ఎంపీలందరూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికే మద్దతివ్వాలని తమిళనాడుకు చెందిన వీసీకే ఎంపీ తిరుమావళవన్ ఒక లేఖలో పిలుపిచ్చారు. ఆయన పార్టీకి లోక్‌సభలో ఇద్దరు సభ్యులున్నారు. 2002 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి భైరాన్‌సింగ్ షెకావత్‌కు 454 ఓట్లు- రాగా.. ఆయనపై బరిలోకి దిగిన కాంగ్రెస్ సీనియర్ నేత సుశీల్‌కుమార్ షిండేకు 302 ఓట్లు- వచ్చాయి. వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనడు 516 ఓట్లు- సాధించగా.. ప్రత్యర్థి గోపాలకృష్ణ గాంధీకి కేవలం 244 ఓట్లు- వచ్చాయి. 2022 ఎన్నికల్లో జగదీప్ ధన్‌ఖడ్‌కు 520 ఓట్లు- వచ్చాయి. విపక్షాల ఐక్య అభ్యర్థి మార్గరెట్ ఆల్వా కేవలం 182 ఓట్లు- సాధించారు. ఈసారి ఎన్డీఏ అభ్యర్థికి 500 ఓట్లలోపే వచ్చే అవకాశాలున్నాయి. ప్రతిపక్షాలు తమకు ఉన్న మొత్తం 324 ఓట్లు- సాధించినప్పటికీ.. అన్ని ఎక్కువ ఓట్లు- పొంది ఓడిపోవడం ఇదే మొదటిసారి అవుతుంది. చెల్లని ఓట్లపై రెండు కూటముల్లో ఆందోళన నెలకొంది. 2022లో 15 మంది ఎంపీల ఓట్లు- చెల్లకపోవడమే దీనికి కారణం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంపీలకు కూడా ఓటు- వేయడం రాకపోతే ఎలాగని ఉభయ కూటముల నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఎంపీలు తమ ఓటింగ్ ప్రాధాన్యాలను అక్షరాల్లో కాకుండా అంకెల ద్వారా సూచించాలని.. కానీ కొందరు అది గ్రహించలేక పోతున్నారని వారు చెబుతున్నారు. అంతేగాక.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్దిష్ట పెన్నులతోనే వారు తమ ప్రాధాన్యాలను తెలుపవలసి ఉంటుంది. మరే ఇతర పెన్నులు వాడినా ఓటు చెల్లదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతి 15 మంది పార్టీ ఎంపీలకు ఒక సమన్వయకర్తను నియమించింది. ప్రతిపక్ష సభ్యులను సమన్వయపరిచేందుకు ప్రత్యేక బృందాలను మోహరించింది.

# వందరోజుల్లో మేడారం అభివృద్ధి పనులు

-మొదటిపేజీ తరువాయి :
మేడారం అభివృద్ధికి సంబంధించిన పలు డిజైన్లను సీఎం పరిశీలించారు. మేడారం మహాజాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలి. పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ప్రవేశం, బయటకు వెళ్లే దారి, పార్కింగ్ తదితర ఏర్పాట్లు- ఉండాలి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలి. బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధిలో స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సీఎం దిశానిర్దేశంచేశారు. ఈ సమీక్షలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఓటేయలేమని చెప్పడం విడ్డూరం

-మొదటిపేజీ తరువాయి :
ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు వేయలేమని భారత రాష్ట్ర సమితి చెప్పడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే లోక్‌సభలో భారత రాష్ట్ర సమితికి సున్నా సీట్లు వచ్చాయని గుర్తు చేసిన ఆయన.. యూరియా ఇవ్వలేదు కాబట్టి ఎన్నికలకు దూరంగా ఉన్నాం, కాంగ్రెస్ పార్టీ భారత రాష్ట్రసమితిని ఇబ్బంది పెడుతోంది కాబట్టి ఎన్నికల్లో పాల్గొనడం లేదని ఉత్తుత్తి కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రెండు విధాలుగా వారు ఎన్నికల్లో పాల్గొనకుండా ఉన్న విధానాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలన్నారు. తెరాసగా ఆవిర్భవించి తెలంగాణ సెంటిమెంట్‌కు దూరంగా భారత రాష్ట్రసమితిగా పేరు మార్చినప్పుడే.. తెలంగాణ అంశాన్ని ఆ పార్టీ మర్చిపోయిందని విమర్శించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విపక్షాల అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఏ పార్టీకీ చెందిన వారు కాదని, ప్రజాస్వామ్యం గురించి మంచి అవగాహన ఉన్న వ్యక్తికి ఓటు- వేయకపోవడం, ఎన్నికలకు దూరంగా ఉండటం చూస్తే లోక్‌సభ, రాజ్యసభలో కూడా భారత రాష్ట్ర సమితి అవసరం లేని పార్టీగా మారిపోయిందని ఎద్దేవా చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చరిత్రలో నిలుస్తుంది

-మొదటిపేజీ తరువాయి : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణలో ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించారని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వంపై భట్టి విక్రమార్క మరోసారి నిప్పులు చెరిగారు. పాలన పరంగా రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ నాశనం చేసిందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మేడిగడ్డ అంశంపై తాము మాట్లాడితే.. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారని తెలిపారు. మేడిగడ్డ కుంగిందని వాస్తవాలు చెప్పిన కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ నేతలు తప్పుపడుతున్నారన్నారు. హరీష్ రావు, సంతోష్ రావులు కాళేశ్వరం ప్రాజెక్టులో దోచుకున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో దోచుకోవడం వల్లే.. కేసీఆర్ రెండో సారి తన కేబినెట్‌లో హరీశ్ రావును అవకాశం ఇవ్వలేదని ఆయన వివరించారు. తెలంగాణలో పాలనతోపాటు- ఆర్థిక పరంగా గాడిన పెడుతున్నామని చెప్పారు. పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచి పోతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు.. అధికారంలోకి రాగానే రుణ మాఫీ చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు- రైతు భరోసా కింద ఇచ్చామన్నారు. దేశంలోనే రైతులకు ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ చేసిందని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.. దాదాపు రూ. లక్ష కోట్లు- సంక్షేమ కోసం ఖర్చు చేసిందన్నారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ కుల గణన చేస్తామన్నారని.. ఆ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కుల గణన చేసి చూపించామని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇక స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల కోసం బిల్లులు తీసుకొని వచ్చామన్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. రిజర్వేషన్లకు ముకుతాడు వేసిందని విమర్శించారు. ఎల్లంపల్లి, నెట్టెంపాడు ,శ్రీశైలం, నాగార్జున సాగర్, దేవాదుల ప్రాజెక్టులు మనమే నిర్మించామని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశానికి చాలా అవసరమని భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసికట్టు-గా పనిచేసి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ లేదా ప్రభుత్వ పదవిలో ఏదో ఒకటి తప్పకుండా వస్తుంది. కాంగ్రెస్ పార్టీ అజేయంగా ఉండేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేపట్టే ప్రతి పనికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు- కేబినెట్ అంతా అండగా ఉంటుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించేందుకు, సవాళ్లను ఎదుర్కొని న్యాయం చేసేందుకు ముందుకు వెళ్తున్నాం. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ పరిమితిని భారత రాష్ట్ర సమితి పెట్టింది. 42 శాతం రిజర్వేషన్ బిల్లును భాజపా రాష్ట్రపతి దగ్గర ఆపింది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి, భాజపా కుట్ర దాగి ఉందని భట్టి విమర్శించారు.

# ట్రంప్ పాదరసం లాంటి వాడు

-మొదటిపేజీ తరువాయి :ట్రంప్ పాదరస స్వభావం కలిగిన వ్యక్తి అని థరూర్ కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అభివర్ణించారు. అధ్యక్షుడు, ఆయన సిబ్బంది చేసిన అవమానాలు చాలా ఉన్నాయన్నారు. భారత్, అమెరికా సంబంధాలపై ట్రంప్ సానుకూలంగా మాట్లాడగానే ప్రధాని నరేంద్రమోదీ స్పందించ డంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని త్వరగా స్పందించినప్పటికీ, రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు చేయాల్సిన తీవ్రమైన మరమ్మతులు మిగిలే ఉన్నాయన్నారు. ట్రంప్ కొత్త స్వరాన్ని జాగ్రత్తగా స్వాగతిస్తున్నామని తెలిపారు. భారతీయులు ఎదుర్కొన్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ట్రంప్ వల్ల కలిగిన బాధ, అవమానాన్ని త్వరగా మర్చిపోలేమన్నారు. ప్రధాని నరేంద్రమోదీ చాలా త్వరగా స్పందించారు. సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం అనే ప్రాథమిక సంబంధం గురించి విదేశాంగ మంత్రి కూడా నొక్కి చెప్పారు. అది ఇప్పటికీ అలాగే ఉంది. అదే మనం ఇవ్వాల్సిన ముఖ్యమైన సందేశం. రెండు దేశాల ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు కలిసి పరిష్కరించుకోవాల్సిన తీవ్రమైన అంశాలు కొన్ని ఉన్నాయని నేను భావిస్తున్నాను. ట్రంప్(ఉ÷ఎశ ÷ుసషపూ) కొత్త స్వరాన్ని జాగ్రత్తగా స్వాగతిస్తున్నాను. భారతీయులు ఎదుర్కొన్న వాస్తవ పరిణామాలు చాలా ఉన్నాయి. కాబట్టి అంత త్వరగా క్షమించలేరు. ఆ పరిణామాలను అధిగమించాల్సి ఉందని థరూర్ మాట్లాడారు. భారత్ విషయంలో తప్పు చేశానని ట్రంప్‌నకు అర్థమైంది కాబట్టే స్వరం మార్చారని ఇండియా మాజీ దౌత్యవేత్త కేపీ ఫాబియన్ అన్నారు. దూకుడుగా ముందుకెళ్లి తప్పుచేసినట్లు ట్రంప్ గ్రహించారని పేర్కొన్నారు. రష్యా చమురుకొంటే 25 శాతం అదనపు సుంకం విధించడం ట్రంప్‌నకు ఆశించిన ఫలితం ఇవ్వలేదన్నారు. 'ట్రంప్ వ్యాఖ్యలకు తగినట్లు-గా ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. కానీ, దీనితోనే వివాదం ముగిసిపోయిందనే నిర్ధరణకు రాకూడదు. ఇండియా ఎప్పటికీ ఇండియాగానే ఉంటు-ంది. ఇండియా నాగరిక దేశం. భారత్ మరే ఇతర దేశాన్ని అనుసరించదు. ప్రతిఒక్క దేశంతో స్నేహ సంబంధాలు కోరుకుంటు-ంది. వ్యాపారం చేస్తుంది. కానీ, ఇతరుల ఆదేశాలకు తలొగ్గదు' అని ఫాబియన్ చెప్పారు.

## బిజెపి పిటిషన్‌ను డిస్మిస్ చేసిన సుప్రీం కోరు

ట-మొదటిపేజీ తరువాయి :
సిఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా దాఖలైన పరువునష్టం దావా కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. తెలంగాణ భాజపా దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారంటూ రేవంత్‌రెడ్డి ప్రచారం చేయడంపై భాజపా పిటిషన్ దాఖలు చేసింది. గత నెలలో ఇదే విషయమై ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ ఉత్తర్వులను భాజపా సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తాజాగా వాదనలు విన్న సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. రాజకీయపరమైన అంశాల్లో జోక్యం చేసుకోబోమని తేల్చి చెప్పింది. రాజకీయ నాయకులకు సున్నితమైన మనసు ఉండకూడదని పేర్కొంది. కోర్టులను రాజకీయ యుద్ధ క్షేత్రాలుగా మార్చవద్దని వ్యాఖ్యానించింది.

## మొసలి కన్నీరు కార్చడంలో కెటిఆర్ దిట్ట

-మొదటిపేజీ తరువాయి :
ఈ మేరకు ఇవాళ ఒక ప్రకటన విడుదల చేశారు. మైదం మహేశ్ మరణాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం కేటీ-ఆర్ వాడుకుంటు-న్నారని ఆరోపించారు. టీ-ఆర్ఎస్ హయాంలో పారిశుధ్య కార్మికులకు నెలల తరబడి జీతాలు రాక సమ్మెలు చేసిన రోజులు ప్రజలు మరిచిపోలేదని అన్నారు. సిరిసిల్ల నుంచి సిద్దిపేట దాకా కలెక్టరేట్ల ఎదుట పారిశుధ్య కార్మికులు నిరసనలు చేస్తే పట్టించుకోని కేటీఆర్ ఇవాళ మొసలి కన్నీరు కారుస్తున్నారని చెప్పారు. వేలాది పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల్లాగే ప్రతి నెల జీతాలు చెల్లిస్తున్నామన్నారు. ఇందుకోసం గ్రీన్ ఛానెల్ విధానాన్ని ప్రవేశపెట్టి, జీతాలు ఆలస్యం కాకుండా సమయానికి చెల్లించేలా చర్యలు తీసుకున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడు జీతం వస్తుందో తెలియని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. మైదం మహేశ్ జీతం ప్రాసెస్ చేయడానికి కారకులైన పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేశామని, బిల్ కలెక్టర్ ను విధుల్లోంచి తొలగించామని, అదే విధంగా మహేశ్ కుటు-ంబానికి ఆర్థిక సాయం కూడా అందించామని చెప్పారు. ములుగు నూతన మున్సిపాలిటీగా ఏర్పా-టైయ్యిందని, ఈ క్రమంలో పంచాయతీ పద్దు నుంచి మున్సిపాలిటీ శాఖలోకి కార్మికులను మార్చి జీతాల చెల్లింపు పక్రియ కొనసాగుతోందని తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# తంగళ్ళపల్లి కేజీబీవీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

-సీఈసీ విద్యార్థులకు పాఠాల బోధన
-తరగతి గదులు, కిచెన్ లో పరిశీలన
-ఆవరణ అంతా శుభ్రం చేయించాలని ఆదేశాలు

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 08





తంగళ్ళపల్లి మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్, వంట గది, స్టోర్ రూమ్, బోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఆర్ఓ ప్లాంట్ వినియోగంలో ఉందా? లేదా అని ఆరా తీశారు.అన్ని తరగతి గదుల్లో బోధన కొనసాగుతుండగా, పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. సీఈసీ విద్యార్థులకు ఎకనామిక్స్ పాఠాలు బోధించి, పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యాలయం ఆవరణలో గడ్డి, ఇతర వ్యర్థాలు వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ ఆదేశించారు.

# అన్యాయాన్ని ఎదిరించడం, ప్రశ్నించడమే నా గొడవ కు కారణం కాళోజీ

-కవి ఉమాశేషారావు వైద్యజి

కామారెడ్డి ,సెప్టెంబర్ 8,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)





నేడు కాళోజీ జయంతి, ఆయన తెలంగాణ తొలిపొద్దు , తెలంగాణ కాంక్షించిన యోధుడు.తెలంగాణ కోసం తెలంగాణ ప్రజల హక్కుల కోసం నిక్కి చ్చిగా పోరాడిన మహావ్యక్తికాళోజి .నా"గొడవ"పేరుతో ప్రజాసమస్యలను అద్భుతంగా ఆవిష్క రించ రు. తమజీవితాంతం తెలం గాణ ప్రజల కోసం అంకితం చేసిన మహానీయులు .తన భావాల ను తెలంగాణ యాసలో సులు వుగా అర్థమయ్యే విధంగా చెప్పేవారు.తెలంగా ణ భాష అణచివేతకు వ్యతిరేకంగా గళం మరియు కలం ఏత్తి నారు.నిజాం రాజు యొక్క అరాచకపాలనకు వ్యతిరేకంగా ఎ మాత్రం సంకోచించకుండా పోరాడారు. తెలంగాణ ఉద్య మం తో పాటు స్వతంత్ర ఉద్య మంలోకూడాపాల్గొన్నారు.కాళోజీ 1914 కర్ణాటక రాష్ట్రం బీజా పూర్ జిల్లా లోని "రట్టిహల్లిలో" జన్మించారు. పుట్టింది కర్ణాటక అయినా కన్నడ, హిందీ, ఉర్దూ, మరాఠీ భాషలు కూ డా బాగా వచ్చేవి. బీజాపూరు నుంచి వచ్చి వరంగల్ జిల్లా లోని మడికొండ లోవచ్చిస్థిరపడ్డారు.ప్రజల యొక్క సమస్య లను తన గేయాల రూపంలో వర్ణించే వారు. ప్రాథమిక విద్య ను మడికొండలో పూర్తి చేసుకు ని హైదరాబాద్లోని చౌమహాల్ పాఠశాలలో, సిటీ కాలేజీ హన్మ కొండలో కాలేజీ విద్యానుపూర్తి చేసి 1939లో న్యాయ కళాశా లలో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. చదువు యొక్క ప్రాధాన్యత గుర్తించి ప్రతి గ్రామంలో ఒక లైబ్రరీ ఉండాల ని కోరుకునేవారు. సత్యాగ్రహ ఉద్య మంలో పాల్గొని కేవలం 25 సంవత్సరాల వయసులో జైలు కు వెళ్లి వచ్చారు. ఈ కాలంలో మనం చూసే పొలిటి కల్ వ్యవస్థ పైఆ రోజుల్లోనే రాశారు. బురుగులరామకృష్ణా రావు,పీవీ. నరసింహారావు వంటి వారితో కలిసి ఉద్యమం లో పాల్గొన్నారు.గణపతి ఉత్సవాలుజరిపారు.తెలంగాణ ప్రజల్లో చదువు యొక్క ప్రాముఖ్యతను వ్యాపింప చేయడానికి ఆంధ్ర సారస్వత పరిషత్ ను స్థాపించిన ప్రము ఖులలో ఒకరు. రజాకార్ల దౌర్జన్యానికి వ్యతిరేకంగా మహాసభలు పెట్టి ధైర్య సాహ సాలనుప్రదర్శించారు.స్వరాజ్య సమరంలో ఉస్మానియా విద్యార్థులు బహిష్కరణకు గురైనప్పుడు వారిని నాగపూర్ యూనివర్సిటీ లో చేర్పించి ఆదుకున్నారు. 1972వ సంవత్సరంలో తామ్ర పత్ర పురస్కారము, 1992లో భారత దేశం లో రెండవఅత్యు న్నత పురస్కారం పద్మవిభూష ణ్ అవార్డునుపొందారు.1992 కాకతీయయూనివర్సిటీ నుం చి గౌరవ డాక్టరేట్ పొందారు. కాళోజీ నవంబర్13, 2002 వసంవత్సరంలో తెలంగాణ లోని వరంగల్ జిల్లాలో తుది శ్వాసవిడిచారు.తెలంగాణప్రభుత్వం కాళోజిపై గౌరవతో అతని 100 వ పుట్టిన రోజు సందర్భంగా సెప్టెంబర్ 2014 నుంచి తెలంగాణ భాషా దినోత్సవంగాప్రకటించింది.2015 నుంచి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆయన జన్మ దినాన్ని నిర్వహిస్తుంది. కాళోజీ పేరు మీద వరంగల్లో ఉన్న ఆరోగ్యవిశ్వవిద్యాలయానికి అతని పేరు పెట్టింది. హనుమకొండలో కాళోజీ క్షేత్రం కూడా నిర్మించబోతున్నారు. పుట్టుక నిది చావు నీది బతకం తా దేశానిది అని దేశ భక్తిని చాటుకున్న వ్యక్తి. అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు ఏఏ పాటి వాడో చూడుఎన్నుకుంటేవెలగ బెట్టడం కాదు ఇప్పటిదాకా ఏం చేశాడో చూడు. పెట్టుకొన్న టో పి కాదు పెట్టిన టోపీ చూడు అంటూ తన గొడవ ప్రజల కోసం అంటూ ప్రశ్నించిన భయంలేని కవి ప్రజా కవి కాళో జి. నాది బడి పలుకుల భాష కాదు పలుకుబడుల భాష ఇత ర భాషలపై మోజుతో మాతృ భాషను విస్మరించే వారిని ధై ర్యంగా హెచ్చరిస్తారు. అందుకే ఆయన జయంతి తెలంగాణ భాషదినోత్సవంగా మారింది. ఏ భాష నీది ఏమి వేషము రా ఈ భాష ఈ వేషం ఎవరికోసం రా ఆంగ్ల మందును మాటల న గానే ఇంత కులుక కుల్కెద వెందుకురా, తెలుగువాడివై తెలుగు రాదనుచు సిగ్గు లేక ఇంకా చెప్పు ఎందుకురా అన్య భాషలు నేర్చి ఆంధ్ర0 బురాదం చు సకిలించు ఆంధ్రుడా సావ వెందుకురా అంటూ తెలుగు భాష పైన మాండలిక భాష పైన ఉన్న ప్రేమను స్పష్టంగా వ్యక్తి కరించాడు. ఇట్లా అన్ని కోణాలలో ప్రపంచంలో జరుగు తు న్న గందరగోళాలన్నింటికీ గొడ వస్పందించింది.కవితల తూటాలు చిందించింది. అడ్డ మైన మురికినంత తన్నేసే జీవనది అతని గొడవ నా గొడవకు ప్రాప్తి అన్యాయాన్ని ఎదిరించినోడే నాకు ఆరాధ్యు డు అంటూ తన స్పష్టతను వివరించాడు. తన మరణంత రం కాకతీయ వైద్య కళాశా లకు తన దేహాన్ని దానంచేసి వేలాది మందికి ని స్వార్థ సేవ లో స్ఫూర్తిని నింపారు. ఆనాడే అవయవదానం పై ముందు చూపునుప్రదర్శించినప్రజాకవి. తెలంగాణ తొలిపొద్దు, ని త్యం ప్రసరించేభానుడు.అన్యాయం ఎక్కడ ఉంటే అక్కడగొడవ పడే కాళోజీకి ప్రశ్నించే గొంతు కలు ,అన్యాయన్ని ఎదిరిం చే వారు ఉన్న ప్పుడే నిజమైన నివాళి.సినిమా వీలనీల బాషా గా వ్యక్తీకరించబడ్డ మన తెలం గాణ తెలుగు ఈ రోజు తలెత్తు కొని గౌరవం పొందుతుంది దా నికి కారణం నిస్సందేహంగా కా ళోజీ కారణం ఈ సంత్సరం 2025 కాళోజి పురస్కారం ప్రము ఖ సాహితీ వేత్త కవి విమర్శకు రాలు, కార్టూనిస్టు వెల్లుట్ల రమాదేవి ఎంపిక చేసింది.

# బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ

పటాన్ చెరువు నియోజకవర్గం సెప్టెంబర్ 8 తెలంగాణ పత్రిక





అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. చంద్రగ్రహణం కారణంగా నిన్న మధ్యాహ్నం 12 గంటలకు ఆలయాన్ని మూసివేయగా, ఈరోజు తెల్లవారుజామున 6 గంటలకు సంప్రోక్షణ చేసి తిరిగి తెరిచి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం రోజున గ్రహణం రావడంతో ఆలయంలో ప్రత్యేక రుద్రాభిషేకం, పూజలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారికి అభిషేకాలు చేశారు. ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రధాన అర్చకులు ప్రహ్లాద్ మాట్లాడుతూ రుద్రాభిషేకం సహా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వెల్లడించారు. శ్రీశైల మల్లికార్జున స్వామి ఆలయానికి సమానంగా భావించే ఈ బీరంగూడ దేవస్థానంలో భక్తులు భారీగా తరలి వచ్చి స్వామివారి కటాక్షానికి పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో దండు రమేష్ యాదవ్, మల్లేష్ యాదవ్తో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్ ఎక్కిన అన్నదాతలు

-44వ జాతీయ రహదారిపై రైతన్నలు ఆందోళన
-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఆగ్రహించిన రైతులు

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్, 08(తెలంగాణ పత్రిక):





కర్షకులకు కష్టాలు తప్పడం లేదని మొన్నటి వరకు భారీ వర్షాలతో అతలాకుతలమైన అన్నదాతలకు యూరియా కొరతతో రోడ్ ఎక్కుతున్నారు ఈ ఆందోళనలో భాగంగా సోమవారం నాడు మాసాయిపేట మండల కేంద్రంలో 44వ జాతీయ రహదారిపై రైతులు రాస్తా రోకో నిర్వహించారు తాము ఖరీఫ్ సాగులో కష్టపడి వరి పంట సాగు చేసుకుంటున్నామని పంటకు అవసరమయ్యే యూరియా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే రైతుల కష్టాలు వస్తాయని వారన్నారు గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కూడా యూరియా కొరత ఏర్పడిందని గుర్తు చేశారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అవసరమయ్యే యూరియాను అందుబాటులో ఉంచి అన్నదాత కష్టాలను తీర్చాలని వారు విజ్ఞప్తి చేశారు.

# తన భూమిలో నిల్వ చేసిన ఇసుక ఖాళీ చేయించాలని వినతి

పెద్దపల్లి జిల్లా,ఆర్సి సెప్టెంబర్ 08 (తెలంగాణ పత్రిక)



లీజు గడువు అయిపోయినా తన భూమిలో నిల్వ ఉంచిన ఇసుకను తీయాలని ఎన్నిసార్లు చెప్పినా లీజుకు తీసుకున్న వ్యక్తి స్పందించడం లేదని,వెంటనే తన భూమిలో నిల్వ ఉన్న ఇసుకను ఖాళీ చేయించాలని పెద్దపల్లిలో సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వేణుకు వినతిపత్రం అందజేసినట్లు మంథని ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గట్టు భూమయ్య తెలిపారు.ఈమేరకు పిర్యాదు కాపీలను పెద్దపల్లి ప్రెస్ క్లబ్ కు అందజేశాడు.తన భూమిని ఇసుక రీచ్ కోసం కౌలుకు తీసుకున్న వ్యక్తి 2 ఏళ్ళు కౌలు చెల్లించి రీచ్ నిలిపివేయడంతో గత 2 ఏళ్లుగా కౌలు ఇవ్వకుండా దాదాపు 200 లారీలు ఇసుక నిల్వ ఉంచాడని అదనపు కలెక్టరుకు వివరించినట్లు తెలిపాడు.సదరు వ్యక్తికి ఎన్నో సార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో ముత్తారం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా వాయిదాల పేరుతో దాటవేస్తున్నాడని భూమయ్య ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు తన సమస్యను పరిష్కరించి ఇసుకను ఖాళీ చేయించాలని వినతి పత్రంలో కోరాడు.

# ఓటరు జాబితా,పోలింగ్ స్టేషన్ల పై సలహాలు, సూచనల కోసం సమావేశం

-ఎం పి డి ఓ రమాదేవి



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 8

జగిత్యాల రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సమస్త రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు ఓటర్ లిస్ట్, పోలింగ్ స్టేషన్లో ప్రచురించిన దానిపై అభ్యంతరములు, సలహాల కోసం సమావేశం నిర్వహించడమైనది అని ఎంపిడిఓ రమాదేవి తెలిపారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే చల్లా జన్మదిన వేడుకలు



ఆత్మకూర్ సెప్టెంబర్ 08, (తెలంగాణ పత్రిక):

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆత్మకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో టౌన్ ప్రెసిడెంట్ పాపని రవీందర్ అధ్యక్షతన మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పార్టీకి విధేయుడిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లేతాకుల తాకుల సంజీవరెడ్డి, కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి , మండలం లోని ఆయా గ్రామాల అధ్యక్ష,కార్యదర్శులు,సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎవ్వరు ఆందోళన కు గురి కావద్దు

-చివరి మడి వరకు సాగునీరు అందజేస్తాం

గంగాధర సెప్టెంబర్ 08 (తెలంగాణ పత్రిక):



చొప్పదండి నియోజకవర్గం లోని చివరి మడి వరకు సాగునీరు అందజేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది సరైన వర్షాలు కురవకపోవడంతో పంటలకు సాగునీరు అందుతుందో, లేదో అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, రైతులెవ్వరు ఆందోళనకు గురి కావద్దన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నారాయణపూర్ రిజర్వాయర్ కు గోదావరి జలాలను విడుదల చేసి, అక్కడి నుండి చొప్పదండి నియోజకవర్గం లోని అన్ని చెరువులను నింపి సాగు సాగునీరు అందజేయాలని సంబంధిత శాఖ సిఈని కోరినట్లు తెలిపారు. సాగునీటి విడుదలకు సీఈ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు, రైతులు ఇబ్బంది పడకుండా నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఘూడే సవార్ బాబా దర్గాలో ఉత్సవాలు

తెలంగాణ పత్రిక హనుమకొండ రిపోర్ట్ సెప్టెంబర్8



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ అప్సర్ పాషా ములుగు రోడ్డు వద్ద ఘోడే,సవార్, బాబా ఘనంగా ముస్లిం పూజ నిర్వహించారు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## బీసీలే టార్గెట్గా...! కవిత, మల్లన్న పార్టీలు..?



సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్08 తెలంగాణ పత్రిక :

తెలంగాణ రాష్ట్రంలో బిసి కాన్సెప్ట్ 2 కొత్త పార్టీలు ఎంట్రీకి రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.ఓవైపు తీన్మార్ మల్లన్న ఈ నెల 17న పార్టీ పేరు, జెండాను ఆవిష్కరిస్తారని ప్రచారం జరుగుతుండగా మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలలోపు పార్టీని ప్రకటించి, జెండా, ఎజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కవిత యోచిస్తున్నట్లు సమాచారం.బీసీలను తమ వైపు తిప్పుకోవడానికి వీరిద్దరూ పోటాపోటీగా ప్రయత్నిస్తున్నట్లు చర్చ జరుగుతోంది..

## అలిపిరి మెట్ల మార్గాన తిరుమల కొండపై కి బయలుదేరిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్08 తెలంగాణ పత్రిక :

మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి రేపు పుట్టినరోజు సందర్భంగా కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కొరకు తిరుపతి కీ చేరుకొని, అలిపిరి మెట్ల మార్గాన పూజలు నిర్వహించిన అనంతరం తిరుమల కొండపైకి మెట్ల మార్గాన బయలుదేరి న మాజీ మంత్రి,ఎమ్మెల్యే మల్లారెడ్డి.అంతకు ముందు ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం పలికిన నాయకులు,స్థానిక అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 8

సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్,ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 29 ఫిర్యాదులు,వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్.లత, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధుసుధన్, శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తా

– కమలాపురం గ్రామ కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు పోలసాని సరళ రాణి

మంగపేట,సెప్టెంబర్ 08(తెలంగాణ పత్రిక ):



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని కమలాపురం మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైన పోలసాని సరళ రాణి అన్నారు. ఈ సందర్భంగా సరళ రాణి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎన్నుకున్న మంత్రి సీతక్కకు, జిల్లా మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి, మండల మహిళా అధ్యక్షురాలు శానం నిర్మలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని సరళ రాణి అన్నారు. జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు

# “బీరంగూడలో రికార్డు స్థాయి లడ్డు వేలం”

–25,01,116కి సంసిద్ధి గ్రూప్ సీఈఓ ఒగ్గు సాయికిరణ్ యాదవ్ కైవసం

పటాన్ చెరువు నియోజకవర్గం సెప్టెంబర్ 8 తెలంగాణ పత్రిక





అమీన్పూర్ మున్సిపాలిటీ బీరంగూడలో గణనాథుడి వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ఆదివారం చరిత్ర సృష్టించే ఘట్టం చోటుచేసుకుంది. నందారం యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డు వేలంపాటలో అపూర్వమైన పోటీ మధ్య, సంసిద్ధి గ్రూప్ సీఈఓ ఒగ్గు సాయికిరణ్ యాదవ్ 25,01,116కి లడ్డును కైవసం చేసుకున్నారు.

ఈ రికార్డు స్థాయి వేలం పాటతో బీరంగూడ గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. లడ్డును అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, గూడెం మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా సాయికిరణ్ స్వీకరించారు.

**“36 ఏళ్ల సంప్రదాయానికి గర్వకారణం” – నరసింహా గౌడ్**

ఈ సందర్భంగా నరసింహా గౌడ్ మాట్లాడుతూ –“గత 36 ఏళ్లుగా గణనాథుడి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నాం. ఈసారి రికార్డు స్థాయిలో లడ్డు అమ్ముడవడం ఎంతో సంతోషకరం. గణనాథుడి ఆశీస్సులతో సాయికిరణ్ కుటుంబానికి అష్టైశ్వర్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం” అని తెలిపారు.

**“మూడు ఏళ్ల కల నిజమైంది” – ఒగ్గు సాయికిరణ్**

లడ్డును కైవసం చేసుకున్న ఒగ్గు సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ –“మూడు సంవత్సరాలుగా లడ్డు కొనాలని ఆరాటం ఉండేది. ఈసారి గణనాథుడి ఆశీస్సులతో ఆ కల నిజమైంది. రికార్డు స్థాయిలో లడ్డు దక్కించుకోవడం గర్వకారణం. మొదటిసారి లడ్డు కొన్న తర్వాతనే సంసిద్ధి గ్రూప్ ప్రారంభించాం, విజయవంతంగా ముందుకు సాగుతున్నాం. ఈసారి ఎలాగైనా లడ్డు సాధించాలని సంకల్పంతో ముందుకొచ్చి దక్కించుకోవడం ఎంతో సంతోషంగా ఉంది” అని అన్నారు. ఉత్సవాలకు భారీ హాజరుకార్యక్రమంలో నందారం యువసేన సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, వ్యాపార వేత్తలు, వేలాది మంది భక్తులు పాల్గొని ఉత్సవాలను మరింత ఉత్సాహభరితంగా మార్చారు. బీరంగూడలో జరిగిన ఈ రికార్డు స్థాయి వేలం ప్రాంతీయంగా మాత్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

## మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు

–కార్యక్రమం నిర్వహించిన మిషన్ శక్తి,మహిళా సాధికారత బృందం

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 8



మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ శక్తి,జిల్లా మహిళా సాధికారత బృందం నిర్వహిస్తున్న పది రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఇందులో భాగంగా ఈరోజు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,భవాని నగర్ లో రుతుక్రమ శుభ్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు, రుతుక్రమంలో పాటించవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకి వివరించారు.మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా అందించే సేవల గురించి వివరించారు. ఇందులో భాగంగాహారిణి ఐఈసి కన్సల్టెంట్,స్వచ్ఛ భారత్ మిషన్ రుతుక్రమంలో పాటించాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు.ఇందులో పి.సునీత ప్రిన్సిపల్ మహిళా సాధికారత కేంద్ర బృంద సిబ్బంది స్వప్న,గౌతమి వైద్యశాఖ సిబ్బంది ఆర్.వజ్ర డీ.సంధ్యారాణి మెడికల్ శాఖ సిబ్బంది,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఎస్ఐ పనిచేస్తున్న దత్తాద్రికి ఇన్స్పెక్టర్ గా పదోన్నతి

–పదోన్నతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 8




జిల్లా పోలీస్ కార్యాలయంలో గల జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరోలో సబ్ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన దత్తాద్రి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా పదోన్నతి పొందిన దత్తాద్రిని ఎస్పీ అభినందించి పదోన్నతి చిహ్నంగా మరొక స్టార్ ను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ ఎన్నో ఏళ్లుగా ప్రజా సంరక్షణ కోసం అవిశ్రాంతంగా చేస్తున్న కృషికి పదోన్నతి ఒక గొప్ప గుర్తింపు అన్నారు. పదోన్నతి అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక మైలురాయి వంటిదని ముఖ్యంగా పోలీస్ శాఖలో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించవలసి ఉంటుందని అన్నారు. లభించిన పదోన్నతి ద్వారా ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించే విధంగా ముందుకు సాగాలని సూచించారు.

## ధర్మపురి సామాజిక ఆసుపత్రిలో వసతుల కల్పనకై కలెక్టర్ కు వినతిపత్రం

ధర్మపురి పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 8



ధర్మపురి సామాజిక ఆసుపత్రి లో వైద్యులు, మరియు కనీస సౌకర్యాల కల్పన కోసం బీజేపీ పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. భాస్కర్ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో ప్రజా ఆరోగ్యం కోసం 100 పడకల ఆసుపత్రిగా మారిన తర్వాత కూడా ప్రజలకు ఉపయోగ పడకపోతే ప్రజాధనం నిరుపయోగం కాదా, ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారికి కనీస సౌకర్యమైన త్రాగు నీరు లేదు. 24 గంటల ఉండాల్సిన వైద్యులు మధ్యాహ్నం దాటితే ఉండటం లేదు.వైద్యం తప్పని సరైతే డాక్టర్లను ఫోన్ చేసి పిలావాల్సిన పరిస్థితి, రోగి యొక్క వ్యాధి నీ సరైన పద్ధతిలో పరిశీలించక అందరికీ ఒకే విధంగా మెడిసిన్ రాస్తూ కాలయాపన చేస్తు రోగులకు సరైన ట్రీట్మెంట్ ఇవ్వడం లేదు.కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం రోగుల కోసం ఆక్సిజన్ ప్లాంట్ ని ఏర్పాటు చేస్తే ప్రస్తుతం మెంటనేన్స్ లేక శిథిలావస్థకు చేరి నిరూపయోగమైంది.మధ్యాహ్నం ఒంటి గంట దాటితే వైద్యులు ఉండరు అలాగే ఫార్మసిస్టులు ఉండరు.ప్రజల ఆరోగ్యం గాలిలో దీపం మాదిరి అవుతుంది.అభివృద్ధి చెందిన మన ఆసుపత్రిలో రక్త మూత్ర పరీక్ష ల కోసం శాంపిల్స్ తీసుకున్న ఆ రిపోర్టులు రావడానికి మరో రోజు పడుతుంది, ఒక రోగి సరైన వైద్యం కోసం ఆసుపత్రి వెంట తిరగాల్సి రావడం శోచనీయం బాధాకరం.ధర్మపురి పుణ్యక్షేత్రం రాష్ట్రమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పట్టణం ఎంతోమంది గర్భిణీలు ఈ హాస్పిటల్ లో ప్రసవం కోసం వస్తున్న గర్భిణీలకు మరియు ఎమర్జెన్సీ రోగులకు అత్యవసర సమయంలో బ్లడ్ దొరకక చాలా ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి ఇట్టి ధర్మపురి ప్రభుత్వ హాస్పిటల్ లో ఒక బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయగలరని కోరుతున్నాము.జనరల్ డాక్టర్ తో పాటు చిన్న పిల్లలకు సంబంధించిన పిల్లల డాక్టర్ కూడా 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా వైద్యులను ఏర్పాటు చేయాలని కోరుతా ఉన్నాము.ఇలా అనేక సమస్యలు ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నాయి,అలాగే ప్రస్తుత వర్షాకాలంలో అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది,కావున దయచేసి తమరు పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆసుపత్రిలో సౌకర్యాలను మెరుగుపరచి,24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, జిల్లా కార్యదర్శి బెజ్జారాపు లవన్, పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమందాస్ సత్యనారాయణ, సంఘీ మాధవ్,సోషల్ మీడియా ఇన్చార్జి కాశెట్టి హరీష్ లు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో RGK నివాసుల వినతి పత్రం

(తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 8




కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం లో స్థానికులతో కలిసి ఉప కమిషనర్ నరసింహ గారికి వినతి పత్రం అందజేస్తున్న సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ సూరారం కాలనీ రాజీవ్ గృహకల్ప 109 బ్లాక్ లో నివాసముంటున్న ప్రజలు పలు సమస్యలపై నిన్న మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు గారిని మరియు BRS నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ గారిని నిన్న కలిసి వారి యొక్క సమస్యని విన్నపించిన నేపథ్యంలో ఈ రోజు కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో స్థానిక నివాసులతో వెళ్లి వినతి పత్రం అందజేయడం జరిగింది. అక్కడ ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించాలని వారిని కోరడం జరిగింది. స్పందించిన కమిషనర్ అక్కడున్న సమస్య పరిష్కారం అయ్యేటట్టు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అక్కడ మెజార్టీ ప్రజలు కోరుకున్న విధంగా సమస్యలు పరిష్కరించాలని ఉప కమిషనర్ గారిని గుబ్బల లక్ష్మీనారాయణ గారు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో rgk 109 నివాసులు డి. శ్రీనివాసరావు , టి శ్రీనివాస్, కాళీ, రవి, పి. శ్రీనివాస్, అనిల్, రమేష్, కృష్ణ, ఉమేష్ నారాయణ, శంకర్, మహిళలు నాగమణి, యాదమ్మ, అరుణ, పావని, దమయంతి, అనిత, తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# పల్లె ప్రజలకు అందుబాటులో ప్రియ పాలు లభ్యం..

**-బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి..**

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 8 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం కేంద్రంలో సోమవారం ప్రియ మిల్క్ పార్లర్ ను కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు పాలు పాల తో తయారైన ప్రొడక్ట్స్ అందుబాటులో తీసుకోవాలని ఆలోచన మంచిది. గత 20 సంవత్సరాల నుంచి కరీంనగర్ ఉమ్మడి జిల్లాలలో సేవాలాందిస్తూ,ప్రియా మిల్క్ పార్లర్ వాళ్ళు ఇంకా ఇలాంటి సంస్థలు ప్రతి పల్లెల్లో విస్తరించాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక గ్రామ మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి, ప్రియా సేల్స్ మేనేజర్ డైరెక్టర్ నర్సింగారావు, మాజీ జెడ్పిటిసి దాసరపు ప్రభాకర్ నర్సింగాపూర్,మాజీ సర్పంచ్ గంగాడి తిరుపతిరెడ్డి జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, బీజేపీ మాజీ మండలం అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, మదన్మోహన్ రెడ్డి, రవీందర్ కొమురయ్య,వెంకటేష్,వినోద్,శ్రీనివాస్ రెడ్డి గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య శాంతియుతంగా ముగిశాయి

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి సెప్టెంబర్ 8 ( తెలంగాణ పత్రిక )



నిర్మల్ జిల్లా పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య శాంతియుతంగా ముగిశాయి. నిన్న రాత్రి వరకు సాగిన వినాయక నిమజ్జన కార్యక్రమం ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా విజయవంతంగా పూర్తయిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. నిమజ్జనం ఉత్సవాల ముగిసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిమజ్జన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తుగా తీసుకున్న చర్యల వలన ఎక్కడా లోటుపాట్లు లేకుండా కార్యక్రమం పూర్తయింది తెలిపారు. నిమజ్జన ఘాట్ల వద్ద భద్రతా చర్యలు, పారిశుద్ధ్య ఏర్పాట్లు, మొబైల్ టాయిలెట్లు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలను ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పోలీసు, మున్సిపల్, రెవెన్యూ, రోడ్స్ అండ్ బిల్డింగ్స్, అగ్నిమాపక, ఆరోగ్య, ట్రాన్స్‌పోర్ట్ వంటి విభాగాలతో పాటు స్వచ్ఛంద సేవా సంస్థలు, గణేష్ ఉత్సవ కమిటీలు సమిష్టిగా పనిచేయడం వల్లే ఈ సాంప్రదాయ కార్యక్రమం విజయవంతమైందని కలెక్టర్ అభినందించారు. వినాయక సాగర్‌లో నిమజ్జనానంతరం పారిశుద్ధ్య చర్యలను వేగంగా చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, పోలీసు సిబ్బంది, గణేష్ కమిటీలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతూ, సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## విద్యార్థులంతా కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలి








**-స్థానిక సంస్థల నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

. సెప్టెంబర్ 8 ( తెలంగాణ పత్రిక )

సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా జుమ్మేరాత్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్సిసి విద్యార్థులు అధికారులకు స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి వారోత్సవాలను నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులతో పాటు నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. విద్య వల్ల మనిషి ప్రయోజకుడిగా మారుతాడని వివరించారు. విద్యార్థులు జీవితంలో క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం, స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకొని ఉన్నత స్థానంలో స్థిరపడాలని తెలిపారు. పలు నీతి కథల ద్వారా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపారు. అనంతరం వారోత్సవ కార్యక్రమాలలో నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అదనపు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేసి, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో డి. భోజన్న, డిఆర్డిఓ విజయలక్ష్మి, మెప్మా పీడీ సుభాష్, ఎంఈఓ నాగేశ్వర్ రావు, విద్యాశాఖ అధికారులు పరమేశ్వర్, ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బడుగుల సైదులు కు బెస్ట్ టీచర్ అవార్డ్

**-అతని శ్వాస ధ్యాస బడి పైనే -**
**-ఉపాధ్యాయుడు విద్యార్థుల**
**- తల్లిదండ్రుల మనసులను గెలవాలి -**
**-పుస్తక పాఠాలతో పాటు జీవిత బాటలు వేయాలి**
**బడుగుల సైదులు -**

కోదాడ : సెప్టెంబర్ 08 (తెలంగాణ పత్రిక)



డాక్టర్ పెండెం కృష్ణ కుమార్ ఫౌండేషన్ సారధ్యంలో టీచర్స్ డే 2025 బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత బడుగుల సైదులు గురించి ప్రత్యేక కథనం.గత 35 సంవత్సరం నుండి ఉపాధ్యాయ వృత్తిలో ప్రైవేటు ప్రభుత్వ విద్యాసంస్థలలో పనిచేస్తున్న అనుభవం, కేజీ నుండి పీజీ వరకు వేల మంది విద్యార్థులకు విద్యాబోధన చేయటం జరిగింది. ఆర్థిక సామాజిక విశ్లేషకుడిగా, పాజిటివ్ థింకర్స్ క్లబ్ కన్వీనర్ గా, తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా, తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ప్రస్తుతం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్ జి టి ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. చదువుతోపాటు విద్యార్థులకు సంస్కారం నేర్పడం ముఖ్యమని భావించి విద్యార్థులను క్రమశిక్షణ లో ఉంచడానికి ప్రత్యేకమైన శ్రద్ధ కనపరుస్తూ, విద్యార్థులు తల్లిదండ్రుల మనసులలో నిలిచారు . మొక్కలు నాటి పెంచడం, పర్యావరణ పరిరక్షణ, విద్యాసంస్థల అభివృద్ధి ప్రణాళికా రచన ఆచరణ, విద్యా కో కరికులం కార్యక్రమాల నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తుంటారు. దాతలు స్వచ్ఛంద సంస్థల ఆర్థిక సహకారాలతో తాను పనిచేసిన విద్యాసంస్థల అభివృద్ధికి ప్రహరీ గోడలు, కళావేదికలు ,ఫర్నిచర్ ఏర్పాటు చేయడంలో కృషి చేసినారు. కాలేజీ విద్యార్థులకు ఎకనామిక్స్ సబ్జెక్టు బోధనలో, ఆర్థిక విషయ పరిజ్ఞానం పుస్తకాలు రచన, శిక్షణ ద్వారా, పోటీ పరీక్షలకు విద్యార్థులకు సేవలు అందించారు. పాఠాలు చెప్పే "బడిపంతులు" కావాలని కోరికతో మారుమూల గ్రామం పేద కుటుంబం నుండి బడుగుల సైదులు బాల్యం నుండి కష్టపడి, ఇష్టపడి చదువుకొని ఎం.ఏ, ఎం ఫీల్ అర్థశాస్త్రంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ నుండి డిగ్రీలు పొంది, 1989 నుండి డిగ్రీ, జూనియర్ కళాశాల, పాఠశాలాల వ్యవస్థాపకులుగా పనిచేస్తూ 2010 నుండి ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించడం జరిగింది. 2017లో మండల ఉత్తమ ఉపాధ్యాయుడిగా 2023 లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డులను పొందినారు. గ్రామస్తులు, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలు వీరికి ప్రతి ఉపాధ్యాయ దినోత్సవ నాడు సన్మానం చేస్తుంటారు. పేద విద్యార్థుల భవితను తీర్చిదిద్దడానికి చదువు ఒక్కటే సరైన మార్గమని , తన శ్వాస ధ్యాస తాను పనిచేస్తున్న విద్యాసంస్థ పైనే, సంవత్సరం అంతా ఒకటి రెండు రోజులు అత్యవసర పరిస్థితిలో సెలవు పెట్టడం తప్ప ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు తాను పనిచేస్తున్న బడిలోనే గడుపుతారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, విద్యా కో కరికులం కార్యక్రమాలు, సభా కార్యక్రమాల నిర్వహణ, విలువలు ప్రాతిపదికగా విద్యార్థులు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం, ప్రభుత్వ బడ్జెట్ పథకాలు విద్యా సామాజిక ఆర్థిక రాజకీయ విషయాలపైన విశ్లేషణ చేయడం వీరి ప్రత్యేకత. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా తన బాధ్యతలను నిర్వర్తిస్తూనే విద్యారంగం, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం శాస్త్రీయ దృక్పథం తో టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం , సిపిఎస్ సంఘంలో కీలక భూమిక పోషిస్తున్నారు. ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా విషయ పరిజ్ఞానంతో శారీరక మానసిక ఆరోగ్యంతో చురుకుగా విద్యా వ్యాసంగం పూర్తి చేయాలని తన బలమైన అభిప్రాయం. విద్యార్థుల, తల్లిదండ్రుల మనసులలో నిలవడమే ఉపాధ్యాయుడికి "నిజమైన ఘనమైన అవార్డు " తన విద్యార్థి తనకంటే ఉన్నత స్థాయికి ఎదగడమే తనకు గర్వం ఆనందం " అని తెలిపినారు . నేటి సమాజ రీతిలో ఉపాధ్యాయుడు మూసనపోసినట్లుగా ఉండకూడదు, స్మార్ట్ గా ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన పరికరాల వినియోగంతో బోధన చేయాలి విద్యార్థుల పట్ల విచక్షణ భావంతో మెలగాలి చదువుతోపాటు సంస్కారం నేర్పడం కూడా అవసరం. పాఠశాల దశ నుండే పుస్తక పాఠాలతో పాటు జీవిత బాటలు వేయగలగాలి, విద్యార్థులను సంపూర్ణ మూర్తి మత్వంతో తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో తల్లిదండ్రులు పూర్తిగా సహకరించాలి అప్పుడే విద్యార్థి భవిత బాగుంటుంది ,సామాజిక విలువలు పెంపొందించబడతాయి అన్నారు.

## ఉత్తమ సోషల్ వర్కర్ గారి గుండెపంగు రమేష్ కు ఘన సత్కారం

**-విశ్వజన కళామండలి -**



కోదాడ : సెప్టెంబర్ 08 (తెలంగాణ పత్రిక )

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సోమవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో మాస్టార్జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వజన కళామండలి 49 వ వార్షికోత్సవ సభలో ఉత్తమ సోషల్ వర్కర్ గా ఎంపిక చేసి ఎంఎల్సి అద్దంకి దయాకర్, ప్రముఖ వాగ్గేయ కారులు,సినీ గేయ రచయిత, విశ్వజన కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు మాస్టర్జీ చేతుల మీదుగా సన్మానం చేసి జ్ఞాపికను అందిచడం జరిగింది.ఈ సందర్భంగా గుండెపంగు రమేష్ మాట్లాడుతూ విశ్వజన కళామండలి 49వ వార్షికోత్సవ సభలో నన్ను సన్మానించడం నిజంగా చాలా గర్వంగా ఉందని విశ్వజన కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు సినీ గేయ రచయిత,ప్రముఖ వాగ్గేయ కారులు మాస్టర్జి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా బీఆర్ఎస్ నేత సర్వేశ్వరరావు జన్మదిన వేడుకలు



కూకట్‌పల్లి సెప్టెంబర్ 8 (తెలంగాణ పత్రిక)

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాని (సర్వేశ్వరరావు) జన్మదినం సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీలో సోమవారం కూకట్‌పల్లి నియోజకవర్గం పార్టీ కోఆర్డినేటర్ ఆర్.సతీష్‌అరోరా శాలువాతో సత్కరించి ఆయనతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ ఆరోరా మాట్లాడుతూ, పార్టీని నమ్ముకుని కష్టించి పని చేస్తున్న ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తామన్నారు. సర్వేశ్వరరావు ఎన్నో ఏళ్లుగా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నారని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ భవన నిర్మాణదారు పులి మురళీకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు కే.పవన్ కుమార్, పాతూరు గోపి, దోనేపూడి సత్యప్రకాష్, 114 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేష్ రాయ్, దినేష్ నాయుడు, రాజశేఖర్ రెడ్డి, శరత్ కుమార్, రాధేశ్యామ్, అనిల్, నాగేశ్వరావు, లక్ష్మణ్, చిక్కం వంశీకృష్ణ, ప్రకాష్ చౌదరి, సాయి శ్రీనివాస్, ప్రభాకర్, మోజెస్, రావెల్, సురేష్ రెడ్డి, సురేష్ వర్మ, జ్యూస్ శ్రీను, దేవరాజ్. తదితరులు పాల్గొన్నారు.

## పర్యవేక్షణ లోపం ప్రజలకు శాపమా

**-విచ్చలవిడిగా గంజాయి సేవించి రోడ్లపైకి..**



సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్08 తెలంగాణ పత్రిక :



నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న డ్రగ్స్,గంజాయి కేసులు.మరో వైపు గంజాయి సేవించు రోడ్డుపై ప్రజలను భయ బ్రాంతులకు చేస్తున్న వారిని కట్టడి చేసి, పెట్టనే పోలీసులు కట్టిన చర్యలు తీసుకోవాలి. సోమవారం గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని రెజిమెంటల్ బజార్లో గంజాయి మత్తులో నలుగురు యువకులు రోడ్డుపై వెళ్తున్న ఓ వ్యక్తిని అకారణంగా చితక బాదారు.దీనితో పాటు అక్కడే ఉన్న టీ స్టాల్ నిర్వాహకుడు పై దాడి చేయడంతో పాటు,సామాగ్రిని ధ్వంసం చేశారు.స్థానికులు వెంటనే గంజాయి మత్తులో ఉన్న ఇద్దరి యువకులను పట్టుకొని పోలీసులకు అప్పగించారు..వీళ్ళ పై ఏం చర్యలు తీసుకుంటారు అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు..

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం


## పిఎం శ్రీ బాలికల పాఠశాల విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి ఘన విజయం.




**కోదాడ : సెప్టెంబర్ 08 ( తెలంగాణ పత్రిక )**

కోదాడ పట్టణంలోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభను ప్రదర్శించి ఘన విజయం సాధించారు.ఎల్ఐసి కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారతదేశ నిర్మాణంలో ఎల్ఐసి పాత్ర అనే అంశంపై నిర్వహించిన డిబేటింగ్ పోటీలో పి ఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని ఎం.పవిత్ర ప్రథమ స్థానం సాధించగా, అదే కార్యక్రమంలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీలో 7వ తరగతి విద్యార్థిని ఏ.దీక్షిత ద్వితీయ బహుమతి గెలుచుకుని పాఠశాలకు గౌరవాన్ని తీసుకొచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. సుసీలాబాయి, విద్యార్థినుల విజయాన్ని అభినందిస్తూ, ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులు మా పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.అలాగే ఈ విజయంలో విద్యార్థులను ప్రోత్సహించిన సైన్స్ స్కూల్ అసిస్టెంట్ కె.వెంకయ్య సార్ మార్గదర్శకతను ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించింది.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విజేతలకు అభినందనలు తెలియజేశారు.

## మరణించిన స్నేహితుడి కుటుంబానికి చేయూత



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 8**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసల గూడెం కాలానికి చెందిన మద్దెల రాజం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు అట్టి విషయాన్ని తెలుసుకున్న తోటి స్నేహితులు పదవ తరగతి 1994̧95 బ్యాచ్ వారి కుటుంబానికి కొంత ఆర్థిక సహాయాన్ని అందించి వారి కుటుంబానికి చేయూతను అందించారు ఇట్టి కార్యక్రమంలో కర్ణాల సత్యం, యాట శ్యాం కుమార్, సునీత,కుడుకల బాలలక్ష్మి, చల్ల కానుకయ్య తదితరులు పాల్గున్నారు.

## ఎబివిపి ఆధ్వర్యంలో ధర్నా




**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 8**

పెండింగ్ లో ఉన్న 8700 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద ధర్నా చేశారు.పెండింగ్ లో ఉన్న 8700 కోట్ల ఫీజు రీ ఎంబెర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి.విద్యాశాఖకు మంత్రిని నియమించాలి.ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీ లలో ఐదవ గ్యారంటీ 5లక్షలు ఆర్థిక సహాయం విదార్థులకు అందించాలి. ఈ కార్యక్రమం లో ఎబివిపి నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ తనిఖీ చేసిన ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్

**జన్నారం భోజనపు సురేందర్ సెప్టెంబర్ 8 (తెలంగాణ పత్రిక)**



జన్నారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్ అంబులెన్స్ ను సోమవారం తనిఖీ చేశారు. అంబులెన్స్ లోని రిజిస్టర్ల ను, పరికరాల పనితీరును ఆయన పరిశీలించారు. అత్యవసర సమయంలో 15 నిమిషాల్లో స్పందిస్తున్న అంబులెన్స్ సేవలను ప్రశంసిస్తూ, 108 102 సిబ్బంది ఈఎంటి కిషన్, పైలెట్ గంగాధర్ ను మేనేజర్ సామ్రాట్ అభినందించారు.

## హక్కుల కోసం పోరాడుతే ముందస్తు అరెస్టులు చేయించడం దుర్మార్గమైన చర్య

**-జాతీయ మాల మహానాడు పోలిట్ బ్యూ రో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య**

**మంగపేట సెప్టెంబర్ 08(తెలంగాణ పత్రిక)**

జిల్లా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన ముట్టడికి జాతీయ మాల మహానాడు పిలువు నిచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడికి బయలుదేరిన జాతీయ మాల మహానాడు నాయకులను మంగపేట పోలీసులు ఉదయమే ఇంటికి వెళ్లి ముందస్తు అరెస్టులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం అత్యంత దారుణ మని చిట్టిమల్ల సమ్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి జీవో నంబర్ 99 సవరించి రోస్టర్ పాయింట్ 22 నుండి 16 ప్యాంటు



తగ్గించాలి మాల విద్యార్థులకు న్యాయం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా మాలలను ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టు చేసి అడ్డుకున్నా కూడా రాబోయే రోజుల్లో ఈ ప్రభు త్వానికి తగిన బుద్ధి చెప్తారని చిట్టిమల్ల సమ్మయ్య హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ములుగు జిల్లాలో అనేకమంది మాల సోదరులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధించి ఆపినంత మాత్రాన ఈ ఉద్యమం ఆగదని మళ్లీ జాతీయ మాల మహానాడు పిలుపుమేరకు పెద్ద ఎత్తున ఉద్యమించి ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని అన్నారు. ముందస్తు అరెస్టు అయినా వారిలో రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు చిట్టిమల్ల సమ్మయ్య,రాష్ట్ర కార్యదర్శి నిమ్మగడ్డ ప్రవీణ్,జిల్లా అధ్యక్షులు కర్రీ శ్యాంబా ,మండల అధ్య క్షులు మంచాల నాగేంద్ర కుమార్,జిల్లా నాయకులు కర్రీ శ్రీను,బియ్యం శ్రీను, గంగేర్ల వెంకటేశ్వర్లు, జానపట్ల జయరాజు,

## ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**కూకట్పల్లి సెప్టెంబర్ 8 (తెలంగాణ పత్రిక)**

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకున్న శుభ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలుపుతూ భారతీయ జనతా పార్టీ బాలాజీనగర్ 115 డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం కూకట్పల్లిలో మోడీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై మాట్లాడుతూ, నరేంద్రమోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తోందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్యతరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతోందన్నారు. కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయని చెప్పారు. ఇది కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదని, పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం



లాంటిదన్నారు. దసరా – బతుకమ్మ పండుగకు ముందే పేదలకు మోదీ గిఫ్ట్ అని, పండుగలో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా నరేంద్రమోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోందని చెప్పారు. ఇంటికి అవసరమైన నూనె, పేస్టు, సబ్బు, షాంపూ, బేబీ డైపర్స్, ఇలా అన్నీ 18% నుంచి కేవలం 5%కి తగ్గించిందని, రోజువారీ అవసరాలపై భారీ ఉపశమనం లభిందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, పెట్టుబడులు రావడం లేదని, పరిశ్రమలు కుదేలవుతున్నాయన్నారు. కానీ మోది సుపరిపాలనకు దేశంలోని ప్రతిఒక్కరు కూడా సంతోషం వ్యక్తపరుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యప్రకాష్ రావు, జిల్లా కోకన్వీనర్ యంజాల పద్మయ్య, కార్పొరేటర్ మహేందర్, అసెంబ్లీ కన్వినర్ శ్రీకర్ రావు, తిరుపతిరెడ్డి, ఆకుల రాములు, గోపి,బాబ్లీగౌడ్, శ్రీనివాసచారి, శివాచారి, జగదీష్, రేణుక, సత్యనారాయణ, ఎంఎస్ రెడ్డి, సూరిబాబు, ప్రేమ్, శేఖర్, లక్ష్మీ, వెంకటరమణ, గణేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గీతా భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 8 తెలంగాణ పత్రిక**

రామచంద్రపురం డివిజన్‌లోని వి. గీత భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గుడ్ విజన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివేజ సాఫ్ట్‌వేర్ కంపెనీ సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి, అవసరమైతే ఉచితంగా కళ్లజోడులు, అలాగే ఆపరేషన్ అవసరమైతే ఉచితంగా శస్త్రచికిత్సలు అందించే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ –ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని, సమయానికి కంటి పరీక్షలు



చేయించుకోవడం వల్ల భవిష్యత్తులో చూపు సమస్యలు తగ్గుతాయని సూచించారు.అలాగే, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, ఈ శిబిరం ద్వారా అనేక మందికి ఉపయోగం కలుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను మరిన్ని చోట్ల నిర్వహించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, వైద్యులు డా. రామ్ సాయి, డా. నేహా శర్మ, గుడ్ విజన్ ఇండియా ఫౌండేషన్ సభ్యులు దారం శ్రీనివాస్, వెంకటేష్, శ్రీధర్, మైనార్టీ నాయకులు అజీముద్దీన్, కృష్ణ, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడే మార్గదర్శకుడు

**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**గంగాధర, సెప్టెంబర్ 08 (తెలంగాణ పత్రిక) :**

గంగాధర మండలం మధురానగర్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రధానోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎంపికైన 22 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేసి




విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని సూచించారు. అలాగే రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో



మౌలిక వసతుల కల్పనకు తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్‌రావు, పలువురు ఉపాధ్యాయులు, గురుకుల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జహీరాబాద్ లో ప్రైవేటు కళాశాల RTF బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని భారీ ర్యాలీ

**జహీరాబాద్ నియోజకవర్గం, తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 09,**




ప్రవేట్ కళాశాలలకు ప్రభుత్వం చెల్లించాల్సిన RTF ఫీజులు వెంటనే చెల్లించాలని కోరుతూ,గత 4 సంవత్సరాలుగా ఫీజు బకాయిలు చెల్లించక పోవడం వలన,ప్రైవేటు కళాశాలలు నిర్వయించలేని స్థితిలో ఉన్నాయని, ఫీజు బకాయిలు చెల్లించే వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కళాశాలల ధర్నాలు, నిరసన ర్యాలీలు మరియు మానవ హారాలు చెపడుతున్నాం అని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో (TPDPMA) Telangana private Degree&PG college management Associations ఆధ్వర్యంలో పెద్ద ఎత్తునరాస్తారోకోలు, ధర్నాలు రాబోయే రోజుల్లో చెపడతామని జహీరాబాద్ లోని స్థానిక ప్రైవేటు కళాశాలల యాజమాన్యం స్పష్టం చేశారు..

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నిర్మల్ జిల్లా లోకేశ్వరం సెప్టెంబర్ 08 (తెలంగాణ పత్రిక)**

లోకేశ్వరం మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రం నందు నేడు (09:09:2025) నూతన విద్యుత్ నియంత్రికను అమర్చడం జరుగుతుంది. కావున మంగళవారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు లోకేశ్వరం ఉపకేంద్రం పరిధిలో గల లోకేశ్వరం,నగర్,కిస్టాపూర్, మల్కాపూర్ మరియు రాయపూర్ కాండ్లీ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగటం జరుగుతుంది. కావున ఈ విషయాన్ని గమనించి ప్రజలు సహకరించగలరని విద్యుత్ శాఖ డీఈ శ్రీనివాస్ రెడ్డి, ఏడీఈ ప్రదీప్ లు ఒక ప్రకటనలో తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ

**-స్థానిక సంస్థల ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 8 ( తెలంగాణ పత్రిక )

సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను విడుదల చేయడం జరిగిందని



అన్నారు. 650 ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గత ఎన్నికలతో పోలిస్తే వివిధ గ్రామాలలో మున్సిపాల్టీల్లో విలీనం అవ్వడం కారణంగా 3 ఎంపీటీసీ స్థానాలు తగ్గాయని, ప్రస్తుతం జిల్లాలో 137 ఎంపిటిసి, 13 జడ్పిటిసి స్థానాలకు స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్నాయన్నారు.ఒక మేజర్ గ్రామ పంచాయతీ 2 ఎంపీటీసీ స్థానాల పరిధిలో ఉంటే ఒక కుటుంబంలోని సభ్యులందరూ ఒకే ఎంపీటీసీ స్థానంలో ఓటర్లుగా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న సెప్టెంబర్ 8 సాయంత్రం లోపు అందించాలని, సెప్టెంబర్ 9న అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 10న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఓటర్ జాబితా లో అర్హులైన నూతన ఓటర్ల ను రెవెన్యూ డివిజన్ అధికారులు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కలపాలన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 8 ( తెలంగాణ పత్రిక )

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ పట్టణం మార్కండేయ కాలనీ కు చెందిన వి. గోవర్ధన్ తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి డిఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జూలపల్లి





మండల కేంద్రానికి చెందిన ఏ. పోషయ్య వృద్ధాప్యం లో ఉన్న తనకు ఇద్దరు కుమారులు సరిగ్గా చూసుకోవడం లేదని, తన కుమారులకు చెప్పి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి కు రాస్తూ విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామానికి చెందిన తీగల కొమురయ్య సర్వే నెంబర్ 34/ఏ లో గల 39 గుంటల భూమి కొత్త పాస్ పుస్తకంలో 36 గుంటలు మాత్రమే నమోదు అయిందని మిగిలిన భూమి తన పేరు మీద నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఏక చక్రేశ్వరా ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ బోధన్ మండల మాజీ యూత్ ప్రెసిడెంట్ జూకంటిశంకర్

తెలంగాణ పత్రిక బోధన్. సెప్టెంబర్ 8.

శ్రీ చక్రేశ్వర శివాలయంలో ఈరోజు జూకంటి శంకర్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు తదుపరి అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు ఈరోజు సోమవారం కావున భక్తులు దాదాపు 1500కు పై చిలుకు రావటం అన్నప్రసాదని స్వీకరించిన భక్తులు ముఖ్యంగా ఇట్టి అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు



ఏరాచ్ పల్లి గంగారెడ్డి రవి శంకర్ గౌడ్ అశోక్ సుధాకర్ గంగాధర్ గౌడ్ ప్రభాకర్ గౌడ్. మున్సిపల్



చైర్మన్ పద్మజ శరత్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు అందరూ పెట్టి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎం.ఓ.యులతో ప్రభుత్వ విద్యార్థులకు మరిన్ని రంగాల్లో సేవలు

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 8:

ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఎం.ఓ.యులు కుదుర్చుకోవడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మరిన్ని రంగాల్లో సేవలు అందిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య ఒప్పందంలో భాగంగా కొత్తపల్లి (హవేళి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు "ట్రస్మా" అధ్యక్షుడు, నందిని కాన్వెంట్ నిర్వాహకులు యాదగిరి శేఖర్ రావు జేఈఈ, ఐఐటి, నీట్ కోర్సు పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేటు పాఠశాలలతో ఒప్పందం కుదుర్చుకొని ప్రభుత్వ విద్యార్థులకు విభిన్న రంగాల్లో విజయవంతంగా శిక్షణ ఇప్పించామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల



విద్యార్థులకు మరిన్ని సేవలు అందించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తామని అన్నారు. విద్యార్థులు చదవడం, రాయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఉపాధ్యాయులు ప్రతినెలా రీడింగ్, రైటింగ్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఐఐటీ, నీట్ కోర్సు పుస్తకాలను సద్వినియోగం చేసుకొని పట్టుదలతో రాణించాలని అన్నారు. కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయని, ఇక్కడ విద్యార్థులు విభిన్న రంగాల్లో ఎంపిక అవుతున్నారని తెలిపారు.అనంతరం విద్యార్థులకు రాగి జావా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు నిర్వహిస్తున్న విటమిన్ గార్డెన్ ను పరిశీలించారు. కొత్తపల్లి మండల ప్రజా పరిషత్తులోని భవిత కేంద్రాన్ని సౌకర్యం దృష్ట్యా జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు మార్చగా ఈ కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. పాఠశాలలోని ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు పొందిన పాఠశాలల సంఘం 'ట్రస్మా' అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, ఎంఈఓ తుమ్మ ఆనందం, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కన్నం రమేష్ పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణానికై ఐదు కోట్ల 30 లక్షల నిధులు మంజూరు అయిన సందర్భంగా పాలాభిషేకం

కథలాపూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 8

తమ చిరకాల కలను సాకారం చేసేందుకు నిధులు మంజూరు చేసిన ప్రజా పాలకులకు గ్రామ ప్రజల సమక్షంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది, కలిగోట గ్రామం నుండి లొంకా రామన్న తండా వరకు రోడ్డు నిర్మాణానికై 5,కోట్ల 30 లక్షల రూపాయలు మంజూరు అయినా సందర్భంగా ఈ రోజు కథలాపూర్ మండల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ దంపతులు మాట్లాడుతూ పోతారం మరియు తండా వాసుల చిరకాల కోరిక కలిగొట నుంచి లొంక రామన్న తండాకు రోడ్డు అని అట్టి రోడ్డు నిర్మాణానికై 5 కోట్ల 30 లక్షలు రూపాయలు స్థానిక శాసనసభ్యులు - ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ గారి ఎనలేని కృషి ద్వారా మంజూరు కావడం జరిగిందని, ఇట్టి నిధుల మంజూరుకు సుముఖత చూపి తమ చిరకాల కోరికను నెరవేర్చినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, అలాగే ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా మరియు బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, అలాగే ఇందుకు ప్రత్యేకంగా చొరవ చూపినటువంటి స్థానిక శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గార్ల చిత్రపటాలకు గ్రామ ప్రజల సమక్షంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఊరు మీది పెద్ద మనషులు కల్లూరి మల్లేష్ యాదవ్ ,చీరవేణి రెడ్డి ,గొల్లం రమేష్ ,నాగుల భూమాగంగారం గౌడ్ ,పాలేపు నారాయణ, ఇంద్రాల రాము, సిరికొండ రాములు, పడకంటి మహేందర్, ఉంబరవేణి మల్లయ్య మరియు మహిళలు



యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నంబాల గ్రామంలో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆర్.ఎం.పి గోపతి సంతోష్

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 8 దండేపల్లి

దండేపల్లి మండలంలోని నంబాల గ్రామంలో ఆర్ఎంపీ గా పనిచేస్తున్న గోపతి సంతోష్ ఎలాంటి అవగాహన లేదు దొంగ సర్టిఫికెట్ తో ఆర్ఎంపి వృత్తిలో చెలమనేవుతున్న సంతోష్ ఆయన వేసిన మోనోసేప్ ఇంజక్షన్ వైద్యం వికటించి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడిన బుద్దే భూమన్న బాధితుడు తెలిపిన వివరాలు సోమవారం రోజున జ్వరం వచ్చిందని మంచిర్యాల్ ఓం సాయి హాస్పిటల్ పోగా అక్కడ డాక్టర్లు అన్ని టెస్టులు చేసి మెడిసిన్ ఇవ్వగా తీసుకొని సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చిన మరుసటి రోజు మంగళవారం ఆర్.ఎం.పి సంతోష్ అనే వ్యక్తి ఇంటికి వచ్చి ఈ డాక్టర్ ఇచ్చిన మెడిసిన్ పనిచేయవు నేను ఇచ్చే మెడిసిన్ బ్రాండెడ్ అని చెప్పి మోనోసెఫ్ ఇంజక్షన్ వేయగా అది రియాక్షన్ కాగా వెంటనే బాధితున్ని లక్షట్ పేట్ ఆస్పత్రికి తరలించగా అక్కడ డాక్టర్ సీరియస్ అని చెప్పగా కరీంనగర్ అపోలో రిచ్ ఆస్పత్రికి తరలించగా ప్రాణాపాయ స్థితి నుండి బయటపడడం జరిగింది. పై అధికారులు స్పందించి వెంటనే ఆర్ఎంపి పై తగిన చర్యలు తీసుకోవాలని వారి కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇలాంటివి మళ్లీ పునరావతం కాకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# కెనడాలో బంగారు పతకం గెలిచిన పెద్దపల్లి యువతి చికితను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి



పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 8 ( తెలంగాణ పత్రిక )

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో పెద్దపల్లి నియోజకవర్గం ఎలిగేడు మండలం,సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికిత స్థానిక ఎమ్మెల్యే విజయ రమణ రావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిశారు. కెనడాలో జరిగిన మహిళా ఆర్చరీ 25 యూత్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరపున బంగారు పతకం గెలిచి రికార్డు సృష్టించిన తొలి మహిళగా చికిత నిలిచారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆమెను అభినందిస్తూ, ఒలింపిక్స్‌లో పతకం సాధించేలా ప్రభుత్వ తరపున పూర్తి స్థాయి శిక్షణ, సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో, ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ వెలిచల రాజేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామాంజనేయ దేవాలయానికి నిర్మాణానికి దాతల భారీ విరాళాలు



వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 8 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ రామాంజనేయ దేవాలయానికి శివలింగన్ని మానకొండూరు మండలం,గంగిపెల్లి గ్రామ వాస్తవ్యులు బండ విజయమ్మ- మల్లారెడ్డి, కొడుకు : జగన్నాథ్ రెడ్డి, మల్లారెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ 46,116, సంది శంకర్ రెడ్డి-కోమల, కొడుకులు, కోడళ్లు : రఘుపతి రెడ్డి-మానస, చంద్రారెడ్డి-అనూష మల్లారెడ్డిపల్లి రామాలయం గుడికి రూ 50,116,మేకల రజిత- క్రీ శే లు శ్రీనివాస్ రెడ్డి కొడుకు: సాయి పవన్ రెడ్డి కూతురు శ్రావ్య,రామాలయం గుడికి రూ 10,116, మందాటి మధుకర్ రెడ్డి-లావణ్య తల్లిదండ్రులు : మందాటి రాజిరెడ్డి- సుభద్ర రామాలయం గుడికి రూ 10,116 ల ను అందజేశారు.ు

# అగ్రహారం జేఎన్టీయూ విద్యార్థులు రోడ్డెక్కి రాస్తారోక

వేములవాడ అర్బన్, సెప్టెంబర్,08, తెలంగాణ పత్రిక.



వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం జేఎన్టీయూ విద్యార్థులు స్వంత క్యాంపస్, సదుపాయాల కోసం రాస్తారోకా నిర్వహించారు. కాలేజీ ప్రారంభమై నాలుగేళ్లు గడిచినా ఇప్పటివరకు శాశ్వత భవనం ఇవ్వలేదని, తాత్కాలికంగా ఇచ్చిన భవనానికి కూడా తాళం వేసి తరగతులు నిలిపివేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. క్యాంపస్‌లో ల్యాబ్‌లు లేకపోవడంతో ప్రాక్టికల్స్ కోసం కొండగట్టు జేఎన్టీయూకు వెళ్లాల్సి వస్తోందని, కేవలం ఎనిమిది గదుల్లో తరగతులు నడవడం వల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతిన్నాయని తెలిపారు. హాస్టల్ నుండి రోజూ రెండు కిలోమీటర్లు నడవాల్సి రావడం కూడా విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిందని పేర్కొన్నారు. తక్షణమే శాశ్వత క్యాంపస్‌తో పాటు అవసరమైన సదుపాయాలు కల్పించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# ఎంపిటిసి ఓటర్ లిస్టు అభ్యంతరాలపై సమీక్ష సమావేశం

– వీణవంక ఎంపీడీవో మేరుగు శ్రీధర్..



సెప్టెంబర్ 08(తెలంగాణ పత్రిక)

వీణవంక మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడివో శ్రీధర్ ఆధ్వర్యంలో ఓటర్ ముసాయిదా పై రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీధర్ మాట్లాడుతూ.. మండలంలో 14 ఎంపీటీసీ స్థానాలకు 42 వేల 981 ఓటర్లు గాను పురుషులు ఓటర్లు20954, మహిళా ఓటర్లు 22026, ఒకరు అదర్స్ ఉన్నాయి. ఓట్లపై అభ్యంతరాలు ఉంటే సర్చ్ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన అధికారులు



వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 8 ( తెలంగాణ పత్రిక).



వీణవంక జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ గ్రౌండ్ ఆవరణలో సోమవారం మండల స్థాయి ఎస్ జి ఎఫ్ అటల పోటీలను ఎంఈఓ శోభారాణి, ఎంపీడీవో శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. ఈ సందర్భంగాఎంఈఓ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఈ మండల స్థాయి పోటీలో నిర్వహించడం జరుగుతుంది. మండల స్థాయిలో మంచి క్రీడా ప్రదర్శన చేసిన వారిని జిల్లా స్థాయికి సెలెక్ట్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. గెలుపు ఓటములు సహజమని తెలియజేశారు. అన్ని పాఠశాల పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యార్థి నాయకుల అరెస్టును ఖండించిన పట్టణ బిజెపి శాఖ



వేములవాడ, సెప్టెంబర్, 08, తెలంగాణ పత్రిక.

ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ అగ్రహారం డిగ్రీ కాలేజీలో కేవలం 500 వందల నుంచి 600 మంది విద్యార్థులకు మాత్రమే వసతులు ఉంటే జేఎన్టీయూ విద్యార్థుల్ని ఇదే డిగ్రీ కాలేజీలో కొనసాగించడం సోచనీయం అన్నరు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే జెఎన్టియుకు కేటాయించిన భూమిలో కాలేజీ నిర్మించి వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు రేగుల మల్లికార్జున్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వెంటనే విద్యార్థులకు వసతులు కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో సంటి మహేష్ అనిల్ రంజిత్ పాల్గొన్నారు.

## ప్రజావాణితో ప్రజా సమస్యలు సత్వర పరిష్కారం

-వీణవంక డిటి నిజాముద్దీన్..

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 8 ( తెలంగాణ పత్రిక).



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార దిశగా, ప్రతి సోమవారం ప్రజావాణి పేరుతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు స్వీకరిస్తున్న విషయం తెలిసిందే, కానీ, మరింత సత్వర సమస్యల పరిష్కారానికి, గ్రామీణ ప్రజల అవసరాన్ని ఆలోచించిన ప్రజా ప్రభుత్వం మండల స్థాయిలో తహసిల్దార్ కార్యాలయంలో గతంలో మాదిరిగా అన్ని శాఖల అధికారుల ఆధ్వర్యంలో ప్రతి సోమవారం దరఖాస్తులు తీసుకోవడం ప్రారంభమైంది. అందులో భాగంగా వీణవంక మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో డిటి నిజాముద్దీన్ ఆధ్వర్యంలో పలు సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ ప్రజావాణి కి దరఖాస్తుల స్వీకరణకై పలు శాఖల అధికారులు హాజరయ్యారు.

# ప్రజావాణి కార్యక్రమంలో 61 ఫిర్యాదులు -సమస్యల పరిష్కారంపై కలెక్టర్ దృష్టి

సంగారెడ్డి సెప్టెంబర్ 08(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులు పెండింగ్‌లో పెట్టకుండా తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖాధికారులకు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆదేశించారు . కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 61 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా



ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కి పింఛన్లు, సంక్షేమ పథకాలు, భూ వివాదాలు, ఆరోగ్యం, విద్య, తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి.



ప్రజలు తమ సమస్యలకు అధికారులనుండి స్పందన లభించడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో

# ఘనంగా ప్రభుత్వ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు







పటాన్చెరు నియోజకవర్గ సెప్టెంబర్ 8 తెలంగాణ పత్రిక

నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని, భావి భారత పౌరులను తయారు చేయాల్సిన గురుతర బాధ్యత వారిపై ఉందని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా గురు పూజోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ఆయన అభినంది.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రభుత్వ పాఠశాల గురుపూజోత్సవ వేడుకలకు ఎస్పీ పరితోష్ పంకజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ.. తన తండ్రి ఒక ఉపాధ్యాయుడని.. సమాజంలో ఒక విద్యార్థి పౌరుడుగా ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే.. ఉపాధ్యాయులు ఉత్తమ భవిష్యత్తును అందిస్తారని అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులను.. ఉత్తమ బోధన చేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించడం పట్ల ఎమ్మెల్యే జిఎంఆర్ ను ప్రశంసించారు. ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాల వినియోగం ఒక జటిల సమస్యగా మారిందని అన్నారు. పాఠశాల స్థాయి నుండి మత్తుమదార్థాలు వాడకం వల్ల కలిగే అనార్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు. పటాన్చెరు నియోజకవర్గంలో ప్రతి నెల సైబర్ క్రైమ్ లు ఎక్కువ సంఖ్యలో నమోదు అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాంకుల ఓటీపీలు, డిజిటల్ అరెస్టులు, స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో సైబర్ నేరగాలు లక్షల రూపాయలు దోచుకుంటున్నారని పేర్కొన్నారు. ఎవరైనా ఇలాంటి పేర్లతో ఫోన్లు చేస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక శాతం పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని.. వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచితంగా విద్యను అందిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి పటాన్చెరులో పాలిటెక్నిక్ కళాశాల తరగతుల సైతం ప్రారంభించడం జరిగిందని తెలిపారు.. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల భవనాలు తీర్చిదిద్దుతూ మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.. ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య మూలంగా.. అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా గురుపూజోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసి, ఉత్తమ గురువులను సన్మానించడం సంతోషకరంగా ఉందని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు బోధించాలని, క్రీడల పై ఆసక్తి పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. విద్యారంగాన్ని బలోపేతం చేయడంతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలు, రెసిడెన్షియల్ కళాశాలలో, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేసి బడుగు బలహీన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నారని అన్నారు. అనంతరం పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ నేతృతంలో ప్రతి సంవత్సరం గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు 5000 రూపాయలు చొప్పున నగదు పారితోషకాన్ని అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రభాకర్, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగర్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసిలు దేవానందం, కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సీఐలు వినాయక రెడ్డి, లాలూ నాయక్, ఎంఈఓ లు పీపీ రాథోడ్, నాగేశ్వరరావు నాయక్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిలోకి చేరిన గణనాథులు



-ఘనంగా గ్రామ గ్రామాన గణనాథుల శోభాయాత్ర..

-వాడవాడనా గణనాథులకు హారతులు పట్టిన భక్తులు

-పెద్ద ఎత్తున కోలాట నృత్యాల తో ఊరేగింపు..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ప్రతినిధి, సెప్టెంబర్ 8

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో గణనాథుల విగ్రహ నిమజ్జనా కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి వరకు భక్తులు కన్నుల పండుగల జరుపుకున్నారు. శుద్ధ చవితి మొదలుకొని శనివారం వరకు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు జరుపుతూ, ప్రసాదం నివేదన చేస్తూ, గణపతి మండపాల ముందు మహా అన్నదానాలను ఏర్పాటు చేస్తూ, కుంకుమ పూజలు, దీపాలంకరణ పూజలు చేస్తూ, ప్రతిరోజు భజనలు చేస్తూ, నవరాత్రి ఉత్సవాలను భక్తులు పెద్ద ఎత్తున జరుపుకున్నారు.



గణపతి విగ్రహాల నిమజ్జన ప్రక్రియలో భాగంగా గణనాథుని సన్నిధిలో ఉన్నటువంటి కలశం, లడ్డు వేలం పాటను, భక్తులు పోటాపోటీగా పోటీపడుతూ , గణనాథుని సన్నిధిలోనున్న కలశం, లడ్డు కోసం చేజెక్కించుకునే ప్రయత్నంలో భక్తులు పోటీపడుతూ , వేలం పాటను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం గణపతి విగ్రహాన్ని కదిలించి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం శోభాయాత్ర నిర్వహించేందుకు ట్రాక్టర్లను విద్యుత్ దీపాలతో, పూలతో సుందరంగా అలంకరించారు. ట్రాక్టర్కు మైక్,భక్తి పాటలు వచ్చే విధంగా జనరేటర్ అమర్చి, భక్తులు గణనాథులకు విగ్రహాలకు విలవిల మెరిసే విధంగా, అద్భుతమైన లైటింగ్ ఏర్పాటు చేసి వాడవాడనా ఊరేగింపులు జరుపగా, భక్తులు భక్తి పరవశంతో టెంకాయలు కొడుతూ, ప్రసాదాలు నివేదిస్తూ,గణనాథున్ని కుటుంబ సమేతంగా విచ్చేసి వేడుకున్నారు. గణనాథుల శోభాయాత్రలో చిన్న పెద్ద కలిసి చిందులేస్తూ, గణపతి బప్పా మోరియా అంటూ, సంతోషంగా గడిపారు. కొత్త కొత్త అంగుళాలతో తయారుచేసిన వాహనాలలో గణనాథులను తరలిస్తూ భక్తులను ఆకట్టుకున్నారు. అనంతరం భక్తులకు పులిహోర ప్రసాదాలను అందజేశారు. రాత్రి సమయంలో శోభాయాత్ర ముగిసిన తర్వాత పోలీసుల గట్టి భద్రత బందోబస్తు నడుమ, స్థానికంగా ఉన్న చెరువులో గణనాథులను నిమజ్జనం చేశారు. మిగతా గ్రామాల వారు వారి గ్రామాల్లోని సమీప జలాశయాలలో గణనాథులను నిమజ్జనం చేశారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# పాత బస్టాండ్ వద్ద పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలి

**-ఎస్పీ అశోక్ కుమార్ కి వినతి పత్రం అందజేశిన జీవన్ రెడ్డి.**

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 8**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి గారు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.జగిత్యాల పట్టణంలో న్యూ బస్టాండ్ నుండి ఓల్డ్ బస్టాండ్ వరకు రద్దీ ఎక్కువ ఉండడం వలన ఈ మధ్యలో ఒక్క పెట్రోల్ బంక్ కూడా లేదు, ప్రజల రద్దీ రోజురోజుకి పెరిగిపోతుంది.కాబట్టి పట్టణ పోలీస్ స్టేషన్ ముందు ఉన్న పోలీస్ క్వార్టర్స్ యందు గతంలో జిల్లా పోలీస్ అధికారులు పెట్రోల్ బంక్ ఏర్పాటు గురించి చర్యలు తీసుకున్నారు అని తెలిసినది.పోలీస్ క్వార్టర్స్ స్థలాన్ని వాణిజ్యపరంగా వాడుకునీ దాని ద్వారా వచ్చే ఆదాయాన్ని పోలీస్ డిపార్ట్మెంట్ కు, పోలీసు కుటుంబాలను ఆదుకునేందుకు వీలుగా ఉంటుంది. యావర్ రోడ్డుపైన ట్రాఫిక్ రద్దీ తక్కువ అయ్యే అవకాశం



ఉంటుంది.2023 లోనే ఆ స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు గురించి టెండర్లు పిలిచినప్పటికీ ఏ విధమైన నిర్ణయం తీసుకోకపోవడంతో ఆ నిర్ణయం అలానే నిలిచిపోయింది.ఓల్డ్ బస్టాండ్ సమీపంలోని పోలీస్ క్వార్టర్స్ యందు రోడ్డు వైపు పెట్రోల్ డీజిల్ పంపు ఏర్పాటు చేసి పోలీస్ కుటుంబాల సంక్షేమార్థం వాడుకునే విధంగా త్వరగా చర్యలు చేపట్టాలి. ఈ విషయం గురించి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది ఎస్పీ సానుకూలంగా స్పందించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు ను మేడిగడ్డ వద్ద కాకుండా తుమ్మడి హాట్టి వద్ద నిర్మిస్తే బాగుండేది, మేడిగడ్డ వద్ద కట్టడం వలన సాంకేతిక లోపం ఏర్పడినది. కాళేశ్వరం ప్రాజెక్టును తుమ్మడి హాట్టి వద్ద నిర్మించడానికి వీలున్న కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం,తప్పిదాల వలన మేడిగడ్డ వద్ద నిర్మించినది. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ కూడా బ్యారేజ్ ని మేడిగడ్డ వద్ద కాకుండా తుమ్మడి హట్టి వద్ద నిర్మిస్తే బాగుండేది అని చెప్పింది.ప్రస్తుత ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నా గత ప్రభుత్వం తుమ్మడి హట్టి వద్ద కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించకుండా మేడిగడ్డ వద్ద నిర్మించడం వల్ల అనేక తప్పిదాలు జరిగినవి ప్రస్తుత ప్రభుత్వం వెంటనే తుమ్మడి హట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణాలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కేవలం 10,000 కోట్ల రూపాయలతోని తుమ్మడి హట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేసుకొని నీటిని ఎల్లంపల్లి ప్రాజెక్టు వరకు తీసుకొని రావచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ విద్యార్థుల సమస్యలను వెంటనే ప్రభుత్వం తీర్చాలి

**-విద్యార్థులకు సంఘీభావం ప్రకటించిన వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నేత చల్మెడ లక్ష్మీనరసింహారావు**

**వేములవాడ, సెప్టెంబర్, 08, తెలంగాణ పత్రిక.**

జేఎన్టీయూ విద్యార్థులపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే తీర్చాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. సోమవారం అగ్రహారం జేఎన్టీయూ విద్యార్థులు ధర్నా, రాస్తారోకో నిర్వహించగా, పోలీసులు వారిని అడ్డుకొని వేములవాడ పోలీస్స్టేషన్కు తరలించారు. విషయం తెలుసుకున్న లక్ష్మీనరసింహారావు అక్కడికి వెళ్లి



విద్యార్థులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ హయాంలో మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో సిరిసిల్లలో జేఎన్టీయూ యూనివర్సిటీ కోసం మండపల్లిలో 20 ఎకరాలు కేటాయించి, రూ.450 కోట్లతో పనులు ప్రారంభించేందుకు జీవో జారీ చేశామని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తరగతి గదులు, హాస్టల్, ఉపాధ్యాయుల నియామకంలో విఫలమైందని విమర్శించారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను విస్మరించడం వల్లే వారు రాస్తారోకోకు దిగారని, పోలీసులు వారిని నిర్బంధించడం సమంజసం కాదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తక్షణమే నిధులు కేటాయించి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయాలని, విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కరీంనగర్ కార్పొరేషన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**-వెలిచాల కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన**
**-సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వెలిచాల రాజేందర్ రావు**
**-కరీంనగర్లో కాంగ్రెస్ పటిష్టతకు ప్రత్యేక కృషి చేస్తున్నా..**
**-ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు ప్రజలతో మమేకమవుతున్నా..**
**-కరీంనగర్ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నా ..**
**-మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలుస్తాం ..**
**-క్యాడర్లో ధైర్యం నింపుతున్నా..**
**-ముఖ్యమంత్రికి వివరించిన వెలిచాల రాజేందర్ రావు..**
**-ప్రత్యేకంగా అభినందించిన సీఎం ..**

**కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 8:**

కాంగ్రెస్ పార్టీకి కరీంనగర్ జిల్లా కంచుకోట అనీ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కు కంచుకోట అని ముఖ్యమంత్రి తెలిపారు. సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి స్వగృహంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా చర్చించారు. అన్ని అంశాలను ముఖ్యమంత్రి సావధానంగా విన్నారు. కరీంనగర్ ప్రజలు పార్టీ క్యాడర్ తో ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు మమేకమవుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నానని రాజేందర్ రావు వివరించారు. అదేవిధంగా కరీంనగర్లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు



ప్రశాంతంగా ముగిసాయనీ నగరంలో దాదాపు అన్ని మండపాలం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించానని ముఖ్యమంత్రితో పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 30 కోట్ల ఉచిత విద్యుత్తును వినాయక మండపాలకు అందించడం రాష్ట్ర చరిత్రలోనే కొత్త అధ్యాయం సృష్టించిందని తెలిపారు. ఉచిత విద్యుత్ అంశం రాష్ట్ర ప్రభుత్వానికి మంచి మైలేజ్ ఇచ్చిందని ప్రజల్లోనూ మంచి గుర్తింపు వచ్చిందని వివరించారు. రాబోయే దసరా ఉత్సవాలను కూడా ప్రత్యేకంగా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునేలా చర్యలు తీసుకుంటామని రాజేందర్ రావ్ పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజల కష్టసుఖాల్లో నిత్యం మమేకం అవుతున్నానని ప్రజల కూడా ఎంతో ఆత్మీయంగా పలకరిస్తూ అక్కున చేర్చుకుంటున్నారని, ప్రజల సహకారం కూడా మర్చిపోలేనని ముఖ్యమంత్రికి వివరించారు. ఒక ప్రణాళిక ప్రకారం స్థానిక సంస్థలు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు కష్టపడి పని చేస్తున్నామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్క కార్యకర్తను సన్నద్ధం చేస్తున్నామని వివరించారు. మీ యొక్క ఆశీర్వాదంతో కరీంనగర్లో ముందుకెళ్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని రాజేందర్ రావు ముఖ్యమంత్రితో చెప్పారు. వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా పై ప్రత్యేకంగా పోస్టర్లు ముద్రించి ప్రజలకు అవగాహన కల్పించామనీ, ప్రజల నుంచి కూడా మంచి సానుకూల స్పందన వ్యక్తం అయిందని ముఖ్యమంత్రికి రాజేందర్ రావు వివరించారు. అన్ని విషయాలను సావధానంగా విన్న ముఖ్యమంత్రి రాజేందర్రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కరీంనగర్ లో కష్టపడి పని చేయండి.. పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురండి.. అని వెన్నుతట్టి ముఖ్యమంత్రి చెప్పారు. కరీంనగర్ అభివృద్ధి లక్ష్యంగా తాను ముందుండి ప్రత్యేక దృష్టి పెడతానని పేద ప్రజల కు అండగా ఉంటానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కరీంనగర్లో గణేష్ నిమజ్జనం వేడుకలు ప్రశాంతంగా సాగాయని అధికారులు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం అభినందనీయమని రాజేంద్ర రావు ఆనందం వ్యక్తం చేశారు. మంచి ప్రణాళిక తో ముందుకు వెళ్తున్న రాజేందర్రావుకు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇదేవిధంగా ముందుకెళ్తూ కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని రాజేందర్రావుకు ముఖ్యమంత్రి సూచించారు. కరీంనగర్ నగర అభివృద్ధిపై సైతం ప్రత్యేక దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి కోరగా సానుకూలంగా స్పందించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులను సైతం మంజూరు చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కరీంనగర్ ను తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామనీ, త్వరలోనే కరీంనగర్ కు వస్తానని రాజేందర్రావుతో ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చిన రాజ్యాంగబద్ధ ప్రక్రియ పై సుప్రీంకోర్టులో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కౌంటర్ దాఖలు చేయాలి

**-గిరిజన సంఘాల జేఏసీ**

**తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 8:**

తెలంగాణ రాష్ట్రంలో లంబాడి,బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చిన రాజ్యాంగబద్ధ, చట్టబద్ధ ప్రక్రియపై సమగ్ర వివరాలతో సుప్రీంకోర్టు కోరిన విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కౌంటర్ దాఖలు చేయాలని గిరిజన సంఘాల జేఏసీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేసింది..నేడు కరీంనగర్ లో జరిగిన గిరిజన సంఘాల సమావేశంలో జెఏసి చైర్మన్ బీమా సాహెబ్ మాట్లాడుతూ 1976 లో పార్లమెంటరీ చట్టం ద్వారానే రాజ్యాంగబద్ధంగా బంజారా, లంబాడీలను ST జాబితాలో చేర్చారని అన్నారు.. అయినా మాజీ ఎంపీ సోయం బాబూరావు, ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు గిరిజన తెగల మధ్య గొడవలు సృష్టించి,రాజకీయ లబ్ధి పొందాలని దురుద్దేశంతోనే అక్రమ కేసులు వేశారని అన్నారు... తెగల మధ్య గొడవలకు కారణం



అవుతున్న ఈ నాయకులపై చట్టబద్ధంగా కేసులు నమోదు చేసి జైల్లో ఉంచాలని అన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బంజారా లంబాడీలు ఇప్పటికీ 90% పేదరికంలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా పౌర సమాజం లంబాడీలకు మద్దతుగా నిలవాలని కోరారు.. రాజకీయ పార్టీలు ఈ అంశంపై తమ వైఖరులను ప్రకటించాలని కోరారు.. తెలంగాణ గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు తిరుపతి నాయక్,లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గుగులోతు రాజు నాయక్ మాట్లాడుతూ రానున్న కాలంలో లంబాడీలు ఐక్యంగా తమ హక్కుల సాధనకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.. ఆదివాసీలు బంజారా లు అన్నదమ్ములగా ఉండి తమ హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం అధ్యక్షుడు బొడామోహన్ నాయక్,రాష్ట్ర నాయకులు శివరాజ్, లక్ పతి, లంబాడి ఐక్యవేదిక అధ్యక్షుడు లక్పతి నాయక్,సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు బాదావత్ భాస్కర్ నాయక్,బంజారా కళాకారుడు ఇస్లావత్ నాగరాజు నాయక్,లావుద్య రాజన్ నాయక్, గిరిజన నేతలు ప్రకాష్ నాయక్,కృష్ణ నాయక్,సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన భాజపా జెండా ఎగరవేయాలి



**కొడకండ్ల సెప్టెంబర్ 8( తెలంగాణ పత్రిక):**

గ్రామ గ్రామాన భాజపా జెండా ఎగరవేయాలని స్థానిక సంస్థల ఎన్నికల మండల ఇంచార్జ్ దొంగరి మహేందర్ అన్నారు.దమండలకేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్ అధ్యక్షతన సోమవారం పల్లె పల్లెకు బిజెపి ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముఖ్య నాయకుల సమావేశం , స్థానిక రామాలయ సందర్శన, చాయి పే చర్చ కార్యక్రమం మరియు శక్తి కేంద్రాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దొంగరి మహేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి సంక్షేమ పథకాలు గ్రామాలలోని ప్రతి నిరుపేదలకు నేరుగా అందుతున్నాయని , ప్రజలే నేరుగా ఒప్పుకుంటున్నారని దీని ఫలితంగా అంత్యోదయ లక్ష్యమని వివరించారు . ఆ లక్ష్యం నెరవేరడానికి చేరువలో ఉన్నదని దీని ఫలితంగానే భారతదేశం ప్రపంచంలోనే ఆర్థికంగా మూడవ శక్తివంతమైన దేశంగా ఎదిగినదని రానున్న రోజులలో మొదటి స్థానాన్ని చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీని ఫలితంగానే మారుమూల గ్రామాలను సైతం ప్రజలు నరేంద్ర మోడీ గారి భారతీయ జనతా పార్టీనే గెలిపిస్తారని అతి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భాజపా అభ్యర్థులు అధిక మెజారిటీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ దిశగా ప్రత్యేక కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండలప్రధానకారదర్శిలు ఉప్పల మహేష్, దామెరఆంజనేయులు,దారావత్ పరమేష్, జిల్లానాయకులు మేటిశ్రీనివాస్,గుగులోత్ చందర్,మండలనాయకులు గుగులోత్ లక్ష్మణ్,అర్జున్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు కూలిన ఇళ్లకు నష్టపరిహారం ఇవ్వాలి

**సంగారెడ్డి సెప్టెంబర్ 08 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి**



సంగారెడ్డి జిల్లాలో గత నెల రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు కూలిపోయినటువంటి ఇండ్లను పరిశీలించి వారికి నష్టపరిహారం ఇవ్వాలని సంగారెడ్డి జిల్లా అంబేద్కర్ ఆల్ ఇండియా జాతీయ అధ్యక్షులు కొండాపురం జగన్, ఎంబీసీఉపకులాల అధ్యక్షులు అనుమంతు జోషి, సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ కలిసి ఇళ్ల విషయంలో కూలిపోయినటువంటి ఇళ్లకు తక్షణమే సాయం చేయాలని కోరడం జరిగినది. తిండికి లేని వారు ఉంటారు ఉన్నవారు ఉంటారు, కాబట్టి పేదవారికి తొందరగా కూలిపోయిన ఇళ్లకు నష్టపరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని జగన్ డిమాండ్ చేశారు. ఇదివరకే ఇచ్చిన వినతి పత్రాన్ని దాని ప్రకారం కూల్పోయిన ఇళ్లకు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గణనాథుడి లడ్డూను దక్కించుకున్న ముస్లిం యువకుడు

**పటాన్చెరు నియోజకవర్గం, సెప్టెంబర్ 8 (తెలంగాణ పత్రిక)**



రామచంద్రపురం మండలంలోని శ్రీ గణేష్ ఉత్సవ్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో లడ్డూ వేలం ఘనంగా జరిగింది. ఈ వేలంలో ముస్లిం యువకుడు జావీద్ రూ.32,000లకు లడ్డూను కైవసం చేసుకున్నారు.అన్ని మతాల సమానత్వం, సౌభ్రాతృత్వానికి ఇది నిలువెత్తు నిదర్శనమని ప్రాంతీయులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వాతావరణం ఆనందకరంగా మారింది.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రమోద్, సురేష్, రవి పాల్గొనగా, రమేష్, సుభాష్ తదితరులు ఏర్పాట్లు చేశారు.

## విజేతలకు బహుమతుల ప్రధానం

**దేవరుప్పుల, సెప్టెంబర్ 8 (తెలంగాణ పత్రిక):**



పలు విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి గుంటిపల్లి కళావతి బహుమతుల ప్రధానం చేశారు. జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల విద్యా వనరుల కేంద్రంలో సోమవారం విద్యార్థిని విద్యార్థులకు మండల స్థాయి పలు విభాగాలలో పోటీలు నిర్వహించారు. పోస్టర్ మేకింగ్ విభాగంలో సిహెచ్ కావేరి కామారెడ్డి గూడెం ఉన్నత పాఠశాల, ఎస్సే రైటింగ్ విభాగంలో పి. మానస పెద్ద మడూరు ఉన్నత పాఠశాల, స్లొగన్స్ రైటింగ్ విభాగంలో జె. సాత్విక సింగరాజుపల్లి ఉన్నత పాఠశాల, ర్యాలీ విభాగాలలో ఎంపీపీ చిన్నమడూర్ మొదటి స్థానాలు సాధించి విజేతలుగా నిలిచారు. మండల స్థాయిలో జరిగిన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఎంఈఓ కళావతి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది ఎంఐఎస్ కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, సీఆర్పీలు బుర్ర యాకస్వామి, రామ్ చందర్, పలు పాఠశాలల ఉపాధ్యాయులు కారు పోతుల నరేష్, సరిత, శ్రీనివాస్, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## అక్షరాస్యత పెంపొందనలో విద్యార్థుల పాత్ర కీలకం

**-డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్**



పటాన్‌చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 8 తెలంగాణ పత్రిక

దేశంలో అక్షరాస్యత పెంపొందించడంలో విద్యార్థుల పాత్ర అత్యంత ముఖ్యమని డాక్టర్ ఏపీజే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ 50 ఏళ్లుగా అక్షరాస్యత రేట్లు పెరిగినా ఇంకా నిరక్షరాస్యత సమస్యగా ఉన్నదని చెప్పారు. ప్రతి ఒక్కరు చదవడం, రాయడం వంటి ప్రాథమిక సామర్థ్యాలు పొందడం అవసరమని, విద్యార్థులు సమాజంలో అక్షరాస్యత పెంపొందించడంలో ముందుండాలని సూచించారు. అలాగే మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ అక్షరాస్యత కూడా ప్రతి పౌరుడు సంపాదించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఏ. వెంకటేశం, డాక్టర్ కరుణ కుమారి సమన్వయకర్తలుగా పాల్గొన్నారు. ఆర్ట్స్ విభాగం అధ్యాపకులు డాక్టర్ సుజాత, డాక్టర్ మంజుశ్రీ, ఖాసిం వలి మరియు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అభ్యంతరాలపై దరఖాస్తులు స్వీకరణ

**-ఎంపీడీవో శివకుమార్**



ముధోల్,08సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో శివకుమార్ 2025 ముసాయిదా ఓటర్ జాబితా పై అభ్యంతరాలను తెలియజేయాలని సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల పార్టీల నాయకులతో ముఖ్య సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. త్వరలో జరుగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎన్నికలలో గల పోలింగ్ కేంద్రాలలో ఏవైనా క్రమబద్ధీకరణ గురించి, ఓటర్ల జాబితా సవరణలు, అభ్యంతరాలు అఖిలపక్ష నాయకుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా పార్టీల నాయకులు వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు. 9న దరఖాస్తులను పరిశీలించి, 10న తుది ఓటరు జాబితా పోలింగ్ స్టేషన్ ల జాబితాను ప్రకటించనున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలను పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుడే మంచిగా ఉండే





మందమర్రి టౌన్ సెప్టెంబర్ 8 (తెలంగాణ పత్రిక)

మందమర్రి పట్టణంలోని 9వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్, ఆదేశాలు మేరకు బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, నాయకత్వంలో అప్పుడే మంచిగుండే ఈ ప్రభుత్వం ప్రజలను రైతులను ఏ విధంగా ఇబ్బంది పెడుతుందో ప్రజలు పడుతున్న సమస్యల సాధన కొరకై ప్రజల నుండి నేరుగా ఇంటింటికి తిరిగి ఫిర్యాదుల సేకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జె.రవీందర్, పట్టణ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాస్, వార్డు అధ్యక్షులు తోగరి వెంకటసామి, ప్రధాన కార్యదర్శి తోగరి లింగమూర్తి, సీనియర్ నాయకులు, మురారీ రవి,వార్డు యూత్ అధ్యక్షులు పెంచల రాజు, మహిళ వార్డు అధ్యక్షురాలు, చిందం రమాదేవి,బోగి వరలక్ష్మి, మేకల శారద, బొడ్డు వినోద, డి, సునీత పాల్గొన్నారు

# వయోజనులందర్నీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దటమే ఉల్లాస్ లక్ష్యం

**-ఉల్లాస్ శిక్షణా కార్యక్రమం..**
**-చదువుకుందాం రండి, చదువు నేర్పుదాం పదండి**
**-ఎండి.సలీం షరీఫ్, ఉల్లాస్ కోఆర్డినేటర్ -**

కోదాడ : సెప్టెంబర్ 08( తెలంగాణపత్రిక)

కోదాడ పట్టణం పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కోదాడ మండల స్థాయి ఉల్లాస్ అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ నవభారత్ సాక్షరతా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం కోఆర్డినేటర్ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్, ఎంపీడీఓ ఇషాక్ అహ్మద్ పాల్గొని మాట్లాడుతూ. 15 సంవత్సరంలు నిండి చదవడం రాయడం రాని వయోజనులకు



విద్యను అందించడం ద్వారా అక్షరాస్యులుగా తీర్చిదిద్దటమే ఉల్లాస్ కార్యక్రమం ఉద్దేశ్యమని తెలిపినారు. అక్షరాస్యతా జ్ఞానం ద్వారానే జీవన నైపుణ్యాలు ఉత్త నైపుణ్యాలు మెరుగిపడతాయని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వయోజన విద్యాశాఖ తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోదాడ మండలస్థాయిలో 16 గ్రామపంచాయతీలో గల ఉపాధ్యాయులు, వివోఏ లకు శిక్షణ నిర్వహించినట్లు, శిక్షణతో పాటు సంబంధిత అక్షర వికాసం వాచక పుస్తకములు, మార్గదర్శినిలు, ఉల్లాస్ బ్రోచర్లు అందజేసినట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో ఇషాక్ అహ్మద్ ఏపీడి సురేష్ మరియు ఏ పిఎం వెంకయ్య ఆర్ పి లు రవిచందర్, అంకులయ్య ఉపాధ్యాయులు, వి ఎవోలు పాల్గొన్నారు.

# భూక్య జంపన్న అధ్వర్యంలో మెగా జాబ్ మేళా

మంగపేట,సెప్టెంబర్ 08 (తెలంగాణ పత్రిక)

ముఖ్య అతిధిగా బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు విచ్చేసి కార్యక్రమనీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించినారు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ భూక్య జంపన్న ఎటునాగారం మండల కేంద్రంలో భూక్య జంపన్న నిరుద్యోగ యువతి యువకుల కోసం మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని అభినందించారు.ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువతీ యువకులు సుమారు 200 మ మంది యువతీ యువకులు వరకు పాల్గొనడం జరిగింది అందులో 80 మంది సెలెక్ట్ అవ్వడం జరిగింది వారికి ఆఫర్ లెటర్స్ ఇవ్వడం జరిగింది 120 మందికి సంబంధించిన



నిరుద్యోగ యువతీ యువకులను వివిధ కంపెనీలకు రిఫర్ చేయడం జరుగుతుంది అని వారు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం మండల అధ్యక్షులు గడదాసు సునీల్ టౌన్ అధ్యక్షులు కాజా పాషా ఎస్.కె కుర్బాన్ అలీ కన్నాయి గూడెం మండలం అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య కాకులమర్రి ప్రదీప్ రావు తాటి కృష్ణయ్య తాడూరి రఘు దిడ్డి మోహన్ రావు చిన్ని కృష్ణ వావిలాల రామనర్సయ్య ఆత్మ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య నుశెట్టిరమేష్ యలవర్తి శ్రీనివాసరావు చిట్టి మల్ల సమ్మయ్య మెరుగు వెంకటేశ్వర్లు యాసం హరీష్ బిసా సాంబయ్య కుమ్మరి చంద్రబాబు గండేపల్లి నరసయ్య దేపాక శ్రీరామ్ కోడెం బిక్షపతి పోగు నాగేష్ గుండారపు రాజు ఖలీల్ ఏంపెల్లి రాజు రాజబాబు వావిలాల ముత్తయ్య ఏటూరు నగరం సోషల్ మీడియా ఇంచార్జ్ జాడి భోజరావు బాదావత్ రాజకుమార్ పడిదెలా మహేందర్ మందపల్లి సాగర్ కట్కూరి రాఖి నయనారపు కేశవులు దేపాక సాగర్ ఈ కార్యక్రమంలో పలు కంపెనీల హెచ్ఆర్వోలు జాబ్ మేళాకు వచ్చిన యువతి యువకులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు సమర్పించిన అర్జీలపై సత్వరమే స్పందించాలి: జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్08 తెలంగాణ పత్రిక :

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండిప్రజలుఅందచేసినఅర్జీలపై సత్వరమే అధికారులు స్పందించాలని జిల్లాకలెక్టర్ హరిచందన దాసరి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ముకుంద రెడ్డి,కదిరవన్ పలని తో కలసి కలెక్టర్ ప్రజల నుంచిఅర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను అధికారులు పరిశీలించితక్షణమేపరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులనుఆదేశించారు.వికలాంగులు, వయోవృద్ధులు వాట్సాప్ నెంబరు ద్వారా వచ్చే అర్జీలకూ అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను సూచించారు.అదేవిదంగా ప్రజలసమస్యలను తెలుసుకుని,దరఖాస్తుల పై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు సమర్పించారు.సిఎం ప్రజావాణి ద్వారా వచ్చిన



దరఖాస్తుల పురోగతిపై ఆమె సమీక్షించారు,పెండింగ్లో ఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి,త్వరగా పరిష్కరించాలని సూచించారు.అదేవిధంగా జిల్లాలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి,అవర మైతే క్షేత్రస్థాయిలో పర్యటించి,త్వరితగతిన పరిష్కరించి పెండింగ్ లేకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజావాణిలో 136 అర్జీలు అందగా అందులో హౌసింగ్ శాఖ 67, (2బిహెచ్ కె-13, ఇందిరమ్మ ఇండ్లు 54), పెన్షన్స్ 23, రెవెన్యూ 15,



ఇతర శాఖలు 31 ఫిర్యాదులు వచ్చాయనికలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి,సికింద్రాబాద్ ఆర్డిఓ లు సాయిరాం,హైదరాబాద్ ఆర్డీఓ రామకృష్ణ, సిపిఓ డాక్టర్. సురేందర్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ . వెంకటి,హౌసింగ్ పి.డి.అశోక్ చక్రవర్తి,బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ అధికారులు జి.ఆశన్న,కోటాజి, ఇలియాస్ అహ్మద్,జి.ఎం ఇంద్రస్ట్రీస్ పవణ్ కుమార్,వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో దెబ్బతిన్న రోడ్లను, డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయండి

**-ప్రజావాణిలో సిపిఐ నాయకుల డిమాండ్.**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 8:

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మేడ్చల్ జిల్లా పార్టీ పిలుపుమేరకు సోమవారం గాజులరామారం సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్రజా సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏసురత్నం లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ తో మాట్లాడుతూ గత నెల రోజుల నుంచి కురిసిన వర్షాలతో సర్కిల్ పరిధిలో రోడ్లు పాడైపోయాయని అనేక చోట్ల గుంతలు ఏర్పడ్డాయని వాటి వల్ల వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఐ ఆధ్వర్యంలో అందజేసిన వినతి పత్రంలో రోడ్డు సమస్యలు ఉన్న దగ్గర వెంటనే పరిష్కరించాలని కోరారు. డంపింగ్ యార్డ్ దగ్గర చెత్తను బయట ఎక్కడ పడితే అక్కడ





పారవేయడం వల్ల జగద్గిరిగుట్ట పరిసర ప్రాంతాల ప్రజలు దుర్గంధాలు వెదజల్లి రోగాలకు గురవుతున్నారన్నారు. జగద్గిరిగుట్టలో రోడ్డు విస్తరణ చేపట్టి లాభం లేకుండా పోయిందని అన్నారు. రావి నారాయణరెడ్డి నగర్, ద్వారకా నగర్ లో నాలాను నిర్మించి నాలా చుట్టుపక్కల ఉన్న గుంతలను పూడ్చడం మర్చిపోవడం వల్ల ప్రజల రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అక్రమంగా జి ప్లస్ 5,6,7 అంతస్తులను కడుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు మున్సిపల్ అధికారులు కళ్ళు మూసుకొని కూర్చుంటున్నారు తప్పించి వాటిపైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, దీనివల్ల డ్రైనేజ్ సమస్య ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని, వెంటనే అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టి బిల్డింగ్ లను సీజ్ చేయాలని మున్సిపల్ అధికారులు ఒక స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కోరారు. ఈ సమస్యల పై మున్సిపల్ అధికారులు స్పందించి పరిష్కరించకపోతే వచ్చే వారం సిపిఐ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, శాఖా కార్యదర్శులు సదానంద్, సాయిలు, వీరస్వామి, సహదేవరెడ్డి, కే వెంకటేష్, మండల నాయకులు దుర్గయ్య, యాదయ్య, ఇమామ్,ప్రభాకర్, శ్రీనివాస్ చారి,జంబు, ఆశప్ప, రాజకుమార్,యాదగిరి పూర్ణచందర్ లు పాల్గొన్నారు.

# కౌసల్య ఎన్ క్లేవ్ వెంచర్ పైన కలెక్టర్ కి ఫిర్యాదు

బిక్నూర్ , సెప్టెంబర్ 8 ( తెలంగాణ పత్రిక )

బిక్కనూర్ పట్టణ పరిధిలో ఎల్లమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసినటువంటి కౌసల్య ఎన్ క్లేవ్ చట్టానికి లోబడి చేయలేదని సరియైన నియమ నిబంధనలు పాటించచలేదని భిక్కనూర్ కు చెందినటువంటి ఆర్.టి.ఐ జిల్లా ప్రతినిధి గంగల రవీందర్ ఫిర్యాదు చేయడం జరిగింది. గంగల రవీందర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ అనుమతి లేకుండా రేకుల షెడ్డు నిర్మించి ఫెన్సింగ్ వేసి తమ వ్యక్తిగత అవసరాల కోసం వాడుకుంటున్నారని అట్టి వెంచర్లో గ్రామపంచాయతీ కి కేటాయించబడిన స్థలం కబ్జా కు గురైందని పూర్తిగా నియమ నిబంధనలను తుంగలో తొక్కి చట్ట విరుద్ధంగా చలామణి అవుతున్న ఈ వెంచర్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులతో వెంటనే దర్యాప్తు చేయించాలని తెలియజేశారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఘనంగా "మిలాద్ ఉన్ నబి" వేడుకలు

వాంకిడి , సెప్టెంబర్ 8 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలో మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లిం సోదరులు "మిలాద్ ఉన్ నబి" పండుగను సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాజీ జడ్పీటిసి అజయ్ కుమార్ హాజరై మైనార్టీ సంఘం అధ్యక్షుడు షేక్ హమీద్ తో కలిసి ర్యాలీని ప్రారంభించారు. మసీదు నుంచి పలు వీధుల్లో ముస్లిం సోదరులు భారీ ఊరేగింపు నిర్వహించారు. స్థానిక మసీదులో మత గురువు (మౌలాలి) మరియు మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువు మాట్లాడుతూ... అజ్ఞానంతో, అరకొర జ్ఞానంతో ఊగిసలాడుతున్న నేటి ఆధునిక తరానికి జ్ఞాన సన్మార్గం చూపిన యోధుడు ఈ లోకం వీడి దాదాపు 1450 ఏళ్లకు పైగా ఆ మహనీయుడు



చెప్పినవి నేటి తరం ఆచరించ గలిగితే ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని,నేటి ఆధునిక పరిస్థితుల్లో మహమ్మద్ ప్రవక్త బోధనలు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు.

మాజీ జడ్పీటిసి అజయ్ కుమార్ మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త సర్వ మానవాళి శాంతితో ఉండాలని సందేశం ఇచ్చారని గుర్తు చేశారు.ప్రతి ముస్లిం సోదరులు కూడా మహ్మద్ ప్రవక్త చూపిన బాటలోనే నడవాలని సూచించారు. అనంతరం



మసీదు వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు హమీద్, శమీమ్ ,వహీద్ , షఫీక్, గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొని మత సామరస్యాన్ని చాటారు. ర్యాలీలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వాంకిడి ఎస్సై దుర్గం మహేందర్ పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందాలి : జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

-విద్యా తో పాటు క్రీడా రంగాల్లో రాణించేలా ప్రత్యేక తర్ఫీదు అందించాలి....

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్08 తెలంగాణ పత్రిక :

విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఉపాధ్యాయులకు సూచించారు.సోమవారం నాంపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని విద్యార్థు లకు నాణ్యమైన విద్యాబోధన అందాలని సూచించారు. పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు అందించాలని,డిజిటల్ విద్యాబోధన కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అదేవిదంగా 10వ తరగతి విద్యార్థులకు గ్రేడింగ్ ద్వారా విద్యాబోధన



అందించినూరు శాతంఉత్తీర్ణత ఉండేలా చూడాలని అన్నారు.విద్యార్థులకు విద్యతో పాటు వివిధ క్రీడల్లోరాణించేలా ప్రత్యేక తర్ఫీదు అందించాలని సూచించారు.తదుపరితరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు అందుతున్నవిద్యా బోధన తీరునుపరిశీలించి ఎఫ్.ఆర్.ఎస్ తీరుపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల స్టైంత్, అందిస్తున్న మెనూ విధానం అలాగే గత సంవత్సరం ఉత్తీర్ణత



శాతం తదితర అంశాలపై ఉపాధ్యాయులు కలెక్టర్ కువివరించారు.తదుపరిపాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి ఎప్పటి కప్పుడు పరిశు భ్రంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈవో రోహిణి,డిప్యూటీ డీఈఓ వెంకటేశ్వర్లు, హెచ్.ఎం హాబీబా,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

## అక్కన్నపేట మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ గారి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది

అక్కన్నపేట మండల్. తెలంగాణ పత్రిక.08

అక్కనపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేస్తుందని తెలిపారు రైతులకు ముఖ్యంగా యూరియా డిఎపి లాంటి ప్రధానమైన ఎరువులను సరఫరా చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వాన్ని కావలసిన ఎరువులను తెలంగాణకి ఇవ్వకపోవడం వలన యూరియా కొరత ఏర్పడిందని తెలిపారు మా ప్రభుత్వం ఏర్పడిన నుండి 22 వేల కోట్ల రుణమాఫీ 12 వేల రైతు భరోసా పంట బీమా క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇచ్చిన ఘనత మా కాంగ్రెస్ పార్టీది అని తెలిపారు రాష్ట్రానికి 11 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కావాల్సి ఉండగా కేవలం 5, లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే ఇచ్చారు 50% యూరియా కూడా కేంద్రం సరఫరా చేయలేకపోయింది మన రాష్ట్రంలో ఉన్న రామగుండం ఎరువుల కర్మాగారం ఉత్పత్తిని నాలుగు నెలల పాటు నిలిపివేసింది దీనివలన రాష్ట్రంలో రైతులకు యూరియా కోరుత పూర్త ఏర్పడిందని తెలిపారు గుజరాత్ రాష్ట్రంలో మాత్రమే యూరియా ఎగుమతులు అవుతున్నాయని తెలిపారు నానో ఏరియా బలవంతంగా రైతులకు మళ్లించాలని



ప్రయత్నం జరుగుతుంది అందుకే కృత్రిమంగా యూరియా కొరాతా కేంద్రం ప్రభుత్వం సృష్టించింది నానో యూరియా మీద రైతులకు నమ్మకం లేదు అందుకే ఎవ్వరు నానో యూరియా కొనడం లేదు ఈ నేపథ్యంలో యూరియా సరఫరా కేంద్రం కావాలని తగ్గిస్తుంది మోడీ గారి సొంత రాష్ట్రమైన గుజరాత్కు ఎక్కువ లాభాలు తెచ్చే పెట్టేందుకు తెలంగాణ రైతులను కేంద్రం బలి బలిచేస్తుంది పంటలు ఎండిపోక ముందే కేంద్ర ప్రభుత్వం రైతులకు యురియా సరఫరా చేయాలని తెలిపారు లేకపోతే రైతులు చేతిలో కేంద్ర ప్రభుత్వం చావు దెబ్బ తింటుందని అన్నారు కేంద్ర బీజేపీ ప్రభుత్వం తమ రాజకీయ కక్ష కోసం తెలంగాణ రైతుల మీద కక్ష కట్టి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వా మీద మంత్రుల మీద కోపం



ఉంటే తీర్చుకోండి అంతేకానీ అన్నం పెట్ట రైతులకు ఇబ్బందులు పెట్టొద్దు అని అన్నారు అని ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు ముత్యాల సంజీవరెడ్డి బద్దం రాజిరెడ్డి మేక తిరుపతి సొసైటీ డైరెక్టర్లు బుర్ర ప్రభాకర్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరెంతోతు రవి బైక్ న్ శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాంద్రాల దాము చింతల బాలరాజ్ బెజ్జంకి సారయ్య సుజాత సుకుర్తి బాలరాజ్ సంపత్ సారయ్య బొమ్మ కనకయ్య దాము అక్బర్ బాషా ధరవత్ తిరుపతి నాయక్ సంపత్ రెడ్డిపంగ రాకేష్ రాంబాబు నాయక్ భాస్కర్ నాయక్ చింతల మల్లారెడ్డి రాజిరెడ్డి అశోక్ బందరం శ్రీనివాస్ సోమిరెడ్డి చుక్కం గణేష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

# అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించి

-దరఖాస్తులు తీసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

-154 దరఖాస్తుల రాక

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 08

ప్రజావాణిలో ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 154 వచ్చాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 49, డీఆర్డీఓకు 32, గృహ నిర్మాణ శాఖకు 14, జిల్లా విద్యాధికారి



కార్యాలయం 13, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 11, ఉపాధి కల్పన శాఖకు 7, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి ఐదు, ఎస్డీసీ, డీసీఎస్ఓ కు మూడు చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, ఎస్పీ ఆఫీస్, ఈఓ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రెండు చొప్పున, ఎస్సీ కార్పొరేషన్, ఏడీ ఎస్ఎల్ఆర్, జిల్లా వ్యవసాయ అధికారి, ఏడీ



మైన్స్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, జిల్లా వైద్యాధికారి, నీటి పారుదల శాఖ అధికారి, ఈఈ పీఆర్, డీఐఈఓ, ఎల్డీఎం, మార్కెటింగ్ శాఖకు ఒకటి చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మండల బీఆర్ఎస్ నాయకులు



తంగళ్ళపల్లి సెప్టెంబర్ 08(తెలంగాణ పత్రిక)

తంగళ్లపల్లి మండలం వేణుగోపాల్ పూర్ మాజీ సర్పంచ్ పీసు మల్లా రెడ్డి కుమారుడు సిరిసిల్ల సింగిల్ విండో ఉద్యోగి పీసు వెంకటరమణారెడ్డి ఆకస్మికంగా మృతి చెందినందున వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఉద్యోగి సర్వీసులో మరణించినందున మృతుని కుటుంబాన్ని ఆదుకొనే విధంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షుడు కొండూరు రవీందర్ రావుకి,జిల్లా సహకార శాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లి కుటుంబాన్ని ఆదుకునే విధంగా ప్రయత్నిస్తామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల సింగిల్ విండో వైస్ చేర్మెన్ ఎగుమామిడి వెంకట రమణా రెడ్డి,మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్,సీనియర్ నాయకులు పడిగల రాజు,దోర్నాల జయరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ం

## ఎస్సీ వర్గీకరణ జీవో 99 చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

-జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 8



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ జీవో 99 చట్టాన్ని రద్దు చెయ్యాలి. ఎస్సీ మాల ఉద్యోగస్తులకు విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో16 వ సంఖ్యను 22 కు పెంచే సరికి మాల సమాజానికి తీవ్ర అన్యాయం జరుగుతుంది. కనుక జీవో 99 చట్టాన్ని రద్దు చేయాలని డిమాండు చేస్తూ నేడు ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడి ఉన్నందున ఈ రోజు పోలీసులు తెల్లవారుజామున నుండి ముందస్తు అక్రమ అరెస్టులు చెయ్యడం జరిగిందంటూ తెలంగణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారం లోకి తెస్తే మాలలకు తీవ్ర అన్యాయం జరిగింది ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలకు న్యాయం చేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ప్రభుత్వాన్ని కోరారు.

## నూతన ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్ స్తంభాలు పునరుద్ధరణ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 8



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని మల్లారెడ్డిపేటలో గత కొద్ది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు ఎగువ మానేరు పారడంతో మల్లారెడ్డిపేట లోని వాగుకు ఆనుకొని ఉన్న విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మాలు కూలిపోవడ0, కొన్ని కొట్టుకపోవడం జరగడంతో రైతులు పంట పొలాలు ఎండిపోతున్నాయని, పొలాలకునీళ్లు పారించడానికి జనరేటర్లు పెట్టి బోర్లు బావుల నుండి మోటర్లు నడిపిస్తున్నామని దాని వలన మాకు చాలా డబ్బులు ఖర్చు అవుతున్నాయని, సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు కు రైతులు తెలపగా వెంటనే స్పందించిన సెస్ డైరెక్టర్ సోమవారం రోజున నూతన ట్రాన్స్ఫార్మర్లను విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించారు ఈ కార్యక్రమంలో సెస్ ఏఈ ఆనంద్ కుమార్ మల్లారెడ్డిపేట రైతులు పాల్గొన్నారు.

## టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 08, తెలంగాణ పత్రిక :



మండలం లోని గుల్లకోట గ్రామంలో సోమవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. ఈ వైద్య శిభిరం లో 130 మందికి స్క్రీనింగ్ చేశామని అందులోనుండి 50 మందిని లక్షెట్టిపేట సివిల్ ఆసుపత్రికి 102 వాహనాల్లో తీసుకెళ్ళి ఎక్స్ రే, మరో 40 మందికి తెమడ పరీక్షలు అలాగే 40 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించి వారికి మందులను అందజేశామన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం మంచిర్యాల జిల్లాలో జిల్లా వ్యాప్తంగా ఒక షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం క్షయ వ్యాధిపై ప్రజలకు ఉన్న అపోహాలపై ఈ వైద్య శిభిరం లో అవగాహన కల్పించినట్లు డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో టీబీ సూపర్ వైజర్ సురేష్ ,వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్ వైజర్ మార్త , ఎంఎల్ హెచ్ పి నవ్య , హెల్త్ అసిస్టెంట్లు వేణు , గఫూర్, ఇసాక్ అహ్మద్ , ఏఎన్ఎం ఇందు ప్రియ మరియు ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## సీతారాంపురం గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక



దేవరుప్పుల, సెప్టెంబర్ 8 (తెలంగాణ పత్రిక):



మండలంలోని సీతారాంపురం గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక సోమవారం ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులు గా పైండ్ల వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులుగా ఆవుల యాకన్న, కాముని సిద్దయ్య, నల్లగొండ సమ్మయ్య, అనంతుల శివకుమార్, అంబటి సతీష్, సలహాదారులు గా భాషిపాక సుధాకర్, పుప్పాల సోమేశ్వర్,

## హుస్నాబాద్ పట్టణంలో మన గ్రోమోర్ ఎరువుల కేంద్రానికి దాదాపు 600 బస్తాల యూరియా రావడం జరి



హుస్నాబాద్ తెలంగాణ పత్రిక.08

అర్ధరాత్రి నుండి లైన్ లో నిలబడి తీవ్రమైన ఎండ కొడుతున్న నీళ్లు అన్నం లేక కొంతమంది మహిళలు సొమ్మసిల్లి పడిపోవడం జరిగింది. బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన నిర్లక్ష్యానికి రైతులు నడి బజార్లో పడి ఈ రకమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. తీవ్రమైన ఎండలో లైన్లో ఉన్న రైతులను ఈరోజు బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో త్రాగునీరు అందించి ఇబ్బందులు పడకుండా మా వంతు కృషి చేయడం జరిగింది. ఇకముందు ఇంకా 20 రోజులు ఇదే రకమైన ఇబ్బందులు ఉన్న మా బీఎస్పీ పార్టీ పక్షాన నీరు మజ్జిగ ప్యాకెట్లు ఇప్పించేందుకు, వారిని కష్టాలలో ఆదుకునేందుకు మా పార్టీ ఎప్పుడు ముందుంటుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, నాయకులు వెలుపల రాజు, ఎలగందుల శంకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్‌ను అంగీకరించాల్సిందే.. ఈసీకి సుప్రీంకోర్టు కీలక ఆదేశం

-మొదటిపేజీ తరువాయి : ఎన్నికల జాబితాలో ఓటరుగా నమోదుకావడానికి 12వ నిర్దేశిత డాక్యుమెంట్‌గా ఆధార్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టంచేసింది. సుప్రీంకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆధార్‌ను గుర్తించేందుకు ఈసీ అధికారులు నిరాకరిస్తున్నారంటూ ఫిర్యాదులు రావడంపై అత్యున్నత న్యాయస్థానం తాజా ఆదేశాలిచ్చింది. ఆధార్‌ను విలువైన ఐడెంటిటీ ప్రూఫ్‌గా పరిగణించాలని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే ఆధార్ ప్రామాణికత, వాస్తవికతను పరీక్షించే అధికారం అధికారులకే అప్పగిస్తున్నామని తెలిపింది. ఫీల్డ్ ఆఫీసర్లకు ఈ మేరకు వెంటనే ఆదేశాలివ్వాలని న్యాయమూర్తులు సూర్య కాంత్, జోయ్‌మాల్యా బాగ్చితో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. పౌరసత్వం, వయస్సు నిర్ధారణ వంటి విషయాలలో ఆధార్‌ను కచ్చితమైన లేదా ఏకైక ఆధారంగా పరిగణించలేమని కూడా ధర్మాసనం పేర్కొంది. బిహార్ ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా ఆర్జేడీ తరఫున హాజరైన సీనియర్ అడ్వకేట్ కపిల్ సిబల్ తన వాదనలు వినిపించారు. ఆధార్‌ను ఉద్దేశపూర్వకంగానే ఈసీఐ మినహాయిస్తోందన్నారు. 11 నోటిఫైడ్ డాక్యుమెంట్లను మినహా వేటినీ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు అంగీకరించడం లేదని చెప్పారు. ఆధార్ వంటి యూనివర్సల్ డాక్యుమెంట్‌ను నిరాకరిస్తే ఇంక్లూజివ్ ఎక్సర్‌సైజ్ అనే మాటకు అర్థం ఏముంటుందని ప్రశ్నించారు. దీనిపై బెంచ్ స్పందిస్తూ, కేవలం 'ఆధార్' ఆధారంగానే ఓటర్ స్టాటస్‌ను నిర్ధారించాలని పిటిషన్ల అభిప్రాయమా అని ప్రశ్నించారు. దీనికి సిబల్ సమాధానమిస్తూ, తాను 2025 ఎన్నికల జాబితాలో ఉన్నానని, ఇంక ప్రూవ్ చేసుకోవడం అనే ప్రశ్న ఎలా తలెత్తుందని అన్నారు. బీఎల్ఓలు తన పౌరసత్వాన్ని నిర్ధారించలేరని పేర్కొన్నారు. కోర్టులో కమిషన్ చెబుతున్న దానికి, గ్రౌండ్ లెవెల్లో అధికారులకు ఇస్తున్న ఆదేశాలకు మధ్య గ్యాప్ కనిపిస్తోందని బెంచ్ అభిప్రాయపడింది. తాము ఆదేశాలిచ్చినప్పటికీ ఆధార్ అక్కరలేకుండా 11 డాక్యుమెంట్లనే ఎందుకు కాపీలో ప్రస్తావిస్తున్నారని నిలదీసింది. దానికి ఈసీఐ తరపు న్యాయవాది రాకేష్ ద్వివేదీ సమాధానమిస్తూ, ఎక్కడైనా పొరపాటు జరిగిందేమో చూస్తానని, ఆధార్ అంగీకరించాలనే కోర్టు ఇచ్చిన గత ఆదేశాలను కమిషన్ పబ్లిష్ చేసిందని చెప్పారు.

## బిసి రిజర్వేషన్లపై ముందే చెప్పాం

-మొదటిపేజీ తరువాయి :

కాంగ్రెస్ కు చిత్త శుద్ధి లేకుండా తమపై నిందలు వేస్తున్నారని రాంచందర్ ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్లకు భాజపా వ్యతిరేకమని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరుతో ద్రోహం చేసిందని ఆరోపించారు. తెలంగాణ బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుందని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించకుండా కామారెడ్డి గడ్డ మీద మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదన్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల రాష్ట్రానికి రావాల్సిన రూ.3వేల కోట్లు- ఆగిపోయాయని చెప్పారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు రాజ్‌నాథ్ సింగ్ వస్తున్నారని, అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు.

# మున్నూరు కాపుల సంఖ్య బలం తెలియడం కోసమే సభ్యత్వ నమోదు

**-రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్ పటేల్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 08



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం ఆదేశాల మేరకు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్ పటేల్ ఆధ్వర్యంలో సోమవారం రోజున మున్నూరు కాపు కుల బాంధవులు "సభ్యత్వం నమోదు చేసుకున్నారు అనంతరం సురేష్ పటేల్ మాట్లాడుతూ ఈ సభ్యత్వం నమోదు చేసుకోవడం ద్వారా మున్నూరు కాపు కుల బాంధవుల సంఖ్య బలం తెలియడం తోపాటు మనకు వచ్చే హక్కుల కోసం ప్రభుత్వంపై పోరాటం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గంభీరావుపేట పట్టణ ఉమ్మడి మున్నూరు కాపు సంఘాల అధ్యక్షులు మేకార్తి మల్లేశం పటేల్,ఆదర్శ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సిరపురం రవి పటేల్, చత్రపతి శివాజీ సంఘం అధ్యక్షులు జిల్లెల్ల పర్శరాములు పటేల్, ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ పటేల్,సభ్యులు చిట్టంపల్లి నాంపల్లి పటేల్, పల్లె బాలయ్య పటేల్, సిరిపురం అంజయ్య పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు ఉత్తమ విలువలతో కూడిన విద్య బోధన చెయ్యాలి







**-మండల విద్యాధికారిణి శోభారాణి..**

**-మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానం..**

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 8 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులకు, స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో అవార్డుల ప్రధానోత్సవం జరిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శ్రీధర్, ఎంఈఓ శోభారాణి హాజరయ్యారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎంపీడీవో శ్రీధర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి అనేది జీవితంలో గొప్పదని, తల్లి,తండ్రి తర్వాత ప్రతి విద్యార్థిని తీర్చిదిద్దే గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, ఉపాధ్యాయ వృత్తిని చేపట్టడం మీ అందరి అదృష్టం అన్నారు. అనంతరం విద్యాధికారిణి శోభారాణి మాట్లాడుతూ... ప్రతి తరగతి గదిలో ఉత్తమ విలువలతో కూడిన విద్యా బోధన జరగాలని, తల్లి, తండ్రి, అక్క, చెల్లి, గురువు అనే మానవత విలువలతో బాధ్యతతో ప్రతి విద్యార్థి మెదిలే విధంగా విద్యార్థులను ఉత్తములుగా, విద్యతోపాటు, ఉత్తమ విలువలు నేర్పాలన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులు తమ అనుభవాలను పంచుకున్నారు. కొందరు ఉపాధ్యాయులు పాడిన పాటలు అందర్నీ అలరించాయి. అనంతరం మండల పరిధిలోని స్కూల్ అసిస్టెంట్, ఎస్జిటి, పండిట్, సిఆర్టి విభాగాలలో కలిపి 23 ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక చేసి, ఎంపీడీవో శ్రీధర్, ఎంఈఓ శోభారాణి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు కలిసి ఉత్తమ ఉపాధ్యాయులకు మోమెంటోను, ప్రశంస పత్రం అందజేస్తూ,శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ మండల స్థాయి పాఠశాలల హెడ్మాస్టర్లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయుల తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర మార్కెట్‌యార్డులో బతుకమ్మ ఘాటు పరిశీలించిన ఎంపీడీఓ

గంగాధర, సెప్టెంబర్ 08 (తెలంగాణ పత్రిక) :



గంగాధర మార్కెట్ యార్డులో నిర్మాణంలో ఉన్న బతుకమ్మ ఘాటును సోమవారం ఎంపీడీవో దమ్మని రాము సందర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడిన ఆయన, పనులను తక్షణం పూర్తి చేసి ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. పూర్తి చేసిన తర్వాత ఈ ఘాటు బతుకమ్మ పండుగ సమయంలో మహిళలకు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు అనువైన సుందరమైన కేంద్రంగా మారుతుందని తెలిపారు. ఈ సందర్శనలో మండల పంచాయతీ అధికారి గౌరి రమేష్, హౌసింగ్ ఏఈ యశ్వంత్, పంచాయతీ కార్యదర్శులు జిల్లెల్ల లచ్చయ్య, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

**-మెట్పల్లి రూరల్**

(తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 8



మెట్ పల్లి మాజీ జడ్పీటీసీ కాటిపెల్లి రాధ శ్రీనివాస్ దంపతుల కుమారుడు శ్రీకర్ రెడ్డి (28) గత 13 రోజుల క్రితం ఎస్సారెస్పి కాలువలో వినాయక విగ్రహం తీసుకోని వస్తుండగా ట్రాక్టర్ అదుపు తప్పి గల్లంతు కాగా, తాటిపెల్లి గ్రామ శివారులోని ఎస్సారెస్పి కాలువలో మృత దేహం లభ్యం అయ్యింది. గత కొన్ని రోజుల తరబడి పోలీసులు, మత్స్యకారులు అధికారులు ఆయన ఆచూకీ కోసం గాలించారు.

# సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం అమలు చేయాలి





**-వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ భరోసా కింద 12 వేలు ఇవ్వాలి**

**-రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 8:

సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని అమలు చేయాలని బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ బి కె యం యు రాష్ట్ర సమితి పిలుపుమేరకు కలెక్టర్ ముందు నిరసన ధర్నా చేసి అదనపు కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తోందని, బడ్జెట్లో కేటాయింపులు పెంచాలని, ఉపాధి హామీ కూలీలకు 700 రూపాయలు వేతనం ఇవ్వాలని, 200 రోజులు పని కల్పించాలని, కూలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కూలీలకు 5 వేల పెన్షన్ ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ భరోసా పథకం కింద 12 వేల రూపాయలు ఇస్తానని చెప్పి ఇంత వరకు ఇవ్వలేదని, సామజిక పెన్షన్ 4వేలు వికలాంగుల పెన్షన్ 6 వేలు ఇస్తానని చెప్పిన ఇంత వరకు అమలు కావడం లేదని, ఇందిరమ్మ ఇండ్లలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన పేదలందరికి



ఇవ్వాలని, ఎన్నికల హామీలను అమలు చేయాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్, నాయకులు గంటె రాజేశం,విలసాగరం అంజయ్య, కూన రవి, చందు, ఐలయ్య, రాజేందర్, లచ్చవ్వ, కనుకవ్వ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ములుగు జిల్లా కేంద్రంలో చలో కలెక్టరేట్ ముట్టడిలో, దద్దరిల్లిన ములుగు కలెక్టరేట్







ములుగు,తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 8,(జిల్లా బ్యూరో)

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వికలాంగులహక్కుల పోరాట సమితి ఆరోగ్య శ్రీ సాధించిన పోరాట సృష్టికర్త,భారత దేశ పీడిత వర్గాల దిక్సూచి. మహాజన సోషలిస్టు రాజ్యాధికార పోరాటాల వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగన్న,ఆదేశాల మేరకు వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి, ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ ముట్టడిలో ఎమ్మార్పీఎస్,విహెచ్పిఎస్, ములుగు జిల్లా ఇన్చార్జ్ చాతాల్ల రమేష్ మాదిగ నేతృత్వంలో జరిగిన చలో కలెక్టరేట్ ముట్టడిలో ముట్టడిని,ఉద్దేశించి చాతాల్ల రమేష్ మాదిగ,మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు వికలాంగులకు 6000 వృద్ధులకు 4000 వితంతువులకు 4000 చేనేత కార్మికులకు 4000 కల్లుగీత కార్మికులకు 4000 రూపాయలు ఒంటరి మహిళలకు 4000 రూపాయలు, కండరాల క్షీణత రక్తహీనత వ్యాధిగ్రస్తులకు 15000 రూపాయలు, ఇస్తామని ప్రతి నెల చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి బహిరంగ సభలో వాగ్దానం చేసి గద్దెనెక్కి 21 నెలలు గడుస్తున్నా,ఆ దిశగా ఆలోచన చేయని పక్షంలో భారత దేశ మహాజన సోషలిస్టు రాజ్యాధికార పోరాటాల వ్యవస్థాపక అధ్యక్షులు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగన్న ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లను వికలాంగుల హక్కుల పోరాట సమితి చేయూత పెన్షన్ దారులు, హక్కుల పోరాట సమితి నేతృత్వంలో ముట్టడించాలని ఆదేశాల మేరకు వేలాదిమంది వికలాంగులు చేయూత పెన్షన్దారుల హక్కుల పోరా సమితి ప్రజలతో విజయవంతం కావడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్దారులకు అందరికీ ఏ వాగ్దానం చేసిందో ఆ వాగ్దానం నిలబెట్టకపోతే ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బొంద పెడతామని హెచ్చరించారు, అదే క్రమంలో ప్రతి ప్రభుత్వ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకుంటున్నటువంటి ప్రభుత్వం వికలాంగులకు, వృద్ధులకు వితంతువులకు, చేయూత పెన్షన్ దారులకు 21 నెలలుగా మోసం చేయడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు, జరుగుతున్నటువంటి మానవీయ ఉద్యమంలో మందకృష్ణ మాదిగ, పోరాటాలకు మద్దతుగా సమాజం అండగా ఉండాలని ప్రజలకు,ప్రజాస్వామ్యవాదులకుమేధావులకు,పిలుపునిచ్చారు ఉధృతలో చలో కలెక్టరేట్ కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద విపరీతమైన ఉద్రిక్తమైన తోపులాటలో,స్పృహ తప్పి పడిపోయిన మహాజన సోషలిస్టు రాజ్యాధికార పోరాటాల వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగన్న ఉద్యమ పోరాటాల కార్యకర్త. మాదిగ దండోరా జాతీయ నేత నెమలి నర్సయ్యమాదిగ, పాల్గొన్న ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ రాష్ట్ర జిల్లా నేతలతో పాటు రెండు వేల మంది చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి. ప్రజలు పాల్గొనినారు, రేపటినుండి రాష్ట్ర ప్రభుత్వంపై జరుగుతున్నటువంటి వికలాంగుల హక్కుల పోరాట సమితి చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి కార్యాచరణను మందకృష్ణ మాదిగ, ప్రకటించిన విధంగా కార్యా చనల్లో భాగస్వాములు కావాలని ప్రజలకు, ప్రజాస్వామ్య వాదులకు మేధావులకు పిలుపునిచ్చారు, చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు మంచోదు చంద్రమౌళి,మహాజన్ ములుగు జిల్లా కో ఇంచార్జ తడుగుల విజయమాదిగ, దండోరా జాతీయ నేత దళిత రత్న నెమలి నర్సయ్యమాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు వెలుకుర్తి మోహన్ రావు, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రమేష్, వికలాంగుల కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు దూడపాక రాజుమాదిగ,జిల్లా నాయకులు కొండి రమేష్ మహాజన్ మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లాఅధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు, మరాటి రవీందర్ మాదిగ, జిల్లా ప్రచార కార్యదర్శి కడప శ్యామ్. చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ శివక్క రామన్నగూడ గీతక్క, డాక్టర్ సీనన్న, మహాజన్, మాదిగ, రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు పుల్లూరి కరుణాకర్ మాదిగ,జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రశాంత్ మాదిగ, మండల అధ్యక్షుడు, కోతి కార్తీక్ మాదిగ ,ఏంపెల్లి జాషువా మాదిగ,ఎనగందుల మొగిలి మాదిగ,చిట్యాల నరేష్ మాదిగ తిప్పనపల్లి నరేష్ మాదిగ,గోసంగి దుర్గారావు మాదిగ,తదితరులు పాల్గొనినారు,

# తరగతి గదుల్లో టీచర్ల పాత్ర కీలకం







**-టీచర్స్ డే సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన గురుపూజోత్సవం**

**-పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 8 ( తెలంగాణ పత్రిక )

తరగతి గదుల్లో టీచర్ల పాత్ర కీలకమని ఒక టీచర్ ఒక విద్యార్థి జీవితాన్ని పూర్తిగా మార్చే సామర్థ్యం ఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టీచర్స్ డే సందర్భంగా నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షపాల్గొన్నారు. స్వాగతం నృత్యం అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మన జిల్లాలో మిగిలి ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు 6 నెలలో పూర్తి చేస్తామని అన్నారు. మన జిల్లాలో అవసరమైన మేర ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, విద్యార్థులకు మెరుగైన బోధన అందించడంలో కీలకపాత్ర పోషించాలని కలెక్టర్ కోరారు. తరగతి గదులలో డిజిటల్ క్లాస్ రూమ్ అదనపు సౌకర్యం మాత్రమేనని, టీచర్లు మాత్రమే కేంద్రంగా తరగతి గదులు ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన గతంతో పోలిస్తే చాలా మెరుగైందని అన్నారు. పిల్లలు చదవడం, రాయడం అనర్గళంగా మాట్లాడటం నేర్పించడంలో కొంత వెనుకబడి ఉన్నామని అన్నారు. ఉపాధ్యాయులంతా కలిసి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా పద్ధతులను ఇంప్రూవ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రతి ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ కనీసం 80 శాతం విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని కలెక్టర్ ఉపాధ్యాయులను కోరారు.పిల్లలపై ఉపాధ్యాయులు చూపించే ప్రభావం జీవిత కాలం గుర్తుంటుందని అన్నారు. సమాజంలో చాలామంది జీవితాల్లో వెలుగు నింపే అవకాశం ఉపాధ్యాయులకు లభించిందని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 48 మంది టీచర్లకు ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జడ్పీ సీఈవో నరేందర్, పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా వాసి, కాళోజి సాహిత్య అవార్డు కు ఎంపికైన ప్రముఖ కవియిత్రి, కార్టూనిస్ట్, కథకురాలు నెల్లుట్ల రమాదేవి కి శుభాకాంక్షలు తెలిపిన BRS రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఈ సందర్భంగా వారితో ఉన్న అనుబంధాన్ని వారు గుర్తు చేసుకుంటూ పత్రికా ప్రకటన విడుదల చేయడం జరిగింది. నెల్లుట్ల రమాదేవి రచించిన మనసు భాష, రమణీయం, మనసు మనసుకూ మధ్య, చినుకులు, తల్లి వేరు, రమాయణం వంటి కవితలు, కథలు వారి రచనా శక్తికి, సాహిత్య నైపుణ్యానికి నిదర్శనం. రమాదేవి నాకు మంచి కవియిత్రి గానే పరిచయం కాదు, బిట్స్ పిలానీ లో నా బ్యాచ్ మేట్, బెంగుళూరు లో ఉద్యగం చేస్తున్నప్పుడు ఏళ్ల పాటు నా రూమ్ మేట్ అయిన నా మిత్రుడు ధ్రువతేజ్ వాళ్ళ అమ్మ కూడా, అందులోనూ మా వరంగల్ స్టేషన్ ఘనపూర్ నివాసి కావడం మరింత సంతోషంగా ఉంది. ఒకవైపు బ్యాంకు మేనేజర్ గా పని చేస్తూ, మరోవైపు భర్తను కోల్పోయినా ఏ మాత్రం మనోనిబ్బరం కోల్పోకుండా తన ఇద్దరి పిల్లలను పెంచి జీవితంలో వారు సక్సెస్ అయ్యేలా తీర్చిదిద్ది, ఇటు వృత్తి ధర్మాన్ని, అటు కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే తన అభిరుచి కోసం సమయాన్ని కేటాయిస్తూ, ఎన్నో అద్భుతమైన రచనలు చేయడం ఎంతో స్ఫూర్తిదాయకం. నా మిత్రుడు ధ్రువ తేజ్ ఇంటర్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించి, బిట్స్ పిలానీలో ఇంజనీరింగ్ చేసి, ప్రస్తుతం సాఫ్ట్వేర్ నిపుణుడిగా అమెరికా లో స్థిరపడ్డాడు. ధృవ్ తమ్ముడు నయన్ దీప్ హుజురాబాద్ కిట్స్ లో చదువుకొని అమెరికాలో ఒక స్టార్ట్ అప్ లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్నాడు. కాళోజి జయంతి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి చేతుల మీదగా ఈ నెల 9న తెలుగు భాష దినోత్సవంలో భాగంగా రమాదేవి ఈ అవార్డు ను అందుకోనుండడం హర్షణీయమని, మన ఉమ్మడి ఓరుగల్లు జిల్లా ప్రజలకు గర్వకారణమని అన్నారు. ప్రతి ఏడాది కాళోజీ జయంతి సందర్భంగా సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అందజేసే కాళోజీ అవార్డును ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కెసిఆర్ ప్రారంభించారని గుర్తు చేశారు ఈ శుభసందర్భంగా నెల్లుట్ల రమాదేవి కి మరోసారి ఓరుగల్లు ప్రజల తరుపున, నా తరుపున హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు.

## కొండా అనసూర్యమ్మ సేవలు మరువలేనివి -బత్తినేని హనుమంతరావు

కోదాడ: సెప్టెంబర్ 08 ( తెలంగాణ పత్రిక )



కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మర గ్రామానికి చెందిన కామ్రేడ్ కొండా అనసూర్యమ్మ , కమ్యూనిస్టు పార్టీ కి చేసిన సేవలు మరువలేనివని కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ లు అన్నారు, అనసూయమ్మ నివాస గృహములో సోమవారం సమస్మరణ సభ నిర్వహించారు ఈ సభకు వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ అనసూయమ్మ కమ్యూనిస్టు పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఆమె మరణం తమ్మర గ్రామ శాఖకు తీరని లోటన్ని నాయకులు గుర్తు చేశారు గ్రామములో వారి కుటుంబం అంతా కమ్యూనిస్టు పార్టీ ఆశయాలకు కట్టుబడి పనిచేసే కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషి చేశారని అన్నారు అనసూయమ్మ కూడా తుది శ్వాస వరకు పార్టీ ఆశయాలు కట్టుబడి జీవించారని గుర్తు చేశా రు ఈ కార్యక్రమంలో సిపిఐ తమ్మర గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ విశ్రాంతి ఉపాధ్యాయులు మాతంగి ప్రభాకర్ రావు సిపిఐ నాయకులు పోతురాజు సత్యనారాయణ, గొట్టిముక్కల కోటి నారాయణ, తమ్మర గ్రామపంచాయతీ మాజీ వార్డు నెంబర్లు బంకా కరుణ, కొండా వెంకటరమణ, సయ్యద్ నాగుల మీరా, నిడిగొండ రామకృష్ణ, కుమారులు కొండా వెంకటేశ్వర్లు, యశోద, కొండా జాలయ్య, కొండా కోటేశ్వరరావు వెంకటరమణ, చిన్నం రవితేజ పాల్గొన్నారు.

## నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి



వెల్గటూర్ సెప్టెంబర్ 08(తెలంగాణ పత్రిక)

వెల్గటూర్ మండలం కప్పారావుపేట గ్రామంలో నూతన సీసీ రోడ్డు పనులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్,కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్, గ్రామ శాఖ మ్యాకల అధ్యక్షుడు పోచయ్య,ధావుల శశి, మూగల జితేందర్, గుండాటి సందీప్ రెడ్డి, గంద్ర శ్రీకాంత్ రావు, ఆలయ ధర్మకర్త గుమ్ముల వెంకటేష్,, రేగుంట నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## యువ ఆపదమిత్ర శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోండి

**-ఆపత్కాలంలో సామాజిక బాధ్యతతో బాధితులకు అండగా నిలబడండి.**

**-ఎం వెంకట్ రాంబాబు**

**-డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్**

**-మై భారత్, మేర యువ భారత్**

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 8:

నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ మరియు మేరా యువ భారత్ వారి ఆధ్వర్యంలో యువ ఆపదమిత్ర కార్యక్రమంలో భాగంగా సామాజిక స్పృహ కల్గిన యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లుగా మేరా యువభారత్ కరీంనగర్ జిల్లా డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం వెంకట్ రాంబాబు ఓ ప్రకటనలో తెలిపారు.సమాజం వరదలు, కరువు, భూకంపాలు, కరోనా వంటి విపత్కర సమయంలో ఆపత్కాలంలో ఉన్నప్పుడు సహాయక చర్యలు చేపట్టడానికి భద్రతా దళాలకు అండగా ఉండటానికి యువతను సుశిక్షితులను చేసే అద్భుతమైన కార్యక్రమం ఇదని వెల్లడించారు.వారం రోజుల పాటు కరీంనగర్లో జరిగే ఈ శిక్షణ శిభిరం అన్ని ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని, ఆపత్కాలంలో ఉపయోగకరంగా ఉండే ఒక ఎమర్జెన్సీ కిట్ తో పాటు, శిక్షణ పొందినట్లు ప్రభుత్వ సర్టిఫికెట్ కూడా ఇస్తుంది.

**దరఖాస్తు చేసుకోవాల్సిన వారి అర్హతలు:-**

1. ప్రభుత్వం జారీచేసిన అడ్రెస్స్ ప్రూఫ్ లో కరీంనగర్ జిల్లా కు చెందిన వారై ఉండాలి.
2. వయస్సు 18 - 40 ఏళ్ల మధ్యలో ఉండాలి.
3. విద్యార్హత కనీసం 7 వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి.
4. మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలి.
5. దరఖాస్తుకు ఈ నెల 20 చివరి తేది.

గ్రామాల్లోని యువత, విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు పెద్దఎత్తున నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.పూర్తి వివరాల కోసం కరీంనగర్ బస్ స్టాండ్ సమీపంలోని మై భారత్ కార్యాలయంలో నెహ్రూ యువకేంద్రం ఫోన్: 0878- 2243604.సంప్రదించగలరు.

## కరాటేతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది ఎస్ఐ సుధీర్ రావు

రాయికల్ సెప్టెంబర్ 08(తెలంగాణ ప్రతిక):



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో కరీంనగర్ పట్టణంలోని రెవెన్యూ భవన్ లో జరిగిన 3వ రాష్ట్ర స్థాయి ఓపెన్ టు ఆల్ స్టైల్స్ కుంగ్ ఫు అండ్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలలో బంగారు పతకాలు సాధించిన పడకంటి జాహ్నవి, యశోద సాహిత్య, కనుక అశ్విత్నంద, ఇంద్రాల చైత్రిక, ఉట్నూరి జాహ్నవి, గోసికొండ విష్ణుప్రియ, చిలివేరి సమన్వి, చిలివేరి విహాన్, రాజారపు శివాని, రాజారపు నిత్యశ్రీ, బండపెల్లి మానిరుథ్, బొమ్మకంటి రుగ్వేద్, స్థంభం పావని, బూర్గుల శ్రీకృతి, పటేల్ మిశ్రీ, కడకుంట్ల సాత్విక్, కనుక వికాన్షి, పెరుమ0డ్ల విశ్వర్షి, పెరుమండ్ల విహారిలకు ఎస్ఐ సుధీర్ రావు పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరాటేతో శారీరక దృడత్వంతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## జన్నారంలో హిందూ వాహిని నూతన కమిటీ ఎన్నిక



జన్నారం భోజనపు సురేందర్ సెప్టెంబర్ 8(తెలంగాణ పత్రిక )

జన్నారంలో హిందూ వాహిని నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మంచిర్యాల జిల్లా సంయోజక్ గణేష్, సహ సంయోజక్ శ్రీధర్ తెలిపారు. 1.మండల సంయోజక్ చెరుకు ప్రణయ్ కుమార్ 2.మండల సహ సంయోజక్ రంగు రాకేష్ గౌడ్,కస్తులపురి నరేష్ 3.మండల యువ లావుడియా అఖిల్,గొల్లపల్లి దేవేందర్ 4.మండల విధి శ్రావణ్, గూడ గంగాధర్, 5.మండల్ సమాచార సేకరణ శెట్టిపల్లి రాజన్న, కుడిమేత మధుకర్ 6. మండల సంపర్క్ పందిరి మనీష్, సాయి సంజయ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి మండల అధ్యక్షులు అత్తే రఘు, నల్లపూ కృష్ణ, సంధ వేణి పవన్, బుర్ర గడ్డ జగన్, సాయి మల్లు, పిల్లి అన్వేష్, ముదేళ్ల శంకర్, హిందూ వాహిని కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా పై అఖిల పక్షం నాయకుల సమావేశం



నార్సింగి సెప్టెంబర్ 08 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో సోమవారం రాష్ట్ర ఎన్నికల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జరగబోయే జెడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికల ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల గురించి మండలం లోని అఖిల పక్షం నాయకులతో సమావేశాన్ని ఎంపీడీఓ ఆనంద్ ఆధ్వర్యంలో కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో వ్యాప్తంగా మొత్తం 5 ఎంపీటీసీ స్థానాలకు నార్సింగి పట్టణ కేంద్రంలో రెండు,నర్సంపల్లి,పెద్ద తాండా, వల్లూరు,భీంరావు పల్లి కలిసి ఒక స్థానం,శేరిపల్లి, జప్తి శివునూరు, శంకాపూర్,శంకాపూర్ తాండా ఒకటి అని తెలిపారు.పట్టణ కేంద్రంలో 5727 ఓటర్లు ఉండగా,మండల వ్యాప్తంగా 13401 ఓట్లు ఉన్నాయి.అందుకు గాను 31 పోలింగ్ స్టేషన్ లను ఏర్పాటు చేస్తున్నామని అందులో పట్టణ కేంద్రంలో 14 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయని తెలిపారు.ఓటర్ల జాబితా పోలింగ్ స్టేషన్ల పై ఎలాంటి అభ్యంతరాలు రానందున తుది జాబితాను సెప్టెంబర్ 10 న గ్రామ పంచాయతీల వారిగా సంభందిత పంచాయితీ కార్యాలయాల వద్ద ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిల పక్షం నాయకులు పాల్గొన్నారు.

## మిత్రుడి జ్ఞాపకార్థం ఆశ్రమానికి సాయం చేసిన మిత్రులు

దేవరుప్పుల, సెప్టెంబర్ 8 (తెలంగాణ పత్రిక):




మిత్రుడి జ్ఞాపకార్థం ఆయన జన్మదినం పురస్కరించుకొని అనాధ వృద్ధాశ్రమానికి తోటి మిత్రులు సాయం అందించారు. ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొడకండ్ల మండలం రామవరం గ్రామానికి చెందిన మందుల ప్రశాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆయన జన్మదినం సందర్భంగా మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఉన్న అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించి 6 వేల రూపాయ ల నిత్యవసర వస్తువులు పంపిణి చేశారు. తనతో పాటు కలిసి చదువుకున్న ప్రాణ స్నేహితులు ప్రేమ సదన్ వృద్ధాశ్రమంలో తన పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. 50 కేజీల బియ్యం,5 కేజీలు వంట నూనె, 3 కేజీల చికెన్ తదితర నిత్యవసర సరుకులను ఆశ్రమానికి అందించారు. అనంతరం స్నేహితుడు ప్రశాంత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు పెద్దపూడి ప్రసన్న, సభ్యులు గణేష్, అరవింద్, సంతోష్, సిద్ధార్థ్, బన్నీ, నరేందర్, అరవింద్, ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమీక్షా సమావేశం

గుండాల,తెలంగాణ పత్రిక ప్రతినిధి :



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఓటర్ జాబితా ఏర్పాటు చేశామని ఎంపీడీఓ డి.దేవేందర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండల రాజకీయ నాయకులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి జాబితా లో అభ్యంతరాలు, మార్పులు చేర్పులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఏలూరి రాంరెడ్డి, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దెపురం రాజు, సీనియర్ అసిస్టెంట్ దేవేందర్, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అమీన్పూర్ కాలనీవాసుల వినతి - ప్రభుత్వ భూమిని కాపాడాలని ఎమ్మెల్సీ అంజి రెడ్డి, కలెక్టర్ ప్రావిణ్య కి విజ్ఞప్తి

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 8 తెలంగాణ పత్రిక





అమీన్పూర్ మున్సిపాలిటీ కిష్టారెడ్డిపేట్ రెయిన్బో మెడోస్, దుర్గా నగర్ కాలనీ ప్రజలు ప్రభుత్వ భూములను కాపాడాలని ఎమ్మెల్సీ డా. అంజి రెడ్డి గారికి, అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కి వినతిపత్రం అందజేశారు. కొందరు భూకబ్జాదారులు నకిలీ పత్రాలు సృష్టించి డబుల్ రిజిస్ట్రేషన్ ద్వారా ప్రభుత్వ భూములను కాజేయాలని చూస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే దుర్గా నగర్ కాలనీ పక్కనే ఉన్న సర్వే నం.164లో పార్క్ కోసం 30 గుంటల భూమిని తక్షణమే కేటాయించాలన్న డిమాండ్‌ను వినతిపత్రంలో ప్రస్తావించారు. ఎమ్మెల్సీ అంజి రెడ్డి వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించి ప్రజల హక్కులను కాపాడాలని ఆదేశించగా, కలెక్టర్ ప్రావిణ్య కూడా ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్‌కు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్, స్థానిక నాయకులు, కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యలు ఫుల్... అధికారులు నీల్

-ప్రజావాణికి ఇద్దరే అధికారులు హాజరు

ముధోల్,08సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)




నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి ఆర్జీదారులు ఫుల్ గా సమస్యలను విన్నవించు కుందామనుకొని వస్తే తహసిల్దార్ కార్యాలయంలో ఇద్దరే అధికారులతో నీల్ గా దర్శనమించింది. సోమవారం ముధోల్ తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి తహసిల్దార్ శ్రీమతి, ఎంపీడీవో శివకుమార్ ఇద్దరే అధికారులు హాజరయ్యారు. దీంతోమండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ సమస్యలపైన ఆర్జీదా రులు ఫిర్యాదులను అందజే సేందుకు వచ్చారు. పంచాయతీరాజ్,వ్యవసాయ,ఇరిగేషన్, వైద్య, విద్యతోపాటు మండలం లోని వివిధ శాఖల అధికారులు రాకపోవడంతో ఆర్జిదారులు వెనుదిరిగారు. మండల కేంద్రంలో నిర్వహించే ఫిర్యాదుల వి భాగంలో తమ సమస్యలు పరిష్కరిస్తారేమోనని వస్తే అధికారులు లేకపోవడం ఏమిటని పలువురు చర్చించు కుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉ న్నతాధికారులు స్పందించి ఫిర్యాదుల విభాగానికి అన్ని శాఖల అధికారు లు హాజరై సమస్యలను సత్వరమే పరిష్కరించే చూడాలని పలువురు కోరుతున్నారు.

# కోటగిరి తహసీల్దార్ కు వినతిపత్రం అందజేత

-ఓటర్ లిస్టులో తప్పులను సరిచేయాలి

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 8.



కోటగిరి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఏముల నవీన్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కంబ్లె గంగాధర్ కు ఓటర్ లిస్ట్ లోని తప్పులపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా మండల అధ్యక్షుడు నవీన్ మాట్లాడుతూ... కోటగిరిలో తప్పులతడకగా ఉన్న ఓటర్ లిస్టును అధికారులు వెంటనే సరి చేయాలని కోటగిరి మండల బిజెపి పార్టీ నాయకులు కోరారు. కోటగిరి గ్రామానికి చెందిన ఓటర్ లిస్టులో ఉన్న తప్పులను చూయిస్తూ వివిధ గ్రామా లకు ఓటర్ లిస్ట్ లపై పలు విషయాలను ఆయనకు క్లుప్తంగా వివరించారు. కోటగిరి గ్రామానికి చెందిన ఓ పురుషుడికి ట్రాన్స్ జెండర్ గా ఓటర్ లిస్టులో చూపించడం బి ఎల్ వో లు ఉన్నత అధికారుల పనితీరుకు ఇది నిదర్శనం అని వారు ఎద్దేవా చేశారు. తప్పులు సరి చేయకుండా గ్రామ పంచాయతీలలో ఓటర్ లిస్టు పెట్టడంపై వారు మండిపడుతూ, సిగ్గుచేటు అని విమర్శించారు.పోచారం సురేందర్ రెడ్డికి కోటగిరిలో నివాసం లేకపోయినా ఓటు ఎలా వచ్చిందని అధికారులను ప్రశ్నించారు. వెంటనే ఆయన ఓటును ఓటర్ లిస్ట్ నుండి పేరును తొలగించాలని డిమాండ్ చేశారు. ఓటర్ ఓటర్ లిస్ట్ లోని ఎక్కువ మోతాదులో ప్రజలకు డబుల్ ఓట్లు వచ్చాయని తెలియజేస్తూ వాటిని అధికారులు వెంటనే తొలగించి ఓటర్ లిస్ట్ సరిచేసి గ్రామపంచాయతీలో సమర్పించాలన్నారు. ఓటర్ లిస్టులో చనిపోయిన వారి పేర్లు 50 కి పైగా ఓట్లు ఉన్నాయన్నారు. వాటిని తొలగించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హొగిరిరావు దేశాయ్,మామిడి శ్రీనివాస్,వడ్ల శ్యామ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలంటూ ధర్నా

-జాతీయ నాయకుల ఫ్లెక్సీలను తొలగించి అవమానించిన కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి -

కోదాడ : సెప్టెంబర్ 08 ( తెలంగాణ పత్రిక )




గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఆద్యుడు అయినటువంటి బాలగంగాధర్ తిలక్, చత్రపతి శివాజీ ల ఫ్లెక్సీలను సిబ్బందితో తొలగించి అవమానించిన మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని కోదాడ నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ, మండప నిర్వహకులు, హిందూ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కోదాడ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కనగల నారాయణ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా విగ్నేశ్వరుడి శోభాయాత్రకు స్వాగతం, వీడ్కోలు పలకడానికి ఏర్పాటుచేసిన వేదికలపై ఉత్సవ కమిటీ సభ్యులు, అఖిలపక్ష నాయకులు, హిందూ సంఘాలను సంప్రదించకుండా ప్రోటోకాల్ పాటించకపోగా విగ్నేశ్వరుడి ఫోటోతో కూడిన దేశ నాయకుల ఫ్లెక్సీ ని కాంగ్రెస్ నాయకుల మాటలు విని దౌర్జన్యంగా కమిషనర్ తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వారం రోజుల్లో బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంగాచార్యులు, సీతారామిరెడ్డి, నవీన్, పుల్లారావు, సతీష్,నాగేశ్వరరావు, వీరబాబు, లక్ష్మణ్, యాద వేణు, మహేష్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాగాయపల్లిలో ప్రభుత్వ వైద్య శిబిరం

- గ్రామస్తులకు వైద్య పరీక్షలు మందుల పంపిణీ
- ప్రజలకు వ్యాధుల పట్ల అప్రమత్తత చేసిన వైద్య అధికారులు

ఆత్మకూరు సెప్టెంబరు 08, (తెలంగాణ పత్రిక):




జిల్లా అధికారుల ఆదేశానుసారం ఆత్మకూరు మండలం లోని నాగయ్య పల్లె గ్రామపంచాయతీ ఆవరణములో సీజనల్ మెడికల్ క్యాంపు డాక్టర్ స్వాతి సూచనలతో గ్రామంలో ఇంటింటి ఫీవర్ సర్వే, డ్రైడే ఆక్టివిటీస్,రక్తపూతల నమూనాలు సేకరించి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో 82 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 13 మందికి డెంగ్యూ, మలేరియా పరీక్షలు, బీపీ, షుగర్ 34 మందికి పరీక్షలు, వలనరబుల్ పాపులేషను 10 మందికి పాజిటివ్ కేర్ పేసెంట్స్ ఏన్సీ,పి న్ సి కేసులు విజిట్ చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయంలో డాక్టర్ కే. నర్సింగరావు, సిహెచ్ఓ జునేది,హెల్త్ సూపర్వైజర్ కే. సంపత్,అనిల్ కుమార్, ఏఎన్ఎం సరిత,ఆశలు యశోద, మరియా, సంధ్యా, వసంత, మాధవి లు గ్రామ కార్యదర్శి సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ లో పెట్రోల్ బాటిల్ తో మాజీ ఉప సర్పంచ్ ఆత్మహత్నం



మంచాల 08 (తెలంగాణ పత్రిక ):-

మంచాల మండలం విద్యుత్ కేంద్రంలో జాపాలకు చెందిన మాజీ ఉపసర్పంచ్ మల్లప్ప తన పొలంలో విద్యుత్ అధికారులు ఎలాంటి సమాచారం లేకుండా స్తంభాలను పాతారని గత మూడు రోజుల క్రితం మంచాల విద్యుత్ ఏఈ బాజీ సింగ్ కి ఫిర్యాదు చేశారు.మూడు రోజులుగా ఏ ఈ స్పందించట్లేదని సబ్ స్టేషన్లో నిరసనకు దిగారు.స్తంభాలను తొలగించకపోతే పెట్రోల్ బాటిల్ తో నిరసన వ్యక్తం చేసి ఏ.ఈ ప్రైవేట్ కాంట్రాక్టర్ తో కుమ్మక్కై తన పొలంలో స్తంభాలు పాతాడని ఆరోపిస్తున్నాడు.పోలీసుల రాకతో సమస్య తాత్కాలికంగా సర్దుమనిగింది.మంగళవారం తీసివేస్తానని ఏ.ఈ బాజీ సింగ్ హామీ ఇచ్చారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఘనంగా గణపతి నిమజ్జనం!

వాంకిడి, సెప్టెంబర్ 8 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలం లోని ఖిరిడి గ్రామంలో వినాయక నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వినాయక చవితిని పురస్కరించుకొని గ్రామంలో పలు వీధులలో ఏర్పాటు చేసిన మండపాలలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి నవరాత్రోత్సవాలను భక్తిశ్రద్ధలతో 11 రోజులపాటు గణనాథులకు కుంకుమ పూజలు, సరస్వతి పూజలతో పాటు, అన్నదానాలను నిర్వహించారు. గ్రామంలోని పలు వీధులలో



ఏర్పాటుచేసిన మండపాల లోని వినాయకులను స్థానిక హనుమాన్ ఆలయం వద్దకు శోభయాత్ర తో తీసుకు వచ్చారు.అంతకుముందు వినాయక మండపాల లడ్డు లకు వేలంపాట నిర్వహించారు. లడ్డును దక్కించుకునేందుకు పలువురు భక్తులు పోటీపడ్డారు గ్రామస్తులు కోలాటాలు, డప్పులు, బ్యాండ్ బాజా లతో డీజేలు, బాణసంచా, యువత కేరింతల మధ్య గ్రామంలోని ఆయా వీధుల గుండా ఊరేగింపు నిర్వహించి కొమురం భీం ప్రాజెక్టు నది తీరాన గణనాథులను నిమజ్జనం చేశారు.

# గ్రామ పాలన అధికారులుగా నియామకం

గుండాల,తెలంగాణ పత్రిక ప్రతినిధి:



ప్రభుత్వం ఇటీవల చేపట్టిన గ్రామ పాలన అధికారుల నియామకంలో భాగంగా గుండాల మండలం లో 20 గ్రామాలకు గాను పది మంది గ్రామ పాలన అధికారులను నియమించగా ఇద్దరు గ్రామ అధికారులు విధుల్లో చేరారని మిగతా ఎనిమిది మంది కూడా త్వరలో 8 మంది విధుల్లో చేరనున్నారని తహశీల్దార్ ఎస్. హరికృష్ణ తెలిపారు.

# పాలకుర్తి అభివృద్ధికి కృషి చేస్తా

-మంత్రి అండ్లూరి లక్మణ్ నీ కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి,తొర్రూరు ,(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

పాలకుర్తి నియోజకవర్గ రహదారుల అభివృద్ధికి 21 కోట్ల రూపాయలు కేటాయించనున్నట్లు మైనారిటీ సంక్షేమ, ఎస్సీ, ఎస్టీ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హామీ ఇచ్చారు.హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య సోదరభావపూర్వకంగా సంభాషణ సాగింది.నియోజకవర్గంలోని తండాలు, గూడాలలో రహదారుల దయనీయ పరిస్థితిని ఎమ్మెల్యే ప్రస్తావిస్తూ, గత పదేళ్లుగా ఏ ప్రభుత్వం పట్టించుకోక



ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. రహదారుల మరమ్మతులకు నిధులు కేటాయించాలని ఆమె కోరారు.ఎమ్మెల్యే అభ్యర్థనపై



స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వెంటనే 21 కోట్ల రూపాయలు మంజూరు చేస్తానని ప్రకటించారు. ఈ నిర్ణయంతో పాలకుర్తి నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది.నిధుల కేటాయింపుతో తండాలు, గూడాలలో రాకపోకలు సులభతరం అవుతాయని, అభివృద్ధి పనులు వేగవంతం కానున్నాయని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు.

# వినాయక లడ్డూ ప్రసాదంతో హరీశ్ రావును కలిసిన కృష్ణకాంత్

పటాన్చెరువు నియోజకవర్గం సెప్టెంబర్ 8 తెలంగాణ పత్రిక



వినాయక చవితి నవరాత్రులు ముగిసిన సందర్భంగా రామచంద్రపురం పట్టణానికి చెందిన టీఆర్ఎస్వి సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ తొంట కృష్ణకాంత్ ఈరోజు మాజీ మంత్రివర్యులు, ప్రజా నాయకుడు తన్నీరు హరీశ్ రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గణపతి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తొంట కృష్ణకాంత్ వినాయకుడి ఆశీస్సులతో హరీశ్ రావు ఆయురారోగ్యాలతో, ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. హరీశ్ రావు తనను కలిసి వచ్చిన కృష్ణకాంత్‌ను అభినందించారు.

# ఇందిరమ్మ గద్దె ఏమైంది

-బోట్లకుంట మత్తడి ఎక్కడ

-మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గారికి వినతి

మందమర్రి టౌన్ సెప్టెంబర్ 8 (తెలంగాణ పత్రిక)



బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ లక్షట్ పేట్ మండల కేంద్రం లక్షట్ పేట్ మున్సిపాలిటీ పరిధి బోట్లకుంట చెరువు ప్రాంతంలోని ఇందిరమ్మ గద్దే కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారంటూ మరియు ఆ చెరువుకు గొలుసు కట్టు ద్వారా గంపల పల్లి చెరువు నుండి సాగునీరు ప్రవహించేది అన్నారు ముల్కల్ల రాజేంద్రప్రసాద్.ఇటీవల కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు బోట్లకుంట మత్తడిని ధ్వంసం చేసి చెరువు పరిధిలోని ఇందిరమ్మ గద్దెను మరియు సాగునీటి కాలువను ను కబ్జా చేసి అమ్మకాలు సాగిస్తున్నారూ వీటిపై మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించగా వారు సానుకూలంగా స్పందించారన్నారు బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షుడు నాగుల కిరణ్ బాబు తదితరులున్నారు.

# ఎంపిటిసి - జెడ్పిటిసి బరిలో బడా లీడర్లు

-రాయపర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డికి టికెట్ దక్కే ఛాన్స్

పాలకుర్తి, రాయపర్తి (తెలంగాణ పత్రిక):

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాలకుర్తి నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. గ్రామాల్లో ఆశావహుల పరుగు మొదలైంది. ఏళ్లుగా పదవి కోసం ఎదురుచూస్తున్న నేతలంతా ఇప్పుడు ఓటర్లను ఆకట్టుకునేందుకు జోరుగా కసరత్తులు చేస్తున్నారు. అధికార కాంగ్రెస్‌లోనే ఒక్కో మండలానికి ముగ్గురు%-%నలుగురు పోటీలోకి సిద్ధమవుతుండగా.. ప్రతిపక్షం కూడా ఏ మాత్రం తగ్గడం లేదు. ఈ క్రమంలో రాయపర్తి మండలంలో ఇరు పార్టీల నేతలు ప్రజల్లో తిరుగుతూ పరామర్శలు, ఆర్థిక సహాయాలు, పబ్లిసిటీ కార్యక్రమాలతో బిజీగా మారారు.




**బిఆర్ఎస్ ఓటు బ్యాంకుకు గట్టి దెబ్బ**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు, బిసి బంధు పథకాలను ప్రవేశపెట్టినా.. ఇప్పుడు ఆ ఓటు బ్యాంకు చీలిపోయింది. కాంగ్రెస్ మాత్రం ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులతో గ్రామాల్లో ఓటు బ్యాంకును బలంగా కట్టిపడేస్తోందని రాజకీయ విశ్లేషకుల అంచనా. నిజమైన లబ్ధిదారులకు ఇళ్లు అందించడంతో కనీసం 20 శాతం ఓట్లు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.

**ఎవరు బరిలోకి..?**

రాయపర్తి మండలంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డికి టికెట్ వచ్చే అవకాశముందని ప్రచారం. అదే సమయంలో బిఆర్ఎస్ తరఫున ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డిని రంగంలోకి దింపనున్నారన్న టాక్ ఉంది. కాంగ్రెస్‌లో ఇంకా బిల్లా సుధీర్ రెడ్డి, జాటోత్ హామ్యానాయక్, అశోక్ సెట్ పేర్లు వినిపిస్తున్నాయి.

**రిజర్వేషన్ల కోసం ఎదురుచూపులు**

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కీలక పాత్ర పోషించనున్నాయి. బీసీలకు 42% రిజర్వేషన్లు కేటాయిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించడంతో ఆశావహులంతా వేచి చూస్తున్నారు. మరోవైపు నేతలు యువతను ఆకట్టుకునేందుకు గణపతి నవరాత్రి ఉత్సవాలకు చందాలు, డీజే బాక్సులు అందిస్తున్నారు. దీంతో యువత ఇరు పార్టీల నేతలతో దగ్గరైపోతున్నారు.ఏదేమైనా రానున్న ఎంపిటిసి,జెడ్పిటిసి ఎన్నికలు పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా మారనున్నాయన్నది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

# "అతివేగానికి లేజర్ స్పీడ్ గన్లతో చెక్!



సదాశివనగర్, సెప్టెంబర్8(తెలంగాణ పత్రిక):

అతివేగం.. ప్రమాదకరం.. ప్రాణాంతకం అని ఎన్నిచోట్ల సైను బోర్డులు కనిపిస్తున్నా..అధికారులు ఎన్నిరకాలుగా అవగాహన కల్పిస్తున్నా వాహనదారులు మాత్రం పట్టించుకోవడం లేదని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆసీస్ సాంగ్వన్,జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు.సోమవారం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై లేజర్ స్పీడ్ గన్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ముఖ్యంగా యువత..స్పీడ్?లో వెళ్తేనే కిక్కు అనుకుంటూ.. హైస్పీడ్?లో వెళ్లి అదే స్పీడ్?లో ప్రమాదాలకు గురవుతున్నారు.ప్రాణాలు కోల్పోయి వారి తల్లిదండ్రులకు శోకం మిగులుస్తున్నారు.ఇలా వేగంగా వెళ్లే వాహనదారులకు అడ్డుకట్ట వేసేందుకు ట్రాఫిక్ పోలీసులు లేజర్ స్పీడ్ గన్లను తీసుకొచ్చారు.మితిమీరిన వేగంతో వెళ్తున్న వారిని గుర్తించి వారి ఫొటో తీసి జరిమానాతో కూడిన మెసేజ్?ను వారి మొబైల్?ఫోన్?కు పంపియడం జరుగుతుందన్నారు.వాహనదారలు వేగంగా వెళ్లకుండా నియంత్రించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.దీనివల్ల ప్రమాదాలు కూడా తగ్గుతాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ చైతన్య రెడ్డి,సీఐ సంతోష్ కుమార్,ఎస్సై పుష్పరాజ్,అధికారులు పాల్గొన్నారు.

# శివ్వంపేట పీఏసీఎస్ వద్ద యూరియా కోసం రైతులు ధర్నా

-నర్సాపూర్, తూప్రాన్ ప్రధాన రహదారిపై రాస్తారోకో.

-గంటపాటు రైతుల ఆందోళన.

-యూరియా ఇచ్చేదాకా కదలబోమని ఆగ్రహం.

శివ్వంపేట/తెలంగాణ పత్రిక 08

అప్పులు తెచ్చి అష్టకష్టాలు పడి పంటలు సాగుచేస్తే యూరియా దొరకక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం యూరియా కోసం శివ్వంపేట పీఏసీఎస్ ముందు రైతులు ధర్నా నిర్వహించారు. రోజుల తరబడి యూరియా కోసం కళ్లారిగేలా తిరిగిన యూరియా దొరకడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం



చేస్తూ నర్సాపూర్, తూప్రాన్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతులు శివ్వంపేట కో ఆపరేటివ్ ముందు రైతులు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకుని తన సిబ్బందితో అక్కడికి చేరుకున్న ఎస్ఐ మధుకర్ రెడ్డి రైతులకు నచ్చజేప్పే ప్రయత్నం చేసినప్పటికి ససేమిరా అన్నారు. ఆందోళన విరమించాలని ఎస్ఐ రైతులను సముదాయించే ప్రయత్నం చేస్తే.. పోలీసులు యూరియా ఇప్పిస్తే ఇక్కడి నుండి వెళ్ళిపోతామని.. యూరియా ఇచ్చినంక మేకిక్కడెందుకు ఉంటాం అంటూ భీష్మించుకొని అక్కడే కూర్చోవడంతో రోడ్డుపై వాహనాలన్నీ భారీగా నిలిచిపోయాయి. రైతులను అదుపు చేయలేక అధికారులు చేతులెత్తేసే పరిస్థితి ఏర్పడింది. వారం పది రోజుల నుండి పనిమాలి తిరిగిన గాని ఒక్క యూరియా సంచి దొరకడం లేదని పలువురు మహిళా రైతులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలలో యూరియా కోసం ఇంత గోస తీయలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సొసైటీ ఎన్నికలలో 1535 అభ్యర్థులని గెలిపించండి:ఎం ఏ వజీర్

పినపాక, సెప్టెంబర్ 08(తెలంగాణ పత్రిక)



:బి టి పి ఎస్, కే టి పి ఎస్, వై టిపిఎస్ సొసైటీ ఎన్నికలలో,, డైరెక్టర్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ 1535 ప్యానల్ అభ్యర్థులను గెలిపించాలని, సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ఎం ఏ వజీర్ అన్నారు. అభ్యర్థుల ప్రచారంలో భాగంగా, బి టి పి ఎస్ లోని గౌరవ సభ్యులను ఉద్దేశించి ఎం ఏ వజీర్ ప్రసంగిస్తూ. కేటీపీఎస్ క్రెడిట్ సొసైటీలో నాలుగు పర్యాయాలుగా, 1535 యూనియన్ బలపరిచిన అభ్యర్థులే,విజయం సాధించారని,అధ్యక్ష కార్యదర్శులుగా కూడా,1535 యూనియన్ అభ్యర్థులే. సొసైటీని నేటికీ అభివృద్ధి పదాన నడిపిస్తున్నారని సెప్టెంబర్ 10వ తేదీ బుధవారం జరిగే ఎన్నికలలో కూడా 1535 యూనియన్ ప్యానల్ ని గెలిపించాలని, అన్నారు. జనరల్ కేటగిరి నుండి పోటీ చేస్తున్న సిద్దెల హుస్సేన్ ( క్యాలిక్యులేటర్), దానం నరసింహారావు(పలక ), బండి నాగరాజు(బుట్ట ), తుమ్మూరి విజయ్ కుమార్(కత్తెర), వల్లమల్ల ప్రకాష్(బ్రష్ ), దాసరి వీరమని(బకెట్ ), అక్కెనపల్లి వెంకటేశ్వర్లు(ఫ్రై పాన్ ), ఈ సభ్యుల గుర్తులపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి,రాధాకృష్ణ,పుట్టా నాగేశ్వరరావు,రాము,శ్రీధర్, ఖాజ, తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## 'తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత'



సదాశివనగర్, సెప్టెంబర్8(తెలంగాణ పత్రిక):

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరుతూ భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.మండల కేంద్రంలో సోమవారంభారతియ కిసాన్ సంగ్ సదాశివనగర్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు.మండలంలోని వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో రైతు సమస్యలపై తీర్మానాలు చేశారు. యూరియా కొరత వెంటనే తీర్చాలని,సోయాబీన్ కొనుగోలు సెంటర్లు వెంటనే ఏర్పాటు చేయాలని,గతంలో ప్రభుత్వం చెప్పిన రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా అందరికి కాలేదు కాబట్టి అందరికీ మాఫీ చేయాలని,అకాల వర్షాలకు నష్ట పోయిన పంట నష్టం సర్వే చేసి రైతులకు పంట నష్టం నమోదు చేసి తగిన పరిహార ఇప్పియాలని తీర్మానాలు చేశారు.

## పెరిగిన ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ స్టేషన్లు



నంగునూరు, సెప్టెంబరు 08(తెలంగాణ పత్రిక):

మండలంలో పెరిగిన ఓటర్లకు అనుగుణంగా పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీఓ వేణుగోపాల్ తెలియజేశారు. సోమవారం సిద్దిపేట జిల్లా నంగునూరు ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, ఓటరు జాబితాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నంగునూరు మండలం మొత్తం ఓటర్లు 31,924 కాగా పురుషులు 15,682. స్త్రీలు 16,241.ఇతరులు ఒకరు ఉన్నారు. ఒక జడ్పీటీసీ స్థానం, 11 ఎంపీటీసీ స్థానాలు, ఎన్నికలకు 56 పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డ్రాఫ్ట ఓటర్లు , పోలింగ్ స్టేషన్లు జాబిత ను రాజకీయ పార్టీల ముందు ప్రవేశపెట్టారు. ఈ నెల 10వ తేదీన తుది ఓటరు జాబితా విడుదల అవుతుందన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తుమ్మకోలు మహేందర్ రెడ్డి, ఎస్.వెంకటేశ్వర్లు, చౌడుచెర్ల వెంకట్రామిరెడ్డి, చెలికాని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.జి.ఎఫ్. మండల స్థాయి పీడీల సమావేశంలో క్రీడల తేదీలకు మార్పు




కొడిమ్యాల, సెప్టెంబరు 8: తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండలంలోని ఎస్.జి.ఎఫ్. స్థాయి పీడీల సమావేశం మంగళవారం ఎంఆర్సి.కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో మండల విద్యా అధికారి (ఎంఈఓ) అయిత శ్రీనివాస్ అధ్యక్షతన పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ముందుగా ఈ నెల 9వ తేదీ నుంచి ప్రారంభించాల్సిన ఎస్.జి.ఎఫ్. మండల స్థాయి క్రీడలు అనివార్య కారణాల వల్ల వాయిదా వేయబడినట్టు సమావేశంలో ప్రకటించారు.తదనంతరం తేదీల మార్పుపై చర్చించి, కొత్త షెడ్యూల్‌ను ఖరారు చేశారు.అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.సెప్టెంబర్ 12, 2025న అండర్-14 మరియు అండర్-17 బాలికలకు కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలు,.సెప్టెంబర్ 15, 2025న అండర్-14 మరియు అండర్-17 బాలుర క్రీడల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్ణయం తీసుకున్నారు.ఈ క్రీడలు జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల, కొడిమ్యాల క్రీడామైదాన ఆవరణంలో నిర్వహించబడతాయి. ఈ నిర్ణయానికి మండల ఎంఈఓ అయిత శ్రీనివాస్ అనుమతి ఇచ్చారు.ఈ సమావేశంలో మండల కన్వీనర్ పీడీ బూట్ల రాజామల్లయ్య, ముఖ్య సలహాదారులు బి. లక్షిరామ్ నాయక్, ఫిజికల్ డైరెక్టర్లు ఫీలయ్యే, శివకృష్ణ, అనూప్ రెడ్డి, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 10న స్థానిక సంస్థల తుది ఓటరు జాబితా

-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్8 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:





జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ఓటరు జాబితా ప్రదర్శన చేయడం జరిగిందని అన్నారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డిప్యూటీ సి ఈ ఓ రాజు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల హామీలు అమలు చేయాలి

-కంచర్ల జములయ్య డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ సెప్టెంబర్ 08 ( తెలంగాణ పత్రిక)




కొత్తగూడెం పట్టణంలోని శేషగిరి భవన్‌లో సోమవారం ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జములయ్య హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ 2023 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి ?12,000 ఆర్థిక సహాయం తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మహాలక్ష్మి పథకం వల్ల నష్టపోయిన ఆటో కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాల్సిందిగా సూచించారు. అలాగే ఆటో డ్రైవర్లకు ఇళ్లు, 55 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్ సౌకర్యం, కార్పొరేట్ ఆసుపత్రుల్లో రేషన్ కార్డుల ద్వారా ఉచిత వైద్య సేవలు, కార్మికుల పిల్లలకు కార్పొరేట్ స్కూళ్లలో ఫీజు రాయితీలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మద్రి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఆరేళ్ల కృష్ణ, పట్టణ కార్యదర్శి ఎస్కే పాష, స్టేట్ బ్యాంక్ ఆటో అడ్డా అధ్యక్షుడు దేశి రామాంజనేయ, కాలనీ అధ్యక్షుడు కిరణ్ చాతికొండ, ఆటో స్టాండ్ అధ్యక్షుడు మంద గాబ్రియల్, పోస్ట్ ఆఫీస్ అడ్డా అధ్యక్షుడు మంద శ్రీనివాస్, గరిపేట అధ్యక్షుడు భద్రం, విద్యానగర్ కాలనీ అడ్డా అధ్యక్షుడు విజ్జి, సూపర్ బజార్ పెట్రోల్ బంక్ అడ్డా అధ్యక్షుడు రాంబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలపై అఖిల పక్ష సమావేశం

మణుగూరు సెప్టెంబర్ 8, తెలంగాణ పత్రిక.



తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మణుగూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎల్ టి. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో సోమవారం అఖిల పక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని ఎండీ వో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు జరగబోయే మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించడం జరిగిందని తెలిపారు.సమావేశ ముఖ్యాంశాలు ఓటర్ల జాబితా మరియు పోలింగ్ కేంద్రాల వివరాలు,మరియు మండలంలో మొత్తం 36,480 మంది ఓటర్లు ఉన్నారని, వారి కోసం అరవై శాతం పోలింగ్ స్టేషన్లను ప్రతిపాదించామనిఎం పీ డీ వో శ్రీనివాస రావు తెలిపారు. అలాగే ఈ ముసాయిదా జాబితాలు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు పంపిణీ చేయబడతాయని తెలిపారు.ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు, అదనపు చేర్పులు లేదా తొలగింపులు ఉంటే, వాటిని 8వ తేదీన సాయంత్రం నాలుగు గంటల లోపు రాతపూర్వకంగా తమ అభ్యంతరాలను సమర్పించాలని ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. తదుపరి చర్యలు: అభ్యంతరాలు మరియు క్లెయిమ్‌లను సెప్టెంబర్ 9న పరిశీలించి పరిష్కరిస్తామని, ఆ తర్వాత 10 న తుది ఓటర్ల జాబితా మరియు పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రచురిస్తామని శ్రీనివాస రావు వివరించారు. ఈ మొత్తం ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. అందరి సహకారంతో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగుతుందని శ్రీనివాస రావు ఆశాభావం వ్యక్తం చేశారు.

# యూరియా కోసం రైతుల రాస్తారోకో

-ఓటీపీ విధానాన్ని తొలగించాలి

-తెల్లవారుజామున నుండి పడిగాపులు

నంగునూరు, సెప్టెంబరు 08(తెలంగాణ పత్రిక):





కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో యూరియా కోసం మళ్ళీ రైతులు రోడ్లు ఎక్కే దుస్థితి వచ్చిందని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు సరిపడా యూరియాను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రైతులు అసహనం వ్యక్తం చేశారు. యూరియా పంపిణీలో ఓటీపీ విధానాన్ని తొలిగించి, జిరాక్స్ పత్రాలను తీసుకుని టోకెన్లను జారీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తా వద్ద రైతులు రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో చేశారు. సుమారు ఇరువై నిమిషాల పాటు నిర్వహించిన రాస్తారోకోతో రోడ్డుకు ఇరువైపులా వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. సీఎం డౌన్... డౌన్, ఏఓ డౌన్... డౌన్ అంటూ తీవ్ర స్థాయిలో రైతులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ. మండల వ్యవసాయ అధికారి గీత తన ఇష్టానుసారంగా యూరియాను పంపిణీ చేస్తోందని విమర్శించారు. కొందరికి మాత్రమే టోకెన్లను ఇచ్చి, టోకెన్లు అయిపోయాయని మిగిలిన యూరియా బస్తాలను పక్కదారిన అమ్ముకుంటున్నారని రైతులు ఆరోపించారు. యూరియా పంపిణీ వ్యవస్థలో ఓటీపీ విధానంతో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు. వెంటనే ఓటిపి విధానం లేకుండా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. ఏఓ గీత వచ్చి సమాధానం చెప్పేంత వరకు రాస్తారోకో విరమించబోమని రైతులు భీష్మించుకుని కూర్చున్నారు. దీంతో తహశీల్దార్ జి.సరిత, ఏఓ గీత అక్కడికి చేరుకొని రైతుల డిమాండ్ మేరకు టోకెన్లు జారీ చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకో విరమించి తిరిగి క్యూ లైన్ లో యూరియా కోసం నిలబడ్డారు.

# లంచాల మాఫియాగా మారిన ఎక్సైజ్ - బెల్ట్ షాపులే రాజ్యం

భద్రాద్రి కొత్తగూడెం,క్రైమ్ సెప్టెంబర్ 8 ( తెలంగాణ పత్రిక):



గ్రామాల్లో బహిరంగంగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. ఈ పరిస్థితిపై ప్రజా వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అనధికారికంగా మద్యం విక్రయాలు సాగుతున్నా, నియంత్రణ కోసం ఉన్న ఎక్సైజ్ శాఖ సరైన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. "ప్రజల ఫిర్యాదులు ఉన్నా, బెల్ట్ షాపులు మూసివేయకపోవడం ఆందోళన కలిగిస్తోంది. అధికారులు నిజంగా కఠినంగా వ్యవహరించి ఉంటే ఈ దందా ఇంతగా పెరిగేది కాదు" అని గ్రామస్థులు చెబుతున్నారు. ప్రజల్లో, "లంచాలు తీసుకుంటున్నారని అనుమానం ఉంది" అనే అభిప్రాయం బలపడుతోంది. ఈ అనుమానం వాస్తవమా కాదా అన్నది సంబంధిత శాఖే స్పష్టత ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మద్యం దందా కారణంగా గ్రామీణ సమాజం దెబ్బతింటుందని, యువత చదువుల్లో వెనుకబడుతున్నారని, కుటుంబాలు అప్పుల బారిన పడుతున్నాయని మహిళా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. "బెల్ట్ షాపులను మూసివేయకపోతే, ప్రజా ఉద్యమం తప్ప మార్గం లేదు" అని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మేడారం, బాసర ఆలయాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్8 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:.

మేడారం, బాసర ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను సీఎంకు వివరించిన అధికారులు మేడారం మహాజాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సూచించిన ముఖ్యమంత్రి 100 రోజుల్లో మేడారం అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన సీఎం మేడారం అభివృద్ధికి సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన సీఎం పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించిన ముఖ్యమంత్రి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ వసతులు ఉండాలన్న సీఎం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా ఏరియాలవారీగా చెక్ డ్యామ్ ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తానన్న సీఎం ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలని



అధికారులకు సూచించిన ముఖ్యమంత్రి బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధికి సంబంధించిన పలు సూచనలు చేసిన సీఎం అన్ని దేవాలయాల అభివృద్ధికి సంబంధించి స్థానిక సెంటిమెంట్ ను గౌరవించడంతోపాటు, స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని సూచించిన సీఎంఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్,ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి







-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్8 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 49 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 13, భూ సమస్యలు 10, పెన్షన్ 09, ఉపాధి కల్పనకు 02, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 15 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలన లో స్కామ్ లు దందాలు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

పినపాక, సెప్టెంబర్ 08(తెలంగాణ పత్రిక)

పినపాక మండల పరిధిలోని జానంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో అమలు చేయని అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అమలు చేస్తుందని అన్నారు. నియోజకవర్గానికి కోట్ల రూపాయలు నిధులు మంజూరై ఉన్నాయని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. గత అనేక సంవత్సరాలుగా రేషన్ కార్డు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు పథకం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. హైదరాబాద్ ఫామ్



హౌస్ సాక్షిగా అమ్ముడుపోయేందుకు సిద్ధమైన వారికి నియోజకవర్గ ప్రజలు సరైన బుద్ధి చెప్పారని అన్నారు. ఈ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ రానున్న ఎన్నికల్లో తప్ప టిఆర్ఎస్ పార్టీ జెండా భవిష్యత్తులో కనిపించే పరిస్థితి ఉండదన్నారు. ఇప్పటికే కలవకుంట్ల కుటుంబంలో అనేక చీలికలు



వచ్చి రోడ్డు పాలు అవుతున్న క్రమంలో ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామనాథం మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి మాజీ ఎంపీటీసీ హరీష్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి పేరం వెంకటేశ్వర్లు కోర్స ఆనంద్ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరకగూడెంలో ఆదివాసీల ఆందోళన

పినపాక, సెప్టెంబర్ 08(తెలంగాణ పత్రిక)

సోమవారం కరకగూడెం మండలంలోని భట్టుపల్లి సెంటర్ వద్ద గల కొమరం భీమ్ విగ్రహం వద్దకు చేరుకున్న ఆదివాసీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు అర్పించారు. సుప్రీం కోర్టు లో కేసు వేసిన తెల్ల వెంకటరావు సోయం బాపురావు ఫోటోలకు పాలాభిషేకం చేసి కరకగూడెం మండలం ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనటానికి వస్తున్న కలెక్టర్ ని రోడ్డుపైనే వాహనం ఆపి జిల్లా కలెక్టర్ కి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి అనే డిమాండ్‌తో వినతిపత్రం సమర్పించారు. అక్కడి నుండి బైక్ ర్యాలీ రూపంలో కరకగూడెం మండల కేంద్రానికి చేరుకొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ సీతారామ్ నాయక్ ఆదివాసీ సమాజంపై చేసిన అనుచిత వ్యాఖ్యలును ఖండిస్తూ ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు. తరువాత మండల తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాసిల్దార్ కి కూడా వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమాన్ని మండల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఆదివాసి సమాజ



హక్కుల పరిరక్షణ కోసం ఎలాంటి వెనుకడుగు ఉండదని, లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తప్పించే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో నడుస్తున్న కేసు విషయంలో లంబాడి నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మండల జేఏసీ ఖండించింది. వారి వైఖరికి వ్యతిరేకంగా లంబాడి నాయకుల దిష్టిబొమ్మ దహనం చేశారు.

**ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక**

జేఏసీ నాయకులు స్పష్టంగా ప్రకటిస్తూ



లంబాడీలను ఎస్టీ జాబితా నుండి వెంటనే తొలగించకపోతే జిల్లా నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, రోడ్లపై దిగిపడి పెద్దఎత్తున ర్యాలీలు, ఆందోళనలు చేపడతామని, ప్రభుత్వాన్ని ప్రశ్నించే దిశగా మరింత తీవ్రతరమైన పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో: మండల జేఏసీ నాయకులు ప్రజా ప్రతినిధులు యువతతో పాటు ఆదివాసీ సమాజం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం



నంగునూరు, సెప్టెంబరు 08(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న పీజీటీ ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు సి.హెచ్.రజిని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. దీంతో సోమవారం ఆమెను పాఠశాలలో సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.జానయ్య అధ్యక్షతన ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రజిని, పవన్, ప్రభాకర్, శ్రీనివాస్, నర్సయ్య, రాజ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి దోమల మందు పిచికారి

-డాక్టర్ అభినవ్.



ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్8 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని రాజన్నపేట ఆయుష్మాన్ ఆరోగ్యం మంది ర్ పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో డాక్టర్ అభినవ్ ఆధ్వర్యంలో రెండవ విడత దోమల పిచికారి ఇంటింటికి చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నీటిని నిల్వ ఉండకుండా చేయడం దోమల నివారణ గురించి పరిసరాల పరిశుభ్రత గురించి హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరిగింది ఇంటింటి సర్వే చేయడం జరిగింది ఇందులో సబ్ యూనిట్ ఆఫీసర్ నరసింహారావు హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ , భాస్కరరావు మరియు గ్రామంలోని ఆశాలు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు ప్రారంభం




పినపాక, సెప్టెంబర్ 08(తెలంగాణ పత్రిక)

పినపాక మండలస్థాయి క్రీడా ఎంపికలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయ్యారం లో సోమవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. అండర్ 14, అండర్ 17 విభాగాలలో బాలురు, బాలికలు కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడాంశాలలో మండల స్థాయి టీములను ఎంపిక చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య తెలిపారు. పినపాక, కరకగూడెం మండలాల మండల స్థాయి టీములతో ఈ నెల 9న జోనల్ స్థాయి టీమ్ ల ఎంపికకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ఈ క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో సునీల్ కుమార్, ఎస్సైసురేష్ , పినపాక జెడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. రమణ, వ్యాయామ ఉపాధ్యాయులు వీరన్న, ఆదినారాయణ, బాలరాజు, అనిల్ కుమార్ , రాములమ్మ, వరలక్ష్మి పాల్గొన్నారు.

## అధ్యక్షులు గా పాలకుర్తి ప్రధాన కార్యదర్శి గా పల్లెల





మోతె సెప్టెంబర్ 8 తెలంగాణ పత్రిక

తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షులుగా పాలకుర్తి శ్రీకాంత్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గా పల్లెల రాము ను ఎన్నుకున్నారు మా ఎన్నిక కు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక



## ఎన్సీడీ యాప్స్ రద్దు కోసం ఏఎన్ఎంల ధర్నా




భద్రాద్రి కొత్తగూడెం,క్రైం ఆగస్టు 08 :( తెలంగాణ పత్రిక)

గ్రామీణ, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న సహాయ నర్సు మిడ్ వైఫ్స్ (ఏఎన్ఎంలు)పై అదనపు పనిభారం మోపుతూ వేధిస్తున్నారని ఆరోపిస్తూ, ఎన్నో ఆన్‌లైన్ అనువర్తనాలను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ఆందోళనలో పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ –"గ్రామాల్లో ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఏఎన్ఎంలు రాత్రి పగలు శ్రమిస్తున్నారు. కానీ ప్రతిరోజూ కొత్త కొత్త అనువర్తనాలు నింపడం వల్ల అసలు చేయాల్సిన వైద్య సేవలు అడ్డంకులు ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుతం ముప్పై రెండుకిపైగా అనువర్తనాలలో ప్రతిరోజూ వివరాలు నమోదు చేయాలని అధికారుల ఒత్తిడి పెరుగుతోంది. అదనంగా గర్భిణీల నమోదు లక్ష్యాలు నెరవేర్చకపోతే వేతనంలో కోతలు వేస్తామని హెచ్చరిస్తున్నారు. ఈ అన్యాయాల వల్ల ఏఎన్ఎంలలో రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయి. వెంటనే ఈ అదనపు పనులు రద్దు చేయాలి" అని డిమాండ్ చేశారు. "ఇకపై ఈ అన్యాయం కొనసాగితే ఎన్సీడీ అనువర్తనపు పనులను బహిష్కరిస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. ధర్నా వద్దకు వచ్చిన జిల్లా వైద్యాధికారి జయలక్ష్మి ఏఎన్ఎంల వినతిపత్రం స్వీకరించి – "మీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాను" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎన్ఎంల సంఘ అధ్యక్షురాలు ప్రియాంక, ప్రధాన కార్యదర్శి సారిక, ఉమాదేవి, సీత, శుశీల, ధనలక్ష్మి, శారద, బాలనాగమ్మ, పుష్ప, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా

-ట్రాక్టర్ డ్రైవర్ కు తీవ్ర గాయాలు.

-శివ్వంపేట రాజన్నవాగు వద్ద ఘటన.



శివ్వంపేట/తెలంగాణ పత్రిక 08

బెండదు లోడుతో వస్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తా పడిన సంఘటన మండల కేంద్రమైన శివ్వంపేట రాజన్న వాగు వద్ద సోమవారం చోటు చేసుకుంది.. స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం..దొంతి గ్రామానికి చెందిన వడ్డే నరేష్ ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. రోజు మాదిరిగానే మండలంలోని పాంబండ గ్రామం నుండి బెండదును నింపుకొని శివ్వంపేటకు వస్తుండగా రాజన్న వాగు వద్దకు రాగానే ప్రమాదశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి, ట్రాక్టర్ ఇంజిన్ తలకిందులై, రోడ్డుకు అడ్డంగా ఉండిపోయింది.ట్రాక్టర్ ప్రమాదం జరిగినప్పుడు వెనకాల నుండి గాని ముందు నుండి గాని వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ట్రాక్టర్ డ్రైవర్ కు తీవ్రంగా గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన డ్రైవర్ నరేష్ ను కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారు.

## ప్రజావాణి అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 08 (తెలంగాణ పత్రిక):

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి 168 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం పై విశ్వాసంతో ప్రజావాణి కార్యక్రమం ద్వారా తమ సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు ఎంతో విశ్వాసంతో వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను అందజేస్తారని... వాటిని ప్రతి ఒక్క శాఖ అధికారి ప్రత్యేకంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సొమ్మసిల్లి పడిపోయిన మహిళల రైతు





-యూరియా కోసం కొనసాగుతున్న ఆందోళనలు

నంగునూరు, సెప్టెంబరు 08(తెలంగాణ పత్రిక):

రైతులకు సరిపడా యూరియా దొరక్కపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నంగునూరు మండల కేంద్రానికి యూరియా లోడ్ వచ్చిందని సమాచారం తెలుసుకున్న రైతులు తెల్లవారుజామున నుండే సెంటర్ల వద్ద పడిగాపులు ఉండాల్సిన పరిస్థితులు వచ్చాయి. రైతులు వేకువ జామున వచ్చి క్యూ లైన్ లో నిలబడి ఎండ తీవ్రతకు తట్టుకోలేక రైతులు కండ్లు తిరిగి కింద పడిపోయారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్ కి సుమారు 1160 యూరియా బస్తాలు వచ్చాయి. వీటి కోసం రైతులు వేకువ జామున నుంచి మన గ్రోమోర్ సెంటర్ వద్ద క్యూ లైన్ లో రైతులు బారులు తీరారు. వేకువ జామున రైతులు టీ త్రాగకుండా, అన్నం తినకుండా క్యూ లైన్ లో నిలబడడంతో ఎండ తీవ్రతకు కొందరు రైతులు నీరసానికి గురై కింద పడిపోయారు. దీంతో పక్కనే ఉన్న రైతులు వారిని నీడకు తీసుకెళ్ళి త్రాగు నీటిని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను తాగించడంతో యూరియా కోసం మళ్ళీ తిరిగి క్యూ లైన్ లో నిలబడే పరిస్థితులు నెలకొన్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్పు తెస్తామని ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ నాయకులు యూరియా కోసం ఇన్ని అవస్థలు పడుతుంటే ఏ ఒక్క నాయకునికి కనిపించడం లేదా అని రైతులు ప్రశ్నించారు. యూరియా కోసం బారులు తీరారు. ఒక దశలో యూరియా దొరకదనే ఆందోళనతో పడిగాపులు కాస్తూ తోపులాట చోటు చేసుకుంది. దీంతో ఇద్దరు ముగ్గురు మహిళలు సొమ్మసిల్లి పడిపోయారు.పడి పోయిన మహిళలను కూర్చుండబెట్టి నీటిని త్రాగించారు. గంటల తరబడి లైన్ లో నిలబడి విసిగిపోయిన రైతులు సీఎం డౌన్ డౌన్, కేసీఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. కాగా రైతులు క్యూ లైన్ లో నిలబడి ఒకరినొకరు నెట్టుకొని గొడవలకు దారి తీసినప్పటికీ బందోబస్తు నిర్వహించాల్సిన పోలీసులు గ్రోమోర్ సెంటర్ లో ఫ్యాన్ల కింద ఉండడం ఏంటని పలువురు రైతులు ఆరోపణలు వ్యక్తం చేశారు. రైతుల పట్ల కాంగ్రెస్ గవర్నమెంట్ కు ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని రైతులు మండిపడ్డారు.

## పంటలకు, పశువుల కొట్టాలకు సోలార్ ఫెన్సింగ్ ఇవ్వాలి

– బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి

నంగునూరు, సెప్టెంబరు 08 (తెలంగాణ పత్రిక):

కోతులు, అడవి పందుల బెడద నుంచి పంటలను రైతులు రక్షిం వీలుగా సోలార్ ఫెన్సింగ్ ను ఉచితంగా ఇవ్వాలని బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి కోరారు. కోతుల బెడద వల్ల తీవ్రంగా దెబ్బతిన్న పత్తి పంటలను సోమవారం పరిశీలించారు. నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో కోతులు, అడవి పందుల బెడద తీవ్రంగా ఉందన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పత్తి సాగు, వరి పంట, మొక్కజొన్న పంటలను కోతులు ధ్వంసం చేస్తున్నాయని తెలిపారు. వీటి నుంచి



పంటలను రక్షించేందుకు రైతులకు సోలార్ కంచె(ఫెన్సింగ్)లను ఉచితంగా ఇవ్వాలని కోరారు. వీటికి తోడు కుక్కల బెడద పెరిగి పశు సంపదకు ప్రమాదం ఏర్పడిందని చెప్పారు. పదుల సంఖ్యలో కూరలు పశువులు మీద, మనుషులు మీద దాడి చేసి గాయపరుస్తున్నాయని తెలిపారు. కుక్కలు పాడి పశువులపై దాడి చేసి పాలు తాగే దుడ్డెల పై దాడి చేసి చంపి వేస్తున్నాయని వాపోయారు. కుక్కల బెడద నుండి రతుల తమ పశు వులను రక్షించుకోవడానికి పశువుల కొట్టాలకు సోలార్ ఫెన్సింగ్ రైతులకు ఉచితంగా మంజూరు చేయాలని కోరారు.

## మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడించిన ఎంఆర్పియస్, మరియు వీ.హెచ్.పి.యస్

-వికలాంగులకు, వృద్ధులకు వితంతువులకు చేయుత కార్మికుల పెన్షన్ దారులను మోసం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి.

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్, 08(తెలంగాణ పత్రిక):





మెదక్ జిల్లా కేంద్రంలో ని వికలాంగులు వృద్ధులు వితంతువులు చేనేత కార్మికుల పెన్షన్ దారులతో జిల్లా కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహించిన ఎంఆర్పియస్, మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో వీ. హేచ్.పి.యస్, మెదక్ జిల్లా అధ్యక్షులు బాచుపల్లి పాండు మరియు ఎంఆర్పియస్ మెదక్ జిల్లా ఇన్చార్జి బొజ్జ సైదులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు 6000/- మరియు చేయుత పెన్షన్ దారులకు 4000/- వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు.ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ,ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు హుస్సేన్న గళ్ళ మురళి మాదిగ,జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు అస్తరగల్ల బాలరాజ్ మాదిగ, వీహెచ్పీఎస్ మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ముత్తి గిరి స్వరూప లు డిమాండ్ చేశారు.నిరసన ప్రదర్శన అనంతరం తక్షణమే వికలాంగులు మరియు సకలంగులైన అనాథ ఒంటరి మహిళలకు పింఛన్లు వచ్చే నెల నుండి ఇవ్వాల్సిందే అని మరియు పెండింగ్లో ఉన్నటువంటి పించన్లు కూడా త్వరగా మంజూరు పత్రాలు ఇవ్వాల్సిందిగా ఈ కార్యక్రమం లో మాట్లాడడం జరిగింది.వికలాంగులకు మరియు వృద్ధులకు,వితంతువులకు,ఒంటరి మహిళలకు,చేనేత కార్మికులకు,బీడీ,గీత కార్మికులకు మరియు కండరాల క్షీణత గారి వారికి 15000/- పెన్షన్ పెంచాలని డిమాండ్ చేయడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు 4000 /-నుండి 6000,/-మరియు చేయూత పెన్షన్ దారులకు 2000/- నుండి 4000 /-ఇస్తానని ఎన్నికలో హామీ ఇచ్చి ఇప్పటికి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారం లోకి వచ్చి 21 నెలలు గడిచిపోయిన ఇప్పటివరకు వారికి పెన్షన్ పెంచలేదని విమర్శించారు.పెన్షన్ పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగ ఈ రోజు వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి.హెచ్.పి.యస్.) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఏంఆర్పియస్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు పెన్షన్ దారులతో మహాధర్న నిర్వహించడం జరిగింది.తదనంతరం మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ జేసీ నాగేష్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెన్షన్ పెంచాలని అనేక రకాలుగా పోరాటం చేస్తూనే ఉన్నాము.పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలని తమరు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కలెక్టర్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు.దండోల సామేలు, సంగమేశ్వర్, పరమేష్, స్వామి, భూమయ్య, నరేందర్, స్వామి గౌడ్, వి.ఎచ్.పి.యస్, మరియు ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి మండల కేంద్రంలో లంబాడీ ఆత్మగౌరవ ర్యాలీ

-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన తెగల మధ్య గొడవను తెర దించాలి:

-టేకులపల్లి మండల లంబాడి,జె ఏ సి. నాయకులు,లావుడియా ప్రసాద్ నాయక్

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 8 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, టేకులపల్లి మండల కేంద్రంలో లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ లంబాడి జేఏసీ ఆధ్వర్యంలో టేకులపల్లి మండల మహా ర్యాలీ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన జరిగిన ర్యాలీ సేవ ఘడ్ సేవాలాల్ మహారాజ్ గుడి నుండి ఎంపీడీఓ కార్యాలయం వద్ద చేరుకొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. ఈ లంబాడీ ఆత్మగౌరవ ర్యాలీని ఉద్దేశించి గుగులోతు రాజేష్ నాయక్ మరియు లావుడియా ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో రెండు గిరిజన తెగల మధ్య నేలకొన్న గొడవలను రాష్ట్ర ప్రభుత్వం తెరదించాలని,1976లో చేర్చబడ్డ ఎస్టి ఉప తెగలు( లంబాడి,ఎరుకల, యానది,ఆంద్)తెగల పేర్లను సుప్రీంకోర్టుకు సమర్పించాలని కోరారు. రాజకీయ లబ్ది కోసమే లంబాడీ గోండు, కోయ తెగల మధ్య చిచ్చు పెడుతున్నరని వారి ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో




పాల్గొని విజయవంతం చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బానోతు రమేష్ నాయక్ రవి రాథోడ్ నాయక్, సునావత్ రాంబాబు నాయక్, బానోత్ శ్రీను వాస్ నాయక్,భూక్యా మంగీలాల్ నాయక్, ధరావత్ నాగరాజు నాయక్, భూక్యా కుమార్ నాయక్, కిషన్ నాయక్, బానోత్ రామా నాయక్, మాలోత్ సురేందర్ నాయక్, బోడా పుణ్య నాయక్, బుక్య పాపా నాయక్, బాదావత్ సురేష్ నాయక్, బుక్య సైదులు నాయక్, రమేష్ నాయక్, కిషోర్ సింగ్ నాయక్, వాంకుడోత్ హాతిరాం నాయక్, మంగీలాల్ నాయక్, గణేష్ మహారాజ్, కిషన్ నాయక్, మూడ్ అనిల్ నాయక్, బానోత్ పూర్ణచందర్ నాయక్, భానోత్ శ్రీనివాస్ నాయక్, , భూక్యా మంగీలాల్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తోనే వనమా కుటుంబం

**-తప్పుడు ప్రచారాలను, వదంతులు నమ్మొద్దు**
**-ఖండించిన మాజీ మంత్రి వనమా**

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 8 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ:-తెలంగాణ రాష్ట్ర సాధనలో తన ప్రాణాలు పణంగా పెట్టిన మహానుభావుడు బీ ఆర్ ఎస్ అధినేత శ్రీ కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తోనే నా రాజకీయ జీవితాన్ని కొనసాగిస్తానని మాజీ మంత్రి శ్రీ వనమా వెంకటేశ్వర రావు స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.తన పై కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని , పని గట్టుకుని వ్యాప్తి చేస్తున్న వదంతులు నమ్మొద్దనీ వనమా తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు, ఇప్పుడు అధికారంలో లేనప్పటికీ తాను బీ ఆర్ ఎస్ పార్టీలోనే ఉన్నానని వనమా చెప్పారు.తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటాను, మా నాయకులు, కేసిఆర్, కేటీఆర్ , వారి నాయకత్వంలోనే పనిచేస్తాను అని చెప్పారు.తాను బిజెపిలో చేరతానని కొన్ని దుష్ప్రచారాలు, వదంతులు వ్యాప్తి చేస్తున్నారు. నేను దీనిని పూర్తిగా ఖండిస్తున్నాననీ వనమా తెలిపారు.నేను కాంగ్రెస్ పార్టీలో గతంలో సుమారు 40 సంవత్సరాలు పని చేశాను. తన రాజకీయ జీవిత చరిత్రలో తెలంగాణ రాష్టాన్ని శ్రీ కేసీఆర్, సాధించిన తీరు ఎంతో ప్రభావితం చేసింది.తెలంగాణ జాతిపితగా శ్రీ కేసీఆర్,తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కు ఆకర్షితుడనై , కాంగ్రెస్ పార్టీ నుండిశ్రీ కేసిఆర్ , శ్రీ కేటీఆర్ నాయకత్వంలో బీ ఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది. నేను బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతాను. కేసీఆర్ లక్ష్యాన్ని, ఆయన వ్యక్తిత్వాన్ని, ఆయన యొక్క గొప్పతనాన్ని నేను దృష్టిలో పెట్టుకొని నేను బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబానికి చెందిన నేను 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో సర్పంచి స్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగాను. ఒకేసారి ఎమ్మెల్యే కాలేదు.నాలుగు... ఐదు సార్లు ఎమ్మెల్యేగా, ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేశాను. ప్రజలే నా దేవుళ్ళు, వారికోసం తన చివరి రక్తపు బొట్టు వరకు పని చేస్తాను. వారి కోసమే రాజకీయాల్లో కొనసాగుతూ ఉన్నాను. ఓడిపోయినప్పుడు కృంగిపోలేదు, గెలిచినప్పుడు పొంగి పోలేదు. అను నిత్యం ప్రజలతోనే ఉన్నాను.గెలుపు, ఓటములు నాకు కొత్త కాదు. కొంతమంది కుట్రలు చేసి నన్ను, నా కుటుంబాన్ని అభాసుపాలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. వాటిని నమ్మవద్దు.నాకు కేసీఆర్ కి అత్యున్నత గౌరవాన్ని ఇస్తున్నారు. ఇప్పటికి ఇస్తూనే ఉన్నారు. గత పార్లమెంటు ఎన్నికల సమయంలో ఎంత బిజీ షెడ్యూల్ లో ఉన్నప్పటికీ, పాల్వంచ లోని నా ఇంటికి వచ్చి, నా కుటుంబ సభ్యులతో ముచ్చటించి , యోగ క్షేమాలు అడిగి,నా ఆతిథ్యాన్ని స్వీకరించి, మాకు ఆశీస్సులు అందజేశారు. అలాంటి మహానేత, అలాంటి మహానుభావుడు కేసీఆర్,యొక్క ఆదేశాను సారం నేను నడుచుకుంటూ ముందుకు వెళుతున్నాననీ వనమా తెలిపారు .ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ అధికార పార్టీ ఎన్ని కేసులు పెడుతున్నప్పటికీ, ఎన్ని విధాలుగా వేధింపులు చేస్తున్నా ,వాటిని ఎదుర్కొని పార్టీ క్యాడర్ లో మనో ధైర్యాన్ని నింపుతూ,పార్టీని ముందుకు తీసుకువెళ్లేందుకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారు. మా అందరికీ అండగా నిలుస్తున్న శ్రీ కేటీఆర్ బాటలో కొనసాగుతూ, ఎన్ని ఒడిదుడుకులు, ఆటుపోట్లు వచ్చినప్పటికీ నేను టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం, నన్ను నమ్ముకున్న ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ నేను సేవలు అందిస్తున్నాననీ , ఎప్పుడు అందిస్తూనే ఉంటాననీ వనమా తెలిపారు.తాను ఏ దుష్ట శక్తికి భయపడే ప్రసక్తే లేదనీ , వనమా కుటుంబం ఒక రాజకీయ శక్తి.... నేను గతంలో పదిమంది ముఖ్యమంత్రుల దగ్గర పనిచేసిన అనుభవం ఉంది. నాకు అన్ని విషయాలు తెలియనివి కాదు. ఎవరు ఎన్ని విధాలుగా మా కుటుంబం మీద కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారో మాకు తెలియంది కాదు. సమయం వచ్చినప్పుడు అన్ని విషయాలు బయటకు వస్తాయి. కొత్తగూడెం నియోజకవర్గంలోని బీ ఆర్ ఎస్ కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదు. వారికి నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని వనమా భరోసా ఇచ్చారు. మీ వెంట ఉండి ముందు వరుసలో నిలబడి,మీకు ఏకష్టం వచ్చినా నేనున్నాను... మీ వనమా గా ,మీ ఇంటి ముందు వాలుతాను... మీ కుటుంబంలో ఒక సభ్యుడుగా ఉంటాను. ఇప్పటికీ కొత్తగూడెం నియోజకవర్గంలో నేను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మాత్రమే దర్శనమిస్తున్నాయనీ వనమా తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేశారు. సూర్యచంద్రులు ఉన్నంతవరకూ ఈ అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూనే ఉంటున్నాయి. కొత్తగూడెం నియోజకవర్గంలో నా ఎవరిని పలకరించిన, ఏ కరెంటు స్తంభాన్ని అడిగిన వనమా చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పకనే చెబుతాయి. కావాలని కొంతమంది పని పాట లేని వాళ్ళు, ఈ



నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా గ్రూపు రాజకీయాలు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. వాటిని కూడా సహించే ప్రసక్తే లేదు, వీటిని ఎదుర్కోవడానికి నేను సిద్ధంగా ఉన్నాననీ వనమా తెలిపారు.భగవంతుడి ఆశీర్వాదం నాకు ఎల్లప్పుడూ ఉంటూనే ఉంది. 40 సంవత్సరాలుగా రాజకీయ జీవితాన్ని కొనసాగిస్తూ, ఇంత వయసులో కూడా నేను, నా కార్యకర్తలు, నాయకులు ప్రజల అండదండలతో వారి యొక్క ఆశీస్సులతో, మద్దతుతో ఇప్పటివరకు ఎలాంటి మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతున్నాను. అను నిత్యం ప్రజలకోసం పనిచేస్తా, పని చేస్తూనే ఉంటాను. ఈనెల 10వ తేదీన బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పర్యటన మన జిల్లాలో ఉన్నందున , నేను ఆ కార్యక్రమాల్లో నిమగ్నమై అన్ని మండలాల్లో పర్యటన కొనసాగిస్తూ కేటీఆర్, పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నాను.కానీ ఈ పర్యటన కొన్ని అని వార్య కారణాలవల్ల వాయిదా పడింది. అయినప్పటికీ ఎవరు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదు.మళ్లీ త్వరలోనే కార్యక్రమం ఖచ్చితంగా ఖరారవుతుంది. త్వరలోనే తాను కేసీఆర్, కేటీఆర్ తో భేటీ ఉంటుందనీ వనమా తెలిపారు .ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, నియోజకవర్గంలో కార్యకర్తలు, నాయకులు ఎదుర్కొంటున్న అన్ని విషయాలను, కేసీఆర్, కేటీఆర్ కి నివేదిస్తాను అని వనమా చెప్పారు. వారి నిర్ణయమే శిరోధార్యం. వారు ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉంటాను. రాజకీయాల్లో కొనసాగుతూ కొత్త గూడెం నియోజకవర్గంప్రజల మధ్యనే ఉంటారు.తుది శ్వాస వరకూ ప్రజల కోసమే తన రాజకీయ జీవితాన్ని అంకితం చేస్తానని వనమా స్పష్టంగా చెప్పారు.

# హైడ్రా ప్రజావాణి లో ఫిర్యాదులు వెల్లువ

**-హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్**
**-ఫిర్యాదుకు వెనుకాడని సామాన్యులు..**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్08 తెలంగాణ పత్రిక :

పార్కులు,రహదారులు, చెరువులు ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల కబ్జా విషయంలో ఫిర్యాదు చేయడానికి సామాన్యులు కూడా వెనుకాడడంలేదు.అర్థబలం,రాజకీయ అండదండలున్నవారని మనకెందుకు అనుకోవడంలేదు.పార్కులు కబ్జా అవుతున్నా,తామెళ్లేందుకు వీలు లేకుండా రహదారులు ఆక్రమణలకు గురౌతున్నా ఊరుకోవడంలేదు.ఇలా సోమవారం హైడ్రా ప్రజావాణి లో మొత్తం 36 ఫిర్యాదులు అందాయి.పార్కు స్థలాన్ని ఇష్టానుసారం వినియోగిస్తున్నారని, చెరువుల్లోకి మురుగు నీరు చేరడంతో తమ నివాసాలు ముంపునకు గురౌతున్నాయని ఫిర్యాదులందాయి. రహదారులు,పార్కులు కబ్జా కాకుండా చూడాలని పలువురు ఫిర్యాదులు అందజేశారు.నాలాలపై అక్రమ కట్టడాలున్నాయని,ఆఖరకు విద్యుత్ హై టెన్షన్ వైర్ల కింద కూడా నిర్మాణాలు జరుగుతున్నాయని పలువురు పేర్కొన్నారు. తమ ఇంటికి దారి బంద్ చేశామని ఒకరు, రోడ్డును ఆక్రమించేశారని మరొకరు ఫిర్యాదులు చేశారు.పార్కులు, ప్రజా వసరాలకు ఉద్దేశించిన స్థలాలు కళ్ల ముందే కబ్జాలకు గురి అవుతున్నాయని వాపోయారు. ఇలా వచ్చిన ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు.ఫిర్యాదుదారుల సమక్షంలోనే గతంలో ఎలా ఉండేది,ఇప్పుడు ఎలా ఉందో గూగుల్,శాటిలైట్ మ్యాప్ల ద్వారా వివరించి సంబంధిత అధికారులకు ఆ సమస్యల పరిష్కార బాధ్యతలను అప్పగించారు.




**హైడ్రాకు ఫిర్యాదులు ఇలా..**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మచ్చ బొల్లారం గ్రామంలోని ముతుకుల కుంట నీటి విస్తీర్ణం రోజురోజుకూ పెరిగిపోతోందని.. 4.62 ఎకరాల చెరువు కాస్త 12 ఎకరాలు దాటిపోయిందని అక్కడి నివాసితులు వాపోయారు. తూములు బంద్ చేసి,అలుగును కూడా పెంచేశారంటూ ప్రజావాణి ఫిర్యాదులో పేర్కొన్నారు. అనుమతి పొందిన లే ఔట్లు నీట మునుగుతున్నాయని వాపోయారు. పటాన్చెరులోని ఏపీఆర్ ప్రవీణ్ లగ్జారియా లోని పార్కు స్థలంలో రాత్రికి రాత్రి గుడి కట్టేస్తున్నారంటూ హైడ్రా ప్రజావాణిలో అక్కడి నివాసితులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఇదేమని అడిగితే దాడికి దిగారని వాపోయారు. దాదాపు 39 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న లే ఔట్లో 500ల వరకూ విల్లాలుండగా ఇందులోని పార్కుకు కేటాయించిన స్థలంలో గుడి కడుతున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారంలోని చిన్న బంధం చెరువును ఇరువైపుల నుంచి కబ్జాలు చేసేస్తున్నారని.. చెరువులోని నీళ్లన్నీ కిందకు వదిలేస్తున్నారని గాజులరామారం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదుచేశారు. చెరువు వాస్తవ విస్తీర్ణం ఎంతనేది నిర్ణయించి ఫెన్సింగ్ వేయాలని కోరారు. ఇప్పుడే నీల్లన్నీ కిందకు వదిలేస్తే.. వేసవిలో భూగర్భజలాలు అడుగంటి బోర్లు ఎండిపోతాయని వాపోయారు. రాజేంద్రనగర్ మండలం బండ్లగూడ విలేజ్లోని పీ అండ్ టీ కాలనీలో అర ఎకరం పార్కు కబ్జాకు గురి అవుతోందని ఆకాలనీ నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీలోని గండిపేట మండలం గంధంగూడ గ్రామంలోని 3.28 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అవుతోందని పలువురు ఫిర్యాదు చేశారు అన్ని హైడ్రా అధికారులు తెలియజేశారు..

## విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే




సత్తుపల్లి సెప్టెంబర్ 8 (తెలంగాణ పత్రిక)

టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన గాంధీ భవన్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, ముఖ్యఅతిథిగా ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీ అధ్యక్షులు, టీపీసీసీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్లు, అనుబంధ సంఘాల ఛైర్మన్లు, కార్పొరేషన్ చైర్మన్లు, జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్ కో ఆర్డినేటర్లు, జిల్లా కమిటీ పరిశీలకులు, అధికార ప్రతినిధులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోకటి సురేష్ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



జూలూరుపాడు మండలం, పాపకొల్లు గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు, మున్నూరు కాపు సంఘం నాయకులు, మాజీ ఎంపీటీసీ రోకటి సురేష్ మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. వారి మరణం గ్రామానికి, కుటుంబ సభ్యులకు తీరని లోటు అని నామ పేర్కొన్నారు. రోకటి సురేష్ కుటుంబ సభ్యులుకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు.

## డా. జంగాల సునీల్ కుమార్, డా. స్వాతి జంగాల సాయిరాం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్తో కలిసి ఉచిత మెగా వైద్య శిబిరం



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)




7 Sep 2025 సాయిరాం హాస్పిటల్స్ ఖమ్మం మరియు చాంబర్ ఆఫ్ కామర్స్తో భాగస్వామ్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ శిబిరం ద్వారా మొత్తం 423 మంది ఉచితంగా వైద్య సేవలు పొందారు. ఈ శిబిరంలో 8,250 విలువైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి, అవసరమైన మందులు కూడా ఉచితంగా అందజేయబడ్డాయి అనిడా. సునీల్ కుమార్ జంగాల చెప్పారు - సాయిరం హాస్పిటల్స్ ఖమ్మం ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించడంలో నిబద్ధతతో పనిచేస్తోన్నది. అందరికి ఫ్రీ మెడికల్ క్యాంపులు, హెపటైటిస్- B వ్యాక్సిన్ను జంగాల రాజేశ్వర రావు ట్రస్ట్ ద్వారా అందిస్తూ మరిన్ని ఇలాంటి క్యాంపులను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. డా. కార్తీక్ రెడ్డి ఈ శిబిరంలో చాలా మంది ప్రజలకు ఎముకల సంబంధిత సమస్యలు ఉన్నాయని, జీవితశైలి మార్పులు అవసరమని అవగాహన కల్పించారు. జీ వై నరేష్ , ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ వైస్ ప్రెసిడెంట్, చాంబర్ ఆఫ్ కామర్స్ సామాజిక బాధ్యతలు ప్రతిపాదిస్తూ 400o మంది ప్రజలకు ప్రయోజనం కలిగిందని తెలిపారు. సాయిరాం హాస్పిటల్స్ డైరెక్టర్ శ్రీధర్ డా. విజయేశ్ - నెఫ్రాలజిస్టు. త్రిషుల్ రెడ్డి - జనరల్ ఫిజిషియన్ డా. వెంకటేష్ పున్న - సర్జికల్ ఆంకాలజిస్ట డా. చంగాణి రాకేష్ - సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు: మేళ్ళచెరువు వెంకటేశ్వర రావు - గౌరవ అధ్యక్షులు. చిన్ని కృష్ణారావు - ప్రెసిడెంట్. మెంతుల శ్రీశైలం - జనరల్ సెక్రటరీ. సెంట్రల్ ఎసీ సభ్యుడు నెరెళ్ళ శేషగిరి. ఎసీ సభ్యుడు మల్లెల అప్పారావు . జంగిలి రమణ .పాల్గొన్నారు. సాయిరాం హాస్పిటల్స్ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, సమాజంలో ఆరోగ్య అవగాహన పెంచడానికి ఈ తరహా శిబిరాలు కొనసాగనున్నట్లు తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



# వినతి పత్రం అందజేత

గుండాల,తెలంగాణ పత్రిక ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం యూరియా కొరతపై దృష్టి సారించి వెంటనే కొర త లేకుండా రైతులకు అందుబాటులో యూరియా ఉంచాలని సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య అన్నారు. సోమవారం తహశీల్దార్ ఎస్ హరికృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నూతన పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు అమలు చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమని హరిచంద్ర, దయాకర్ రెడ్డి, జోసెఫ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజీ

-మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 8 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 9న ఘనంగా నిర్వహించుకోనున్న సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజీ అని, ఆయన కవిత్వం కేవలం సాహిత్యమే కాకుండా సామాజిక మార్పుకు మార్గం చూపిన శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. పేదల వేదన, ప్రజల ఆశలు, సామాజిక అన్యాయాలను ప్రతిబింబించేలా ఆయన రచనలు నేటికీ తరతరాలకు ప్రేరణనిస్తున్నాయని గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించి, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ప్రజాకవి కాళోజీ అని నామ అన్నారు. సాదాసీదా జీవనం గడిపి, తన ఆలోచనలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడని ఆయన పేర్కొన్నారు. నాడు తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ పాలనలో కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించడం గర్వకారణమని నామ తెలిపారు. కాళోజీ కలలు, ఆకాంక్షలు సాకారం చేసే దిశగా మనమందరం ముందుకు సాగాలని కోరారు.

# బొంతపల్లిలో విషాదం ౧- ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు



పటాన్‌చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 8 తెలంగాణ పత్రిక

బీహార్ నుంచి వలస వచ్చి బొంతపల్లిలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఒక కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. చోటు (27) అనే యువకుడు వివాహం అనంతరం భార్య ఎవరితోనో వెళ్లిపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో అతడు ఆత్మహత్యకు పాల్పడి ప్రాణాలు కోల్పోయాడు. ఈ దుర్ఘటనతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో మిగిలిపోయింది. ఈ క్లిష్ట సమయంలో MDR ఫౌండేషన్ మానవతా ధర్మాన్ని మరువకుండా ముందుకు వచ్చి అంత్యక్రియలను నిర్వహించి బాధిత కుటుంబానికి అండగా నిలిచింది.మనిషి ఎంత కష్టాల్లో ఉన్నా ఆత్మహత్య పరిష్కారం కాదని, మనసుకు భారంగా అనిపించినప్పుడు కుటుంబ సభ్యులతో, స్నేహితులతో, లేదా అందుబాటులో ఉన్న సహాయ కేంద్రాలతో మాట్లాడాలని సూచిస్తున్నారు.

# సిరిసిల్ల లో ప్రతిరోజు తెల్లవారితే చాలు మైకుల తో మారుమోగుతున్న వీధులు

తెలంగాణ పత్రిక సిరిసిల్ల



ప్రతిరోజు ఉదయమే వీధులు, వాకిళ్లు నిండా మైకుల కేకలతో మోగిపోతున్నాయి. చిన్న చిన్న వ్యాపారులు తమ వస్తువులను అమ్మడానికి వెహికల్ పై మైకు కట్టి గట్టిగ మోగించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపిల్లలు చదువుకుంటూ ఉండగానే, పెద్దవారు విశ్రాంతి తీసుకుంటూ ఉండగానే, వృద్ధులు అనారోగ్యంతో నిద్రపోతూ ఉండగానే ఈ మైకుల గోలతో అందరూ ఇబ్బందులు పడుతున్నారు. వీధులంతా శబ్ద కాలుష్యంతో నిండిపోతుండగా, ప్రజలు తాము ఏం చెయ్యాలో అర్థం కాక ఇరుక్కుపోతున్నారు. వినియోగదారులు వస్తువులు కొనడం కోసం ఎదురు చూసేలా చేస్తున్నా, ఈ మైకుల గోలతో ఊపిరి తీసుకోవడం కూడా కష్టంగా మారింది. ప్రజల శాంతి భంగం కాకుండా చిన్న వ్యాపారులు కూడా తమ వ్యాపారాన్ని మైకులు లేకుండా సజావుగా కొనసాగించాలి అనే కోరికతో ప్రజలు ప్రభుత్వాన్ని, అధికారులను వేడుకుంటున్నారు.

# మండల కేంద్రంలో ఉన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి సిపిఎం ఏన్కూర్

ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 08:






సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యల పరిష్కరించాలని సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది అనంతరం స్థానిక తహసీల్దారి గారికి గ్రీవెన్స్ డే లో సమస్యలు తో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది అనంతరం జరిగిన సభలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బానోత్ బాలాజీ మాట్లాడారు గ్రామ పాలన వ్యవస్థ లేక ఏన్కూరు మండల కేంద్రంలో అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని ఆయన అన్నారు ఏన్కూర్ లో ప్రధానంగా బస్టాండ్ లేక అనేకమంది ప్రయాణికులు అనేక సమస్యలకు గురి అవుతున్నారని ఆయన అన్నారు ప్రధాన సెంటర్లో ప్రభుత్వ సులభ కాంప్లెక్స్ లేక మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మండల కేంద్రంలో ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ ను వెంటనే ఏర్పాటు చేయాలని డ్రైనేజీ వ్యవస్థ లేక చిన్న వర్షం వచ్చిన ప్రధాన రహదారిపై చెరువులు తలపించే విధంగా నీరు నిలుస్తుందని దానివలన దోమలు ఎక్కువగా ప్రబలి ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని ఆయన అన్నారు అంతే కాకుండా కోతుల బెడద ఎక్కువగా ఉందని మహిళలు ఒంటరిగా రోడ్డు వెంట నడిచే పరిస్థితి లేకుండా అయిపోయిందని ఆయన అన్నారు వీధి కుక్కలు చిన్న పిల్లల వెంటపడుతూ తరుముతున్నాయని ఆయన అన్నారు ఏన్కూర్ లో ఉన్నటువంటి జంగాల కాలనీలో విద్యుత్ సౌకర్యం లేక అక్కడ నివసిస్తున్న ప్రజలు అంధకారంలో ఉంటున్నారని వారికి సుమారుగా నాలుగు స్తంభాల అవసరం ఉందని ఆ నాలుగు స్తంభాలను ప్రభుత్వం విద్యుత్ శాఖ వారు ఏర్పాటు చేస్తే ఈ అంధకారం నుంచి బయటపడతారని ఆయన అన్నారు అంతేకాకుండా లెనిన్ నగర్లో గత పది సంవత్సరాలుగా 40 కుటుంబాలు నివసిస్తుంటే వారికి ప్రభుత్వం విద్యుత్ మీటర్లు ఇవ్వకపోవడం వల్ల అంధకారం లో ఉంటున్నారని ఈ రెండు కాలనీలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం ఏన్కూరు మండల కార్యదర్శి దంత బోయిన నాగేశ్వరరావు మండల కమిటీ సభ్యులు రేగళ్ల తిరుమలరావు ఏర్పుల రాములు ఇటుకల లెనిన్ నాగార్జున నాగరాజు ఓరుగంటి చిరంజీవి షేక్ పాషా రమేష్ రాజ్యలక్ష్మి మరియమ్మ సుజాత కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# గురుకులంలో కోతుల బాధ తీర్చండి

సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయండి...

ఎమ్మెల్యే మట్టా దంపతులకి వినతిపత్రం

పేరెంట్స్ కమిటీ 1,50 వేలు ఏర్పాటు,

కల్లూరు సెప్టెంబర్ 08 (తెలంగాణ పత్రిక)




తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో సంచరిస్తున్న కోతుల నుండి విద్యార్థులను, టీచర్లను కాపాడాలని సత్తుపల్లి శాసనసభ్యురాలు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ను పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు కోలికపోగు శ్రీనివాసరావు మాట్లాడుతూ కల్లూరు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో కోతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదనకు గురయ్యారు. కళాశాలలో 640 మంది బాలికలు ఉన్నారని గత మూడు సంవత్సరాల నుంచి పిల్లలు పడుతున్న ఇబ్బందులు దృష్ట్యా ఎన్ని ప్రయత్నాలు చేసినా కోతులు కళాశాల నుంచి వెళ్లిపోవట్లేదని దానికి కొండముచ్చు లాంటి వేషంతో కోతులు అల్లించడం జరిగిందని, బాంబులు పేల్చమని ఇలా ఎన్ని ప్రయత్నాలు చేసినా కోతులు వెళ్లిపోవట్లేదని అన్నారు. ప్రతి రోజు విద్యార్థులను టీచర్లను కోతులు గాయపరచడం జరుగుతుందని ఆవేదన వ్యక్తపరిచారు. దీనికి ఏకైక మార్గం హాస్టల్ చుట్టూ ప్రహరీ గోడకు సోలార్ ఫెన్సింగ్ వేసి కోతులు నుండి విద్యార్థులను టీచర్లు ను రక్షించాలని పేరెంట్స్ కమిటీ తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థులకు సరిపడా వాష్ రూమ్స్ లేవని తీవ్ర ఆందోళన చెందుతున్నారని గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులు పడుతున్న బాధను అధికారుల దృష్టికి తీసుకువెళ్తున్న వారు ఏ విధంగా స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థులు అనుక్షణం భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. సోలార్ పెన్సిల్ కొరకు తల్లిదండ్రులు కమిటీ నుండి స్వచ్ఛందంగా 1,50,000 వేల రూపాయలు సమకూర్చడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. వెంటనే ఉన్నతాధికారులు దృష్టి సారించి పిల్లను రక్షించడం కోసం తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. అదేవిధంగా మండలంలో ఏ గ్రామంలో ఎక్కడ చూసినా కోతులు బీభత్సం సృష్టిస్తున్నాయని ప్రజలు కోతులు దాడికి గురై పదుల సంఖ్యలో హాస్పిటల్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఇప్పటికైనా కోతుల నుంచి రక్షించాలని దీని మీద ప్రభుత్వం సరైన దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

-పత్తికి, మిర్చి మద్దతు ధర ఇవ్వాలి

ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 08:



రైతులు పండించిన పత్తి పంటకు జాతీయ రైతుల కమిషన్ ఎంఎస్ స్వామినాథన్ కమిషన సిఫార్సు చేసి ప్రత్తి క్వింటాలకు 10,075 రూపాయలు మద్దతు ధర కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అమరనేని వీరభద్రమ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు సోమవారం ఏన్కూర్ మండల రైతు సంఘం సమావేశం మేడ భూషయ్య అధ్యక్షుతన జరిగిన రైతు సంఘ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిగుమతులు సుంకాన్ని తొలగించడం వల్ల భారతదేశ అంతట 60 లక్షల పత్తి రైతు కుటుంబాల జీవన ఉపాధి మరింత దెబ్బతింటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు .బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేందుకు రైతులపై కక్ష సాధింపు చర్యలను కొనసాగిస్తూ రైతులను ఆందోళన గురిచేస్తుందని ఆరోపించారుచేశారు తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతను బిజెపి ప్రభుత్వమే కారణమని వారి పేర్కొన్నారు అకాల వర్షాలకు తుఫానులకు నష్టమైన పంటలకు నష్టపరిహారం అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని వారు ఆరోపించారు రైతుల వరి ధాన్యాన్ని కి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న బోనస్ ఇంతవరకు ఇవ్వపోవడం దురదృష్టకరమని వారు అన్నారు పండిన పెసలు ప్రభుత్వం మార్కెఫేడే ద్వారా కొనుగోలు చేయడానికి నిర్లక్ష్యం చేయటం సరైన కాదని వెంటనే మార్క్ ఫేడే ద్వారా పెసర పంటను కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు పంటల భీమా పథకం లేకపోవడం వల్ల రైతులు తమ పంటలు కోల్పోయి ఆర్థికంగా అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే పంటల బీమా పథకాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వారు విజ్ఞప్తి చేశారు రైతులు ఐక్యంగా తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు %ూ ఖ వీ% ఆధ్వర్యంలో ఈనెల 10న ఖమ్మంలొ జరిగే సదస్సు ద్వారా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈ సదస్సులో పోరాట కార్యచరణ రూపొందించడం జరుగుతుందని వారు తెలిపారుఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు మధినేని వెంకటేశ్వరావు , రాయల నరసింహా రావు, శాజి రావు, రమేశ్,రామకృష్ణ, భరత్ తదితరులు పాల్గొన్నారు

# గాజులపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

-ముగ్గురికి తీవ్ర గాయాలు

-108 వాహనంలో ఆసుపత్రికి తరలించిన స్థానికులు

ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 8

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గాజులపల్లి వద్ద ఓ ద్విచక్ర వాహనం గోర్ల ను ఢీకొట్టడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గంభీరావుపేట నుండి సిరిసిల్ల వెళుతున్న ముత్తయ్య గారి రవి అతని కుమారుడు ఇద్దరు ద్విచక్ర వాహనంతో ముందు వెళ్తున్న గొర్లను ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న తండ్రి కొడుకుల తోపాటు గొర్రెల కాపరికి కూడా తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే 108 వాహనంలో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు



ప్రమాదానికి గల కారణాలు ఇంకా వివరాలు తెలియాల్సి ఉన్నది.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com